

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

సంపుటి 09, సంచిక: 343 | శనివారం | 14-11-2026 | కరీంనగర్

Published from: **Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar**

పేజీలు: 12+8 | వెల రూ. 5.00

17 మంది క్రీడాకారులకు 'అర్జున'

ప్రతి వీధీ.. జంతర్ మంతరే 07



నాతో చర్చకు వస్తే...

మోదీ ప్రధాని కుర్చీ దిగాల్సిందే

ముఖాముఖీ చర్చకు రావాలని మరోసారి రాహుల్ సవాల్

న్యాయనిర్ణేతగా అదానీ అయినా సరేనంటూ వ్యాఖ్య

తన ఫోన్ ట్యాపింగ్ చేశారని మండిపాటు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ముఖాముఖి బహిరంగచర్చకు సిద్ధమంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శుక్రవారం మరోసారి సవాల్ విసిరారు. తనతో జరిగే ముఖాముఖి చర్చ అనంతరం మోదీ ప్రధానిగా కొనసాగలేరని వ్యాఖ్యానించారు. ఈ చర్చకు న్యాయనిర్ణేతగా అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ లేదా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్‌ను నియమించినా తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో నిర్వహించిన 'ఆస్క్ మీ' కార్యక్రమంలో ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు రాహుల్ తరువాయి 8లో

నేడు గిగ్ వర్కర్లతో రాహుల్ గాంధీ ర్యాలీ 8లో

'గ్లోబల్ సౌత్' పాత్ర కేవలం

ప్రకటనలు, సదస్సులకే పరిమితం కావొద్దు

అంతర్జాతీయ వేదికలపై మరింత బలంగా గళం వినిపించాలి

భారత్ సమ్మిట్ ప్యానల్ చర్చలో అంతర్జాతీయ వక్తల పిలుపు



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్

అంతర్జాతీయ నిర్ణయాల్లో 'గ్లోబల్ సౌత్' పాత్ర కేవలం ప్రకటనలు, సదస్సులకే పరిమితం కావొద్దని, సామాన్య ప్రజల రోజువారీ జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకొచ్చేలా ఉండాలని పలువురు అంతర్జాతీయ ప్రముఖులు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరుగుతున్న 'భారత్ సమ్మిట్–2026'లో భాగంగా హైటెక్స్‌లో 'దక్షిణ–దక్షిణ దేశాల సహకారం ప్రపంచ పాలన' అనే అంశంపై ప్రత్యేక చర్చాగోష్ఠి జరిగింది. ఈ చర్చకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి పార్లమెంటరీ కమిటీ చైర్మన్ సప్తగిరి శంకర్ ఉలక మోడరేటర్‌గా వ్యవహరించారు. ఇండోనేషియా విద్యాశాఖ మాజీ మంత్రి అనీస్ బస్వేదన్, మాజీ ఎంపి, సులుహ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ చైర్ నూరుల్ ఇజ్జా అన్వర్, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు, ఎంపి జోష్ ఒసిహే పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. 1955 నాటి బాండుంగ్ సదస్సు, అలీనోద్యమం నుండి నేటి బ్రిక్స్, జీ77 వరకు సాగిన ప్రయాణాన్ని గుర్తుచేస్తూ.. మారుతున్న ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా గ్లోబల్ సౌత్ దేశాలు సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూ ఆచరణాత్మక సహకారం దిశగా అడుగులు వేయాలని వారు సూచించారు.

రాజకీయ సంకల్పంతోనే ప్రపంచ వేదికపై ప్రభావం: సప్తగిరి శంకర్

ప్రపంచ జనాభాలో అత్యధిక భాగం గ్లోబల్ సౌత్ దేశాల్లోనే ఉన్నప్పటికీ, అంతర్జాతీయ నిర్ణయాల్లో తరువాయి 8లో



భారత్ సమ్మిట్‌పై బిజెపి, బిఆర్ఎస్ విమర్శలు అర్థరహితం

70 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారతారు

నేడు రాహుల్ గాంధీ చేత గిగ్ వర్కర్స్ పాలసీ ప్రారంభం

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

తెలంగాణకు పెట్టుబడులే భారత్ సమ్మిట్ లక్ష్యం

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో /హైదరాబాద్

భారత్ సమ్మిట్‌ను దేశ వ్యతిరేక కార్యక్రమంగా బిజెపి,బిఆర్ఎస్ అభివర్ణించడం పూర్తిగా నిరాధారమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.వివిధ దేశాల ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఆర్థిక, పర్యావరణ నిపుణులు, జర్నలిస్టులు పాల్గొంటున్న ఈ సమావేశాన్ని రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు.'భారత్ సమ్మిట్' కోసం వస్తున్న కొందరు విదేశీ ప్రతినిధులను విమానాశ్రయాలకు చేరుకున్న తర్వాత చివరి నిమిషంలో వారి వీసాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి, వారి పర్యటనలను అడ్డుకుందని, 115 వీసాలను రద్దు చేసిందని విమర్శించారు. ఇందుకు బిజెపి తగిన మూల్యం చెల్లిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ పారిశ్రామిక పెట్టుబడులు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక పెట్టుబడుల వంటి ప్రతి అంశంలోనూ బిజెపి, బిఆర్ఎస్ అడ్డంకులు సృష్టిస్తున్నాయని దుయ్యబట్టారు. హైదరాబాద్ మెట్రి చెన్నారెడ్డి మానవ వసరుల అభివృద్ధి సంస్థ(ఎంసిహెచ్ఆర్డి)లోని తరువాయి 8లో

విదేశాంగ విధానమంటే కిస్సింగ్, హగ్గింగ్‌లు కాదు

ప్రస్తుతం మన దేశానికి ఎలాంటి విదేశాంగ విధానం లేకుండా పోయింది. మనుషులను ఆలింగనాలు, చుంబనాలు (హగ్గింగ్ అండ్ కిస్సింగ్) విదేశాంగ విధానం కాదు. ఇప్పుడు ఉన్నది అడ్‌హాక్ (తాత్కాలిక) విదేశాంగ విధానం. ఇది దీర్ఘకాలంలో దేశంపై ప్రభావం చూపుతుంది. కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని ఒకసారి ఒకటి, మరోసారి ఇంకొకటి, రోజుకొక రీతిలో మార్చుతుంది, విదేశాంగ విధానం వేరు. దేశాలతో వ్యవహరించడం వేరు అని గుర్తించాలి.

– కేంద్ర మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్



భవన నిర్మాణ కార్మికుల

సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయొద్దు

నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి

ప్రైవేట్ ఇన్సూరెన్స్ విధానం రద్దు చేయాలి: ఎఐటియుసి



ప్రభుత్వ ఆసుపత్రుల

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

19 వరకు రాష్ట్రవ్యాప్త ధర్నాలు

27లోగా స్పందించకుంటే సమ్మెకు దిగుతాం : ఎండి యూసుఫ్ 03

ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల భరోసా

రూ.220 కోట్లతో నాలుగు ప్రాంతాల్లో 2,000 ఫ్లాట్ల నిర్మాణం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి 03

మహిళలకు మరింత చౌకగా నెలవారీ బస్‌పాస్ 03

మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం

పలు సంస్థలు, ప్రభుత్వ కార్యకలాపాలపై ప్రభావం



హాంకాంగ్: ఆసియా నుంచి అమెరికా వరకు ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. అవుట్‌లుక్ మైక్రోసాఫ్ట్ టీమ్స్ వంటి సేవలు గంటల తరబడి పనిచేయకపోవడంతో లక్షలాది మంది వినియోగదారులు, పలు సంస్థలు, ప్రభుత్వ కార్యకలాపాలపై ప్రభావం పడింది. సమస్యను పరిష్కరించి సేవలను పునరుద్ధరించేందుకు మైక్రోసాఫ్ట్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఎక్స్‌ఛేంజ్ ఆన్‌లైన్, ఇ–మెయిల్ సేవలతో అనుసంధానమై ఉన్న మైక్రోసాఫ్ట్ 365 సేవల విస్తృత శ్రేణిపై ఈ అంతరాయం ప్రభావం చూపినట్లు మైక్రోసాఫ్ట్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. అవుట్‌లుక్, టీమ్స్, ఎఐ ఆధారిత 'కోపైలట్' పనిచేయడం లేదని వినియోగదారులు ఫిర్యాదు చేశారు. కాగా, భారత విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఈ అంతర్జాతీయ అంతరాయం వల్ల తమ విమాన కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగలేదని తెలిపింది. అయితే, ప్రయాణికుల ప్రశ్నలు, ఫిర్యాదులు నిరంతరాయంగా అందేలా తాత్కాలికంగా ఇ–మెయిల్ సేవలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించినట్లు వెల్లడించింది. మరో విమానయాన సంస్థ ఇండిగో కూడా ఇ–మెయిల్ ఆధారిత కస్టమర్ సపోర్ట్ సేవల్లో అంతరాయం ఏర్పడిందని పేర్కొంది. అయితే, ఇతర సహాయ మార్గాలు, విమాన కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయని స్పష్టం చేసింది. అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్రం రెడ్మండ్ కేంద్రంగా పనిచేస్తున్న మైక్రోసాఫ్ట్, సమస్యకు అసలు కారణాన్ని గుర్తించేందుకు వివిధ మార్గాలను పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ప్రభావితమైన సర్వర్ వ్యవస్థలను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జాగ్రత్తగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది. ఈ అంతరాయానికి సైబర్ దాడి కారణమని భావించడానికి ఎలాంటి ఆధారాలు లేవని సంస్థ పేర్కొంది. సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు అత్యవసర ప్రాధాన్యతతో చర్యలు కొనసాగిస్తామని తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా 43 కోట్ల మందికి పైగా వినియోగదారులు మైక్రోసాఫ్ట్ 365 అప్లికేషన్లను ఉపయోగిస్తున్నట్లు సంస్థ వెల్లడించింది. 'డౌన్‌డిటెక్టర్' ప్రకారం, గురువారం అవుట్‌లుక్ సేవలను తరువాయి 8లో

పడిపోనున్న ఉష్ణోగ్రతలు

తెలంగాణలో 2 నుంచి 3 డిగ్రీలు తగ్గనున్న రాత్రి ఉష్ణోగ్రతలు

వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ హెచ్చరిక

ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా రానున్న రెండు రోజుల పాటు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ సమయంలో రాష్ట్రంలో ప్రధానంగా పొడి వాతావరణం ఉంటుందని తెలియజేసింది. ఉష్ణోగ్రతలు తగ్గుతున్న నేపథ్యంలో ప్రజల రక్షణ కోసం తెలంగాణ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక హెల్త్ అడ్వైజరీని తరువాయి 12లో

సింగరేణి బొగ్గు బ్లాకులు

ప్రైవేటుకు అప్పగిస్తే సహించేది లేదు

ప్రజాపక్షం/భూపాలపల్లి

సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) కేంద్ర కమిటీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ హెచ్చరించారు. తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు నిక్షేపాలు సింగరేణి సంస్థకే కేటాయించాలని, ప్రైవేటు సంస్థలకు తరువాయి 8లో

రాజకీయ జోక్యం వల్లనే సమస్యలు పెండింగ్

శ్రావణపల్లి గని టెండర్లలో సింగరేణికే ప్రాధాన్యతనివ్వాలి

పివి నరసింహారావు ఓపెన్‌కాస్ట్ సాధనకు సమరశంఖం

కార్మిక సమస్యలపై ఉద్యమ కార్యాచరణ





పేదలకు సూపర్ వైద్యం అందేదెప్పుడు?

వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సేవలు మరింత ఆలస్యం

సాంకేతిక అంశాలే కారణమంటున్న అధికారులు

రాజకీయ అడ్డంకులపైనా అనుమానాలు

ప్రజాపక్షం/హనుమకొండ

ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న వరంగల్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సేవలు మరింత ఆలస్యం అవుతున్నాయి. గత నెలలో దసరా నాటికే ఓపీ సేవలను స్టార్ట్ లాంచ్ చేస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క ప్రకటించినప్పటికీ అవి ఉత్తుత్తి ప్రకటనలు గానే మిగిలిపోయాయి. దీపావళి పండుగ కూడా వెళ్లిపోయినప్పటికీ కొత్త ఆస్పత్రిలో వైద్య సేవలపై స్పష్టత లేకపోవడంతో పేదలకు సూపర్ వైద్యం అందేది ఎప్పుడనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆస్పత్రికి అత్యాధునిక వైద్య పరికరాలు, ఎక్స్పెర్ట్లు చేరుకున్నా సాంకేతిక కారణాలతో ప్రారంభం అలస్యమవుతున్నదని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ జాప్యానికి రాజకీయ అంశాలు ప్రధాన కారణమనే చర్చ జరుగుతోంది. ఉత్తర తెలంగాణ తరువాయి 12లో



అగ్రిగోల్డ్ బాధితుల కన్నీళ్లు తుడవండి

మూడు నెలల్లోగా ఆస్తులు వేలం వేసి సొమ్ము చెల్లించాలి

మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

వెరిఫికేషన్ కేంద్రాలు ప్రారంభించి బాధితుల దరఖాస్తులు స్వీకరించాలి

తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం అధ్యక్షురాలు పశ్య పద్మ డిమాండ్

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్

అగ్రిగోల్డ్ సంస్థ మోసాలతో నష్టపోయిన లక్షలాది మంది బాధితులకు ఇకపై జాప్యం లేకుండా న్యాయం చేయాలని తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం అధ్యక్షురాలు పశ్య పద్మ ప్రభుత్వాన్ని కోరారు. బాధితుల కోసం ఏర్పాటు చేయనున్న వెరిఫికేషన్ కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, ఆస్తుల విక్రయం ద్వారా వచ్చిన నిధులను కోర్టు పర్యవేక్షణలో బాధితుల ఖాతాల్లో జమ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లోని రాజ్ బహదూర్ గౌర్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షురాలు పశ్య పద్మ మాట్లాడారు. అగ్రిగోల్డ్ సంస్థ 1995లో ఏర్పాటై 2013 వరకు నడిచిందని, ఆ కాలంలో వినియోగదారులకు, ఏజెంట్లకు స్వల్ప లాభాలను రెండు సార్లు చెల్లించిందని పద్మ గుర్తు చేశారు. మూడోసారి సంస్థను పూర్తిగా మూసివేయడంతో తెలంగాణలోనే సుమారు 2,66,900 మంది బాధితులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వారు తరువాయి 12లో

ద్రవ్యోల్బణ నియంత్రణకు కొత్త ఆర్థిక విధానం అవసరం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఒక కీలకమైన మలుపులో ఉంది. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి కేంద్ర బ్యాంకులు అనుసరిస్తున్న సంప్రదాయ పద్ధతులు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ధరలు పెరిగినప్పుడు సాధారణంగా వడ్డీ రేట్లను పెంచడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తిని, రుణాల ద్వారా జరిగే ఖర్చును తగ్గిస్తారు. తద్వారా మార్కెట్‌లో డిమాండ్ తగ్గి ధరల ఒత్తిడి సడలుతుందన్నది ఆర్థిక సిద్ధాంతం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ధరల పెరుగుదలకు ప్రధాన కారణం ప్రజల్లో కొనుగోలు ఆసక్తి పెరగడంకాదు. ఉత్పత్తి, రవాణా, ఇంధనం, ముడిసరుకుల సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలు. ఇలాంటి సమస్యలకు వడ్డీ రేట్ల పెంపు పరిష్కారం చూపలేదు. పైగా ఆర్థిక కార్యకలాపాలను మరింత దెబ్బతీసే ప్రమాదం ఉంది.

ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థలు గత కొన్నేళ్లుగా తీవ్రమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నాయి. రష్యా–ఉక్రెన్ యుద్ధం ఇంధనం, ఆహార ధాన్యాలు, ఎరువుల సరఫరాపై ప్రభావం చూపింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు చమురు రవాణా మార్గాల భద్రతపై అనిశ్చితిని పెంచాయి. అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకమైన సముద్ర మార్గాలు, జలసంధులు రాజకీయ ఆధిపత్య పోరులో సాధనాలుగా మారుతున్నాయి. సరఫరా గొలుసులను కొన్ని దేశాలు వ్యూహాత్మక ఆయుధాలుగా ఉపయోగిస్తున్నాయి. ఫలితంగా ఒక ప్రాంతంలో మొదలైన సంక్షోభం ప్రపంచంలోని అనేక దేశాల మార్కెట్లకు వ్యాపిస్తోంది. ఇంధన ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరుగుతాయి. రవాణా ఖర్చులు పెరిగితే ఆహార పదార్థాలు, పారిశ్రామిక ఉత్పత్తులు సహా దాదాపు అన్ని వస్తువుల ధరలపై ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణాన్ని కేవలం వడ్డీ రేట్లతో నియంత్రించాలనే ఆలోచన పూర్తి ఫలితాలను అందించలేకపోతున్నది.

వడ్డీ రేట్లు పెంచినంత మాత్రాన యుద్ధం ఆగదు. చమురు ఉత్పత్తి పెరగదు. ఓడల రాకపోకలకు అంతరాయం తొలగదు. ఎరువుల కొరత తీరదు. పంట దిగుబడులు పెరగవు. అయితే అధిక వడ్డీ రేట్లు గృహ రుణాలు, వ్యవసాయ రుణాలు, పరిశ్రమల పెట్టుబడులు, చిన్న వ్యాపారాల నిర్వహణ ఖర్చులను పెంచుతాయి. ఫలితంగా కొత్త పెట్టుబడులు తగ్గుతాయి. ఉపాధి అవకాశాలు క్షీణిస్తాయి. ఉత్పత్తి సామర్థ్యం మరింత బలహీనపడవచ్చు. అంటే సరఫరా సమస్యతో పెరిగిన ధరలను నియంత్రించే ప్రయత్నంలోనే ఉత్పత్తిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలా? వృద్ధిని కాపాడాలా? అన్నది ఆర్థిక విధాన రూపకర్తల ముందున్న సంక్లిష్టమైన ప్రశ్న. వాస్తవానికి ఈ రెండూ పరస్పర విరుద్ధ లక్ష్యాలుకావు. ధరల స్థిరత్వం లేకుండా ఆర్థిక వృద్ధి సాధ్యం కాదు. అదే సమయంలో ఉత్పత్తి, ఉపాధి, పెట్టుబడులను దెబ్బతీసి ధరలను తగ్గించే ప్రయత్నం కూడా దీర్ఘకాలిక పరిష్కారం కాదు. అందుకే ద్రవ్య విధానం, ఆర్థిక విధానం, వ్యవసాయ విధానం, వాణిజ్య విధానం పరస్పరం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఏర్పడింది. ద్రవ్యోల్బణ నియంత్రణకు కేంద్ర బ్యాంకుల బాధ్యతను తక్కువ అంచనా వేయలేం. ధరల పెరుగుదల ప్రజల అంచనాల్లో శాశ్వతంగా స్థిరపడకుండా చూడటం వాటి ప్రధాన కర్తవ్యం. అయితే ప్రతి ద్రవ్యోల్బణానికీ ఒకే ఔషధం పనిచేయదు. ప్రజల ఆదాయాలు పెరిగి వినియోగం అధికమైనప్పుడు వడ్డీ రేట్ల పెంపు కొంతవరకు ఫలితాన్నిస్తుంది. కానీ పంట దిగుబడి తగ్గడం, ఇంధన ధరలు పెరగడం, దిగుమతుల సరఫరా నిలిచిపోవడం వంటి సమస్యలకు ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోవాలి. అవసరమైన వస్తువుల దిగుమతులను సులభతరం చేయడం, నిల్వలను విడుదల చేయడం, రవాణా వ్యవస్థను మెరుగుపరచడం, ఉత్పత్తిదారులకు తగిన ప్రోత్సాహకాలు ఇవ్వడం వంటి చర్యలు తక్షణ ఉపశమనాన్ని అందించగలవు.

ద్రవ్యోల్బణ లక్ష్యాల విషయంలోనూ ప్రభుత్వాలు వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. చాలా దేశాలు 2022 నుంచి తమ నిర్దేశిత ద్రవ్యోల్బణ లక్ష్యాలను సాధించలేకపోతున్నాయి. విధానాల వైఫల్యంతోపాటు, దేశాల నియంత్రణ పరిధికి బయట ఉన్న అంతర్జాతీయ పరిణామాలు కూడా ఇందుకు కారణం. అందువల్ల ద్రవ్యోల్బణ లక్ష్యాలను పూర్తిగా వదిలేయడం ఎంత ప్రమాదకరమో, వాటిని కఠినమైన గడులుగా భావించి ప్రతి పరిస్థితిలోనూ వడ్డీ రేట్లతోనే సాధించాలని ప్రయత్నించడం కూడా అంతే ప్రమాదకరం. లక్ష్యాల పట్ల నిబద్ధత కొనసాగుతూనే, అసాధారణ సరఫరా సంక్షోభాల సమయంలో తగిన వెసులుబాటు కల్పించాలి. అయితే ఆ వెసులుబాటు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ముసుగుగా మారకూడదు. ధరల పెరుగుదలకు కారణాలు, తీసుకుంటున్న చర్యలు, లక్ష్యాలను చేరుకునే అంచనా కాలం గురించి కేంద్ర బ్యాంకులు పారదర్శకంగా వివరించాలి. భారతదేశం వంటి వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో ఈ సమస్య మరింత ప్రధానం. ఆహార ద్రవ్యోల్బణం సామాన్య కుటుంబాలపై నేరుగా ప్రభావం చూపుతుంది. ఆదాయంలో పెద్ద భాగాన్ని ఆహార అవసరాలకే ఖర్చు చేసే పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం పడుతుంది. కాబట్టి వ్యవసాయాన్ని కేవలం గ్రామీణ ఉపాధి రంగంగా కాకుండా దేశ ఆర్థిక భద్రతకు కీలకమైన రంగం గా పరిగణించాలి. వ్యవసాయాన్ని ఆర్థిక వృద్ధికి ప్రధాన చోదకశక్తిగా తీర్చిదిద్దాలంటే ప్రకటనలు సరిపోవు. సాగునీటి వసతులు, విత్తనాల నాణ్యత, ఎరువుల లభ్యత, పంటల నిల్వ సామర్థ్యం, శీతల గిడ్డంగులు, రవాణా, మార్కెట్ అనుసంధానం వంటి అంశాల్లో దీర్ఘకాలిక పెట్టుబడులు అవసరం. పంట కోత తర్వాత సరైన నిల్వ సదుపాయాలు లేక పోవడంతో ప్రతి ఏటా పెద్ద మొత్తంలో ఆహార ఉత్పత్తులు వృథా అవుతున్నాయి. ఒక వైపు రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. మరోవైపు వినియోగదారుడు అధిక ధర చెల్లిస్తున్నాడు. ఈ మధ్యవర్తిత్వ లోపాలను సరిదిద్దకుండా ఆహార ద్రవ్యోల్బణాన్ని శాశ్వతంగా నియంత్రించడం సాధ్యం కాదు. కృత్రిమ మేధ, వలసలపై ఆంక్షలు సేవారంగ ఉపాధి అవకాశాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సేవారంగం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ రంగంలో ఉద్యోగాల సృష్టి మందగిస్తే యువత ఆదాయాలు, వినియోగ సామర్థ్యం దెబ్బతింటాయి. అందువల్ల వ్యవసాయంతోపాటు తయారీ రంగం, ఆహార ప్రాసెసింగ్, గ్రామీణ పరిశ్రమలు, ఆధునిక సేవారంగాల్లోనూ ఉపాధి అవకాశాలను విస్తరించాలి. సాంకేతిక మార్పులకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించాలి.

ప్రస్తుతం దేశం ఉన్న పరిస్థితుల్లో, ఆర్థిక వ్యవస్థను కేవలం వడ్డీ రేట్లతో నడపలేం. కేంద్ర బ్యాంకులు ధరల స్థిరత్వాన్ని కాపాడాలి. ప్రభుత్వాలు సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయాలి. వ్యవసాయ ఉత్పత్తిని పెంచాలి. కీలక దిగుమతులపై అతిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ వనరులను అభివృద్ధి చేయాలి. అంతర్జాతీయ వాణిజ్య మార్గాల్లో ఏర్పడే అంతరాయాలను ఎదుర్కొనే వ్యూహాలను సిద్ధం చేసుకోవాలి. సరఫరా సంక్షోభాలు దీర్ఘకాలం కొనసాగనున్నాయనే అంచనాల నేపథ్యంలో ఆర్థిక విధానాలు కూడా మారాలి. వడ్డీ రేట్లను పెంచడం లేదా తగ్గించడం అనే పరిమిత చర్చ నుంచి బయటకు వచ్చి ఉత్పత్తి, పంపిణీ, ఆహార భద్రత, ఉపాధి, ప్రజల కొనుగోలు శక్తిని ఒకే సమగ్ర విధానంలో చూడాలి. ధరల స్థిరత్వానికి నిజమైన పునాది బలమైన ఉత్పత్తి వ్యవస్థ, సమర్థమైన సరఫరా గొలుసు, బాధ్యతాయుతమైన ప్రభుత్వ విధానాలే.

నా ఫోన్‌ను ప్రధాని ట్యాపింగ్ చేస్తున్నారు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో బహిరంగ చర్చకు నేను సిద్ధం. ఆయనపై నేను చేసిన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలన్నీ నా ఫోన్‌లో ఉన్నాయి. ఆ ఫోన్‌ను ప్రధానమంత్రి ట్యాప్ చేస్తున్నారు. నాతో ముఖాముఖి చర్చకు వస్తే ఆయన రాజకీయ జీవితం ముగుస్తుంది. పార్లమెంట్‌లో నన్ను మాట్లాడనివ్వడం లేదని, మైక్రోఫోన్‌ను సైతం నిలిపివేస్తున్నారు. వ్యవసాయ చట్టాలు, ఓట్ల చోరీ, ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), చైనా, జనరల్ నరవణె పుస్తకం, ఎప్‌స్టీన్ తదితర అంశాలపై పార్లమెంట్‌లో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. మోదీ ఒకవైపు, నేను మరోవైపు కూర్చుని నేరుగా ప్రశ్నలు వేసుకునే ముఖాముఖి చర్చ కావాలి. అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ లేదా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను చర్చకు న్యాయనిర్ణేతగా నియమించినా నాకు అభ్యంతరం లేదు.

-రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేత

సహకార స్ఫూర్తికి రక్షణ కవచం.. 1995 ఎంఎసిఎస్ చట్టం!

ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయినా, దొడ్డిదారిన అధికారాన్ని చేజిక్కించుకునే రాజకీయ ఎత్తుగడలు ఇప్పుడు సహకార రంగాన్ని సైతం కలుషితం చేస్తున్నాయి. మహారాష్ట్రలోని ప్రఖ్యాత 'గోకుల్ డెయిరీ' పాలకవర్గ ఎన్నికల్లో తాజాగా చోటుచేసుకున్న పరిణామాలే ఇందుకు నిదర్శనం. ఈ తరుణంలో, మూడు దశాబ్దాల క్రితమే ఇలాంటి అధికార దుర్వినియోగాన్ని ఊహించి, సహకార సంఘాలకు పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించిన మహనీయులు ఎన్.టి. రామారావు దార్శనికత, ప్రజాస్వామ్యంపై ఆయనకు గల అపారమైన గౌరవం మరోసారి చర్చనీయాంశమైంది.

గోకుల్ డెయిరీలోని 25 డైరెక్టర్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమి 13, అధికార కూటమి 12 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే, ఛైర్మన్ ఎన్నికకు 14 మంది కోరం అవసరమనే నిబంధనను అడ్డుపెట్టుకుని అధికార పక్షం సభను బహిష్కరించింది. అనంతరం మహారాష్ట్ర ప్రభుత్వం హుటాహుటిన ఆర్డినెన్స్ తెచ్చి, సహకార చట్టాన్ని సవరించింది. ప్రభుత్వ నామినేటెడ్ డైరెక్టర్లలో నలుగురికి ఓటు హక్కు కల్పించడం ద్వారా 12గా ఉన్న తమ బలాన్ని 16కు పెంచుకుని, ప్రజా తీర్పుకు విరుద్ధంగా డెయిరీని హస్తగతం చేసుకుంది.

1964 చట్టం కంటే మెరుగైన 1995 ఎంఎసిఎస్ చట్టం

ఉమ్మడి ఎపిలోని 1964 సహకార చట్టం కూడా మహారాష్ట్ర చట్టం తరహాలోనే ఉండేది. సంఘాల్లో ప్రభుత్వ వాటా ఉండటం వల్ల నామినేటెడ్ డైరెక్టర్లను నియమించడం, పాలకవర్గాలను రద్దు చేసి అధికారులను నియమించడం వంటి పెత్తనం నడిచేది. ఈ రాజకీయ క్రీడలకు స్వస్తి పలుకుతూ ఎన్టీఆర్ 1995లో 'పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం' తెచ్చారు. దీని కింద ఏర్పడే సంఘాల్లో ప్రభుత్వానికి ఒక్క రూపాయి వాటా కూడా ఉండదు. ఫలితం గా బోర్డులో ప్రభుత్వ నామినీలను నియమించే, పాలక వర్గా న్ని రద్దు చేసే అధికారం సర్కారుకు పూర్తిగా రద్దయింది.

చట్ట సవరణలకు న్యాయపరమైన అడ్డుకట్ట

1995 చట్టం కల్పించిన స్వేచ్ఛ వల్లే సంగం, కృష్ణా, విశాఖ, ముల్కనూర్ వంటి డెయిరీలు దేశానికే ఆదర్శంగా ఎదిగాయి. ఆ తర్వాతి ప్రభుత్వాలు ఈ స్వేచ్ఛకు కళ్లెం వేసే ప్రయత్నం చేసినా న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. 2006లో నాటి రాజశేఖరరెడ్డి ప్రభుత్వం డెయిరీలను తిరిగి 1964 చట్టంలోకి తెచ్చేందుకు చేసిన సవరణను హైకోర్టు కొట్టివేసింది. జగన్మోహన రెడ్డి నాయకత్వంలోని ఎపి ప్రభుత్వం 2021–22 మధ్య కాలంలో సంగం డెయిరీ వంటి సంస్థలను తిరిగి 1964 చట్ట పరిధిలోకి తేవడానికి లేదా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడానికి ఎంఎసిఎస్ చట్టానికి తలపెట్టిన సవరణ ప్రయత్నాలపై హైకోర్టు స్టే విధించింది. MACS చట్టం కింద ఉన్న సంస్థ ల అంతర్గత వ్యవహారాల్లో ప్రభుత్వ అధికారుల జోక్యాన్ని కోర్టులు ఎంతమాత్రం అంగీకరించలేదు.

సహకార సంఘాలు అంటే 'సభ్యుల చేత, సభ్యుల కొరకు నడిచే ప్రజాస్వామ్య సంస్థలు. గోకుల్ డెయిరీ ఉదంతం పాత చట్టాల్లోని ప్రమాదకర పోకడలను బట్టబయలు చేసింది. సహకార రంగాన్ని రాజకీయ క్రీడలకు దూరంగా ఉంచాలంటే, ఎన్టీఆర్ తెచ్చిన 1995 చట్టం స్ఫూర్తిని దేశ వ్యాప్తంగా అమలు చేయడమే ఏకైక పరిష్కారం.

లగడపాటి వెంకటేశ్వరరావు
9059309730

అక్షరాన్ని అమ్మకానికి పెట్టి భవిష్యత్తును తాకట్టు పెడుతున్నామా?

ఒక దేశాన్ని నాశనం చేయడానికి బాంబులు వేయాల్సిన అవసరం లేదు. ఆదేశ విద్యావ్యవస్థను బలహీన పరిస్తే చాలు. తరతరాల భవిష్యత్తు తనంతట తానే చీకటిలోకి జారిపోతుంది! విద్య మనిషికి మూడో కన్ను. అజ్ఞానపు చీకట్లను తొలగించి, ఆలోచనకు వెలుగునిచ్చి, సమాజాన్ని అభివృద్ధి వైపు నడిపించే మహత్తర శక్తి. అక్షరం మనిషిని బానిసత్వం నుంచి విముక్తి చేస్తుంది. జ్ఞానం ప్రశ్నించడం నేర్పుతుంది. విద్య వివేకాన్ని పెంపొందిస్తుంది. అందుకే విద్యను ఒక హక్కుగా, సామాజిక మార్పుకు సాధనంగా, దేశ భవిష్యత్తుకు పునాదిగా మనం గుర్తించాం. కానీ నేడు అదే విద్య ప్రశ్నార్థకంగా మారుతోంది. ఒకప్పుడు జ్ఞానాన్ని పంచిన విద్యాసంస్థలు ఇప్పుడు ఎంతమేరకు వ్యాపార కేంద్రాలుగా మారుతున్నాయి? విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన వ్యవస్థ, వారి తల్లిదండ్రుల ఆర్థిక స్థితిని పరీక్షించే యంత్రంగా మారుతోందా? ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన చోట డబ్బు, మార్కెట్ శక్తులకు ప్రాధాన్యం పెరుగుతోందా? ఇవి సాధారణ ప్రశ్నలు కావు.

అక్షరానికి వెలకట్టిన వ్యవస్థ!

ఒకప్పుడు పాఠశాల అంటే పిల్లల భవిష్యత్తుకు పునాది. గురువు అంటే జ్ఞానాన్ని పంచే మార్గదర్శి. విద్య అంటే జీవితాన్ని అర్థం చేసుకునే సాధనం. కానీ నేడు కొన్ని చోట్ల విద్యాసంస్థల ప్రకటనలు, ప్రవేశాల పోటీ, అధిక ఫీజులు, ర్యాంకుల ప్రచారం చూస్తుంటే విద్య తన అసలు లక్ష్యానికి దూరమవుతోందనే ఆందోళన కలుగుతోంది. ప్రవేశం కోసం ఫీజు, పుస్తకాల కోసం డబ్బు, యూనిఫాం కోసం ఖర్చు, ప్రత్యేక తరగతుల కోసం అదనపు భారం, పరీక్షల కోసం మరో వ్యయం! ఇలా విద్య పేరుతో కుటుంబాలపై పడుతున్న ఆర్థిక ఒత్తిడి అంతా ఇంతా కాదు. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు తమ ఆదాయంలో గణనీయమైన భాగాన్ని పిల్లల చదువుకోసమే ఖర్చు చేస్తున్నాయి. పేద కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే ఆశకు, ఆర్థిక పరిమితులకు మధ్య నలిగిపోతున్నాయి. విద్యను అందించాల్సిన వ్యవస్థే ఆర్థిక స్థోమతను ప్రవేశ అర్హతగా మార్చే పరిస్థితి ఏర్పడితే, సమాన అవకాశాల గురించి మాట్లాడటంలో అర్థమేమిటి? డబ్బున్నవాడి ప్రతిభకు వేదికలు విస్తరిస్తూ, డబ్బులేనివాడి ప్రతిభకు తలుపులు మూసుకుపోతే, అది విద్యా అభివృద్ధి కాదు – సామాజిక అసమానతకు కొత్త రూపం! ప్రభుత్వ విద్య బలహీనమైతే పేదవాడి భవిష్యత్తు బలహీనమైనట్టే! ప్రభుత్వ పాఠశాలలు ప్రజాస్వామ్య సమాజానికి వెన్నెముకలు. పేద, ధనిక, గ్రామీణ, పట్టణ భేదాలకు అతీతంగా ప్రతి చిన్నారికి విద్య అందించాలనే లక్ష్యంతో అవి ఏర్పడ్డాయి. ఎన్నో తరాలకు అక్షర జ్ఞానాన్ని అందించి, సామాజిక చలనశీలతకు దారులు తెరిచాయి. అయితే నేడు కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయుల కొరత, మౌలిక సదుపాయాల లోపం, తగిన బోధనా వనరులు లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఒకేలా లేకపోయినా, ఈ సమస్యలను నిర్లక్ష్యం చేయలేం. ప్రభుత్వ పాఠశాలల నాణ్యతపై ప్రజల్లో విశ్వాసం పెంచడం పాలకుల బాధ్యత. పాఠశాలల భవనాలను నిర్మించడం ఎంత ముఖ్యమో, తరగతి గదుల్లో నాణ్యమైన బోధన అందించడం అంతకంటే ముఖ్యం. కంప్యూటర్లు కొనుగోలు చేయడం ఎంత అవసరమో, వాటిని ఉపయోగించి విద్యార్థులకు బోధించగల ఉపాధ్యాయులను సిద్ధం చేయడం అంతే అవసరం. ప్రభుత్వ విద్య బలహీనపడితే ప్రత్యామ్నాయాలను కొనుగోలు చేయగలవారు ముందుకు సాగుతారు. కొనుగోలు చేయలేనివారు వెనుకబడిపోతారు. ఈ అంతరమే భవిష్యత్తులో ఆదాయ అసమానతలను, అవకాశాల అసమానతలను మరింత పెంచుతుంది. ప్రభుత్వ విద్యాసంస్థల పతనం అంటే కేవలం పాఠశాలల పతనం కాదు; పేదవాడి కలల పతనం, సమానత్వపు ఆశయాల పతనం, ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఎదురుదెబ్బ!



కార్పొరేట్ విద్య

ర్యాంకుల వెనుక రహస్యమేమిటి? విద్యారంగంలో ప్రైవేటు సంస్థల పాత్రను పూర్తిగా నిరాకరించలేం. అనేక సంస్థలు నాణ్యమైన విద్య, ఆధునిక సదుపాయాలు, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతున్నాయి. సమస్య ప్రైవేటు రంగం ఉనికిలో లేదు; విద్యార్థి ప్రయోజనాల కంటే లాభాలకే ప్రాధాన్యం ఇచ్చే ధోరణిలో ఉంది. ర్యాంకుల ప్రకటనలతో తల్లిదండ్రులను ఆకర్షించడం, విజయవంతమైన విద్యార్థుల ఫలితాలను ప్రచార సాధనాలుగా ఉపయోగించడం, ప్రవేశాల కోసం పోటీ వాతావరణాన్ని సృష్టించడం కొన్ని సంస్థల్లో కనిపించే ధోరణులు. కానీ ఆ ర్యాంకుల వెనుక విద్యార్థులపై ఎంత ఒత్తిడి ఉంది? వారి మానసిక ఆరోగ్యం ఎలా ఉంది? ప్రతి విద్యార్థికి వ్యక్తిగత శ్రద్ధ లభిస్తోందా? చదువులో వెనుకబడినవారికి ప్రోత్సాహం అందుతోందా? ఈ ప్రశ్నలకు సమాధానాలు లేకుండా కేవలం ఫలితాల ఆధారంగా విద్యా నాణ్యతను నిర్ణయించలేం. విద్యార్థి ఒక ర్యాంకు కాదు. అతడు ఒక జీవితం. ఒక కుటుంబం పెట్టుకున్న ఆశ. ఒక సమాజం నమ్ముకున్న భవిష్యత్తు. ఆ జీవితాన్ని మార్కుల పట్టికలోని అంకెలకు పరిమితం చేయడం విద్య పట్ల అన్యాయం చేయడమే.

మార్కుల వేటలో బలవుతున్న బాల్యం!

నేటి విద్యార్థి జీవితం పోటీతో ప్రారంభమై, పోటీతోనే ముగుస్తున్నదనే భావన అనేక కుటుంబాల్లో కనిపిస్తోంది. చిన్న వయసులోనే ప్రవేశ పరీక్షలు, ప్రత్యేక తరగతులు, నిరంతర పరీక్షలు, ర్యాంకుల పోటీ విద్యార్థులపై ఒత్తిడిని పెంచుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పిల్లలు తమ సహజమైన ఆసక్తులను కోల్పోయే ప్రమాదం ఉంది. నేర్చుకోవడంలోని ఆనందం తగ్గి, పరీక్షల్లో విజయం సాధించాలనే భయం పెరుగుతుంది. తల్లిదండ్రులు ఒక విషయం గుర్తించాలి. పిల్లల భవిష్యత్తు పట్ల ఆందోళన సహజమే. కానీ ఆ ఆందోళన వారి బాల్యాన్ని హరించకూడదు. పిల్లల ప్రతిభను గుర్తించాలి; ఇతరులతో పోల్చి వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయకూడదు. నేటి విద్యావ్యవస్థలో నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానం గురించి విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఇవన్నీ అవసరమే. అయితే మానవీయ విలువలు, సామాజిక బాధ్యత, శాస్త్రీయ దృక్పథం, రాజ్యాంగ స్ఫూర్తి, పర్యావరణ పరిరక్షణ, ప్రజాస్వామిక ఆలోచనలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యార్థి ఆలోచించే సామర్థ్యాన్ని, ప్రశ్నించే ధైర్యాన్ని, తప్పును గుర్తించే శక్తిని పెంపొందించినప్పుడే విద్య సమాజానికి నిజమైన సంపదగా మారుతుంది.

డిజిటల్ విప్లవం అందరిదా? కొందరిదేనా? సాంకేతిక పరిజ్ఞానం విద్యారంగంలో అనేక మార్పులకు దారితీస్తోంది. ఆన్‌లైన్ తరగతులు, డిజిటల్ పుస్తకాలు, కృత్రిమ మేధస్సు, ప్రపంచవ్యాప్త విజ్ఞాన వనరులు విద్యార్థులకు కొత్త అవకాశాలను కల్పిస్తున్నాయి. అయితే సాంకేతిక సదుపాయాలు అందరికీ సమానంగా అందుబాటులో లేకపోతే ఈ విప్లవం కొత్త అసమానతలను సృష్టించవచ్చు. డిజిటల్ విద్యను ప్రవేశపెట్టడమే కాకుండా, దాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి. సాంకేతికత ఉపాధ్యాయుడికి సహాయకారిగా ఉండాలి. విద్యార్థి స్వతంత్రంగా ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించాలి.

ఎవరికి లాభం? ఎవరికి నష్టం?

ఇదే ఈ చర్చలో అత్యంత కీలకమైన ప్రశ్న. విద్య వ్యాపారీకరణతో కొందరికి ఆర్థిక లాభాలు రావచ్చు. అధిక ఫీజులు వసూలు చేయగల సంస్థలు అభివృద్ధి చెందవచ్చు. విద్యను మార్కెట్ అవకాశంగా చూసే వర్గాలు తమ వ్యాపారాన్ని విస్తరించవచ్చు. కానీ ఆ ప్రక్రియలో నాణ్యమైన విద్య పేద విద్యార్థికి అందకపోతే, తల్లిదండ్రులు అప్పులపాలైతే, ప్రతిభావంతులైన యువత ఆర్థిక పరిమితుల వల్ల అవకాశాలను కోల్పోతే, సమాజం మొత్తానికి నష్టం వాటిల్లుతుంది. ఈ నష్టం వెంటనే కనిపించకపోవచ్చు. కానీ కాలక్రమేణా అది నిరుద్యోగం, అసమానతలు, అవకాశాల కొరత, సామాజిక అసంతృప్తి రూపంలో బయటపడవచ్చు. అందువల్ల ప్రశ్న కేవలం ఎవరు డబ్బు సంపాదిస్తున్నారు అనేది కాదు. విద్య ద్వారా ఎవరు అభివృద్ధి చెందుతున్నారు? ఎవరు వెనుకబడిపోతున్నారు? ఎవరి కలలకు రెక్కలు వస్తున్నాయి? ఎవరి ఆశలు ఆర్థిక భారాల కింద నలిగిపోతున్నాయి? అనేదే అసలు ప్రశ్న.

మార్పు కావాలి – వ్యవస్థలోనూ, దృక్పథంలోనూ!

విద్యారంగాన్ని విమర్శించడం మాత్రమే పరిష్కారం కాదు. ఆ విమర్శ మార్పుకు దారితీయాలి. ప్రభుత్వ పాఠశాలలకు తగిన నిధులు కేటాయించాలి. ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి. నాణ్యమైన బోధన, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, డిజిటల్ సదుపాయాలు కల్పించాలి. ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల విషయంలో పారదర్శకత ఉండాలి. విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం, బోధనా నాణ్యతపై సమర్థవంతమైన పర్యవేక్షణ ఉండాలి. ముఖ్యంగా, విద్యను కొందరి వ్యాపార ప్రయోజనాలకు పరిమితమైన వస్తువుగా కాకుం డా, సమాజ భవిష్యత్తుకు సంబంధించిన ప్రజా బాధ్యతగా చూడాలి.

ముగింపు: పాఠశాలలు బతికితేనే సమాజం బతుకుతుంది! ఒక దేశ భవిష్యత్తు పార్లమెంటు భవనాల్లో మాత్రమే నిర్ణయించబడదు. అది తరగతి గదుల్లోనూ రూపుదిద్దుకుంటుంది. ఒక ఉపాధ్యాయుడు చెప్పే మాటలో, ఒక విద్యార్థి అడిగే ప్రశ్నలో, ఒక పేద చిన్నారి కళ్లలో మెరిసే ఆశలో దేశ రేపటి రూపం దాగి ఉంటుంది. విద్యారంగంలో మార్పులు రావాలి. ఆధునికత రావాలి. సాంకేతికత రావాలి. ప్రైవేటు భాగస్వామ్యం ఉండవచ్చు.కానీ వీటన్నింటి కంటే ముందుగా మానవత్వం ఉండాలి. సమానత్వం ఉండాలి. సామాజిక బాధ్యత ఉండాలి. విద్య హక్కుగా నిలిస్తే కోట్లాది జీవితాల్లో వెలుగులు పెరుగుతాయి. పాఠశాల గడప దాటలేని పేదవాడి బిడ్డకు విద్య అందిన రోజే ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో గెలుస్తుంది. అక్షరానికి ధర నిర్ణయించడం ఆగి, ప్రతి బిడ్డకు జ్ఞానం హక్కుగా అందిన రోజే విద్యావ్యవస్థ తన ధర్మాన్ని నెరవేర్చినట్లవుతుంది!

శ్రీనివాస్ జీడిపల్లి, 9014443134

వైద్య విజ్ఞానానికి మౌన గురువు...'దేహ దానం'

ఇటీవల ప్రగతిశీల భావాలు కలిగిన నాయకులు ప్రొ.సాయిబాబా, జయధీర్ తిరుమలరావు సతీమణి శ్రీమతి నీలమ్మ మృతదేహాలను గాంధీ మెడికల్ కళాశాలకు దానంచేయడం సమాజానికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. మరణానంతరం కూడా సమాజానికి సేవ చేయవచ్చని వారి నిర్ణయం చాటిచెబుతోంది. మరణంతో మనిషి భౌతిక జీవితం ముగిసినా, దేహ దానం ద్వారా సేవాభావం కొనసాగుతుంది. తమ దేహాలను వైద్య విజ్ఞానానికి అంకితం చేయడం ద్వారా భావి వైద్యులు, శస్త్రచికిత్స నిపుణులు, ఆరోగ్య సంరక్షణ సిబ్బందికి మానవ శరీర నిర్మాణాన్ని ప్రత్యక్షంగా అధ్యయనం చేసే అమూల్యమైన అవకాశం లభిస్తుంది. అవయవదానంపై ప్రజల్లో కొంతవరకు అవగాహన పెరిగినప్పటికీ, సంపూర్ణ దేహ దానం గురించి ఇంకా తగినంత అవగాహన లేదు. దీనిపై అనేక అపోహలు, సందేహాలు కొనసాగుతున్నాయి. వైద్య కళాశాలలు, వైద్య విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో దేహ దానంపై విస్తృత అవగాహన కల్పించడం అత్యవసరం.

దేహదానం అంటే మరణానంతరం వైద్య విద్య, శస్త్రచికిత్స శిక్షణ, శాస్త్రీయ పరిశోధనల కోసం స్వచ్ఛందంగా తమ సంపూర్ణ శరీరాన్ని దానం చేయడం. వైద్య విద్యార్థులు మానవ శరీర నిర్మాణాన్ని అర్థం చేసుకోవడానికి, వైద్య నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి, పరిశోధనలు నిర్వహించడానికి దానం చేసిన మృతదేహాలు ఎంతో ఉపయోగపడతాయి. అనాటమీ విభాగంలోని డిసెక్షన్ హాల

మహిళలకు మరింత చౌకగా నెలవారీ బస్ పాస్

ఆదివారం ఉచిత ప్రయాణం..
దూర పరిమితి ఎత్తివేత
టిజిఎస్ ఆర్‌టిసి

ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్ : రోజువారీ ప్రయాణికులకు మరింత పొదుపు కల్పించేలా టిజిఎస్ఆర్‌టిసి నెలవారీ సీజన్ టికెట్ల (ఎంఎస్‌టి)పై పలు రాయితీలు, కొత్త సౌకర్యాలను ప్రకటించింది. సవరించిన నిబంధనలు నవంబరు 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. కొత్త విధానంలో ఎంఎస్ టికి ఉన్న దూర పరిమితిని ఎత్తివేశారు. అలాగే టోల్ ఛార్జీల లెక్కింపును 25 రోజులకు బదులుగా 20 రోజులకు పరిమితం చేశారు. మహిళలకు మరింత ప్రయోజనం కల్పిస్తూ సీజన్ టికెట్ ఛార్జీలను టోల్‌తో కలిపి కేవలం 15 రోజుల ప్రాతిపదికన లెక్కించనున్నారు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్గొండ, కరీంనగర్ నగరాల్లో ఎంఎస్‌టిదారులు ఆదివారాల్లో అన్ని కేటగిరీల సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు, ఇతర ప్రభుత్వ సెలవు దినాలకు ఈ సౌకర్యం వర్తించదు. ప్రయాణికుల సౌకర్యార్థం రూ.20తో కాంబి టికెట్ సదుపాయాన్ని కూడా ప్రవేశపెట్టారు. దీని ద్వారా పల్లెవెలుగు ఎంఎస్‌టిదారులు ఎక్స్‌ప్రెస్, ఈఎక్స్‌ప్రెస్ బస్సుల్లో.. ఎక్స్‌ప్రెస్ ఎంఎస్‌టిదారులు డీలక్స్, ఈడీలక్స్ బస్సుల్లో ప్రయాణించవచ్చు. పల్లెవెలుగు పాస్‌దారులకు డీలక్స్, ఈడీలక్స్ బస్సుల్లో మాత్రం అనుమతి ఉండదు. నిర్దేశిత రూట్ కాకుండా ఇతర మార్గాల్లో ప్రయాణించే ఎంఎస్‌టిదారులకు సూపర్ లగ్జరీ, అంతకంటే పైస్థాయి బస్సుల బేసిక్ ఛార్జీపై 10 శాతం రాయితీ కల్పించారు. రెండు నెలల సీజన్ టికెట్ తీసుకునే వారికి అదనంగా 5 రోజుల, మూడు నెలల పాస్ తీసుకునే వారికి 10 రోజుల వ్యాలిడిటీ ఉచితంగా లభించనుంది. అదేవిధంగా డీలక్స్ ఎంఎస్‌టిని కూడా అందుబాటులోకి తెచ్చి, ఈడీలక్స్ సర్వీసుల్లో ప్రయాణించే అవకాశం కల్పించారు. విద్యార్థులు, ఉద్యోగులు, నిత్య ప్రయాణికులు కొత్త ఎంఎస్‌టి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని టిజిఎస్ఆర్‌టిసి కోరింది.

ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇళ్ల భరోసా

రూ.220 కోట్లతో నాలుగు ప్రాంతాల్లో
2,000 ఫ్లాట్ల నిర్మాణం
మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి





ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్ : నగర ప్రజా రవాణా వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న ఆటోరిక్షా కార్మికుల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గృహ నిర్మాణ పథకానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని ఆటో కార్మిక కుటుంబాల కోసం 'ఆటో నగర్ కాలనీ' పేరుతో 2,000 ఫ్లాట్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సుమారు రూ.220 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు ప్రాంతాల్లో ఈ గృహ సముదాయాలను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ క్యూర్ పరిధిలోని బండ్లగూడ, గంధంగూడ, పేట్‌బషీరాబాద్, జల్‌పల్లి/లక్ష్మిగూడ ప్రాంతాల్లో గృహ సముదాయాలు నిర్మించనున్నారు. ఒక్కో ప్రాంతంలో 500 చొప్పున మొత్తం 2,000 ఆధునిక ఫ్లాట్లు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ పథకం ప్రత్యేకంగా ఆటోరిక్షా కార్మికుల కుటుంబాల కోసమే రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ఇళ్ల కేటాయింపు, ఆర్థిక సహాయం, అర్హత ప్రమాణాల విషయంలో ఇప్పటికే అమల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు–టవర్స్ పథకం నిబంధనలే వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో స్థలాల లభ్యత, సాంకేతిక అంశాలు, భౌగోళిక అనుకూలతలను పరిశీలించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్), ఆర్థిక ప్రతిపాదనలు సిద్ధం చేయాలని హౌసింగ్ బోర్డు అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ఆటో కార్మిక కుటుంబాలకు త్వరగా ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సొంతింటి నిర్మాణానికి అర్హులైన పేదలకు రూ.5లక్షల ప్రభుత్వ ఆర్థిక సహాయం అందిస్తూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గృహ నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణం, పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా శాశ్వత నివాస భద్రత కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు.

రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో పెద్దపులి సంచారం

భయాందోళనలో ఏజెన్సీలోని ప్రజలు

ప్రజాపక్షం/అశ్వారావుపేట : అశ్వారావుపేట మండలంలోని రెండు రాష్ట్రాల సరిహద్దు అయిన గోదావరి పరివాహ ప్రాంతం అభయ అరణ్యాలలో గత ఏడాదిగా పెద్ద పులి సంచరిస్తూ పశువులపై దాడి చేస్తున్నది. గుబ్బల మంగమ్మ గుడి అటవీ ప్రాంతం జూన్ నెల మడుగు పేరంటాలపల్లి, గాండ్లగూడెం, చెన్నాపురం, అంకన్నగూడెం ఆయా ప్రాంతాల్లో ఏజెన్సీలో అడువులు భారీగా పెరగటంతో రెండు రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో పెద్దపులికి అనువైన ప్రాంతంగా ఉండటంతో రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని అటవీ ప్రాంతంలో పులి విస్తృతంగా సంచరిస్తూ పశువుల దొడ్లపై రాత్రి సమయంలో దాడులు జరిపి పశువులను హతమారుస్తున్నది. ఏడాది పాటు రెండు సరిహద్దు గ్రామాల్లో పులి సంచారంతో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు. గత ఏడాది ఆంధ్ర ప్రాంతానికి చెందిన అటవీశాఖ అధికారులు పులిని బంధించి మెడలో జిపిఎస్ ఏర్పాటు చేసి అభయ అరణ్యంలో వదిలినట్లు సమాచారం. పోలవరం నుండి వేలేరుపాడు గోదావరి పరివాహక ప్రాంతాడువుల్లో పులి సంచారం ఉంటుందని ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజలు చెబుతున్నారు. గురువారం రాత్రి అస్వారాడ ప్రాంతంలోని కావడిగుడ్ల, చెన్నాపురం ప్రాంతంలో పులి సంచారం ఉందని పశువుల కాపరులు అటవీశాఖ అధికారులు దృష్టికి తీసుకురావడంతో అశ్వారావుపేట రేంజ్ అధికారి మురళీ తన సిబ్బందితో ఆ ప్రాంతంలోని అడువులను పులి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పెద్దపులి పాదముద్రలను గుర్తించి ఆంధ్ర ప్రాంతంలోకి ప్రవేశించిందని నిర్ధారణకు వచ్చినట్లు అటవీశాఖ అధికారి మురళీ తెలిపారు. జిల్లెల్లమడుగు ప్రాంతంలో ఒక పశువుపై దాడి చేసి హతమార్చినట్లు తెలిపారు. పులి సంచరిస్తున్న గ్రామ ప్రజలకు అటవీశాఖ అధికారి మురళీ పులి సంచరిస్తున్న గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమాయాల్లో పొలాల్లో కాపలా ఉండే వ్యక్తులు పులి సంచారాన్ని గమనించాలని, పశువులపై దాడి చేస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, పులిని చంపేందుకు ఎటువంటి సాహసాలు చేయవద్దని, దాని పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో మైక్ ప్రచారం చేయించినట్లు తెలిపారు.





అసమానతలపై కొత్త ఆర్థిక విధానాలు అవసరం

గ్లోబల్ సౌత్ దేశాలకు అంతర్జాతీయ విధానాల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలి
భారత్ సమ్మిట్-2026లో 'ప్రపంచానికి కొత్త ఆర్థిక ఒప్పందం'పై చర్చ



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్ : ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వృద్ధితోపాటు సామాజిక న్యాయం, సమాన అవకాశాలకు ప్రాధాన్యం కల్పించే కొత్త ఆర్థిక విధానాలు అవసరమని పలువురు అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. సంపదను సృష్టించడమే కాకుండా, దాని ప్రయోజనాలు అన్ని వర్గాలకూ చేరేలా చూడాలని వారు సూచించారు. హైదరాబాద్ హైటెక్స్ జరుగుతున్న 'భారత్ సమ్మిట్–2026'లో భాగంగా శుక్రవారం 'ప్రపంచానికి కొత్త ఆర్థిక ఒప్పందం' అనే అంశంపై చర్చాగోష్ఠి జరిగింది. సమావేశంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గ్లోబల్ సౌత్ దేశాల పాత్ర, అంతర్జాతీయ నియమాల్లో మార్పులు, భౌగోళిక రాజకీయ పరిణామాలు, సాంకేతిక అభివృద్ధి, వాతావరణ మార్పుల ప్రభావం వంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో దక్షిణాఫ్రికా మాజీ మంత్రి ఇబ్రహీం పటేల్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత మార్కెట్లు, సామాజిక న్యాయం పరస్పర విరుద్ధమైనవి కావని, రెండింటినీ సమతుల్యం చేసే విధానాలు అవసరమని పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచ మార్కెట్లలో ఆర్థిక శక్తి కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోందని, ఈ అసమానతలను తగ్గించేందుకు జి20 వంటి అంతర్జాతీయ వేదికలు సమ్మిళిత వృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. భారత్, ఆఫ్రికా దేశాలు ప్రపంచ జనాభాలో గణనీయమైన వాటా కలిగి ఉన్నప్పటికీ, ప్రపంచ జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలోని అసమతుల్యతను సూచిస్తోందన్నారు. ఆఫ్రికాలో పారిశ్రామిక రంగం క్షీణించడం, దేశాల మధ్యే కాకుండా దేశాల అంతర్గతంగా కూడా అసమానతలు పెరగడం ఆందోళనకరమని చెప్పారు. సాంకేతికత అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ, కొన్ని సందర్భాల్లో అంతరాలను పెంచుతోందని, వాతావరణ మార్పుల విషయంలో శాస్త్రీయ అవగాహనకు అనుగుణంగా రాజకీయ నిర్ణయాలు ఉండాలని పేర్కొన్నారు.

ఐక్యరాజ్యసమితి ఉన్నతస్థాయి ఆర్థిక, సామాజిక వ్యవహారాల సలహాదారు ప్రొఫెసర్ జయతి ఘోష్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో అధిక భాగం ఉన్న ఆఫ్రికా, ఇతర గ్లోబల్ సౌత్ దేశాలకు అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ వ్యవస్థల్లో తగిన ప్రాతినిధ్యం, ప్రభావం లభించడంలేదన్నారు. ఆర్థిక విధానాల్లో నియంత్రణల సడలింపు సంపద కేంద్రీకరణకు, అసమానతల పెరుగుదలకు దోహదం చేస్తోందని అభిప్రాయపడ్డారు. ప్రైవేటు సంపద పెరుగుతున్నప్పటికీ, అనేక దేశాల్లో ప్రజా సంపద, ప్రభుత్వరంగ వనరులు క్షీణిస్తున్నాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధ సహా ఆధునిక సాంకేతికతలు కొత్త అవకాశాలను కల్పిస్తున్నప్పటికీ, వాటి ప్రయోజనాలు సమానంగా అందేలా విధానాలు రూపొందించాలని ఘోష్ సూచించారు.

వాతావరణ మార్పులు, వనరుల వినియోగం వంటి అంశాల్లో దేశాల మధ్య సమన్వయం అవసరమన్నారు. ఈక్వెడార్ మాజీ విదేశాంగ మంత్రి గులౌమే లాంగ్ మాట్లాడుతూ గ్లోబల్ సౌత్ దేశాలు అంతర్జాతీయ విధానాలలో తమ వాటాను, ప్రభావాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న నియమాలను సవాలు చేస్తూ, కొత్త విధానాలు, కూటములు ఏర్పడుతున్నాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఇతర ఆధునిక టెక్నాలజీలు ప్రపంచాన్ని మారుస్తున్నాయని, ఇవి కొత్త అవకాశాలతో పాటు కొన్ని సవాళ్లను కూడా తెస్తున్నాయని తెలిపారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో, వనరుల వినియోగంలో దేశాల మధ్య సమన్వయం, కొత్త విధానాలు అవసరమన్నారు. కార్యక్రమానికి ఎంపి దీపేందర్ హుడా సమన్వయకర్తగా వ్యవహరించారు.

హక్కుల సాధనకు బహుముఖ పోరాటాలు

చట్ట సభల్లో బిసిల ప్రాతినిధ్యం పెరగాలి
సిపిఐ నేత, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



ప్రజాపక్షం/ఖమ్మం : వెనుకబడిన తరగతులకు జనాభా ప్రాతిపదికన హక్కులు కల్పించబడడం లేదని హక్కుల సాధనకు బహుముఖ పోరాటాలే శరణ్యమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం తెలిపారు. ఐక్యంగా ఉద్యమించాలని హక్కులు సాధించేంత వరకు ఐక్యతను ప్రదర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిసి హక్కుల సాధన సమితి రెండవ మహాసభ శుక్రవారం స్థానిక ఎంబి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. పగడాల మల్లేష్, నానబాల రామకృష్ణ అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ మహాసభలో సత్యం మాట్లాడుతూ బిసి వర్గాలకు అన్నింటా అన్యాయం జరుగుతుందన్నారు. 1931 నుంచి ఇప్పటి వరకు బిసిలను సంఖ్యాపరంగా తేల్చేందుకు పాలకులు ఎవరైనా సుముఖత వ్యక్తం చేయడం లేదన్నారు. బిసి సామాజిక వర్గాలకు బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, నిధుల వాటాను పెంచాలని సత్యం డిమాండ్ చేశారు. దామాషా ప్రాతిపదికన జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. త్వరలో జరగనున్న జనగణనలో బిసి సామాజిక వర్గాన్ని ప్రత్యేకంగా లెక్కించాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బడుగు, బలహీన వర్గాల పట్ల పాలకులు అనుసరిస్తున్న వైఖరి సరైంది కాదన్నారు. సుమారు ఎనిమిది దశాబ్దాల భారతదేశంలో పోరాడకుండా ఏ వర్గం హక్కులు సాధించలేదని ఇప్పుడు కూడా బిసిలు పోరాడకుండా బిసి వర్గాలకు హక్కులు, సంక్షేమ పథకాలు, రాజ్యాధికారం దక్కదని సత్యం స్పష్టం చేశారు. సభలో పూర్వ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ భారత దేశంలో మైనార్టీ ప్రజలు మెజార్టీ ప్రజలను పాలిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి సంఘాల ఒత్తిడితోనే ప్రభుత్వం కులగణన చేపట్టిందని కేంద్రంలో బిసిలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 35 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బిసిలకు 21 శాతం కూడా దాటడం లేదని ఆయన తెలిపారు. ఈడబ్ల్యూఎస్‌తో బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాజకీయ చైతన్యంతో పోరాడాలని ఆయన సూచించారు. ఈ సభలో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. ధనుంజయ నాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులు ప్రసంగించారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, శింగు నర్సింహారావు, బిసి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు రావి శివరామకృష్ణ, దండు ఆదినారాయణ, బెజవాడ రవి పాల్గొన్నారు. మహాసభకు ముందు బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ నాయుడు సంఘ జెండాను ఆవిష్కరించారు.

రబీ సాగుకు జిల్లాల వారీగా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్ : రాబోయే రబీ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా జిల్లాల వారీగా పంటల సాగు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని అనువైన పంటలను ఎంపిక చేయడంతోపాటు, అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేసి రైతులకు సకాలంలో అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. కూరగాయలు, పప్పుధాన్యాల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని, సూక్ష్మ సేద్యం, ముఖ్యంగా బిందు సేద్యం వినియోగాన్ని పెంచాలని సూచించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి సీనియర్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయం, ఉద్యానవన శాఖ, సూక్ష్మ సేద్యం, ధాన్యం కొనుగోళ్లు, భూసేకరణ సమస్యలు, పాఠశాల విద్య తదితర అంశాలపై ఆయన సమీక్షించారు.

పాఠశాలలపై కలెక్టర్ల పర్యవేక్షణ... ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్లు తరచూ సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, బోధనా ప్రమాణాలు, విద్యా కార్యక్రమాల అమలును స్వయంగా పరిశీలించాలని సంజయ్ జాజు సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, ఇతర శాఖల కార్యదర్శులు, కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవంబర్ 19 వరకు రాష్ట్రవ్యాప్త ధర్నాలు
27లోగా స్పందించకుంటే సమ్మెకు దిగుతాం : యండి.యూసుఫ్



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో/హైదరాబాద్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ విభాగాల కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షుడు, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించడంలేదని విమర్శించారు. నీలోఫర్, ఎం.ఎన్.జె, సరోజినీదేవి కంటి ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రి దగ్గర ధర్నాల్లో ఎం.డి.యూసుఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాల సలహా మండలి సిఫార్సుల మేరకు దిగువస్థాయి ఉద్యోగులకు నెలకు రూ.20,257 చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం జారీ చేసిన జిఓ నంబర్ 6లో ప్రాంతాలవారీగా రూ.14వేల నుంచి రూ.16వేల వరకు మాత్రమే నిర్ణయించిందన్నారు. గతంలో అమల్లో ఉన్న జిఓ 68 ప్రకారం వైద్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులకు రూ.15వేల వేతనం ఉండగా, కొత్త జిఓతో కొన్ని ప్రాంతాల్లో వేతనాలు తగ్గే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కార్మికులందరికీ కనీసం 10శాతం వేతనాలు పెంచాలని, నెలకు రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు ఉచితంగా ఇవ్వాల్సిన యూనిఫాంలకు ఉద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, నాలుగు పండుగ సెలవులు, నాలుగు జాతీయ సెలవులు, ఏడాదికి 15 ఆర్జిత సెలవులు అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఇఎస్ఐ ఆసుపత్రిలో మూడు నుంచి ఐదు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు బోనస్, పిఎఫ్ తదితర చట్టబద్ధ ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఈనెల 27వ తేదీలోగా సమస్యలపై ప్రభుత్వం పరిష్కారం చూపకుంటే సమ్మెతో పాటు మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇఎస్ఐపై విధించిన సీలింగ్‌ను తొలగించి, శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందికి రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని యూసుఫ్ డిమాండ్ చేశారు. ధర్నాలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.లక్ష్మీబాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మదన్‌సింగ్‌తో పాటు ఆసుపత్రి నాయకులు గంగా, అనిత, శారద, గఫార్, ఎం.శంకర్ పాల్గొన్నారు.


డ్రగ్స్, అక్రమ మద్యం రవాణాపై నిఘా పెంచాలి

సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్ : డ్రగ్స్, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా తరలివస్తున్న నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్)ను అరికట్టేందుకు ఎక్సైజ్ అధికారులు నిఘా పెంచాలని సైబరాబాద్ డిప్యూటీ కమిషనర్ జె.హరికిషన్ ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ ఆదాయానికి నష్టం కలిగించే మార్గాలను గుర్తించి, వాటిని అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం ఆబ్కారీ భవన్‌లోని డిసి కార్యాలయంలో ఎక్సైజ్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాసరెడ్డి, కుత్బుల్లాపూర్, షేర్‌లింగంపల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్లు పి.ప్రవీణ్, వై.రాధాకృష్ణారెడ్డితోపాటు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

'భారత్ సమ్మిట్' బుక్ స్టాల్స్‌లో సోనియా గాంధీ ఆత్మకథ

'బిలాంగింగ్ ఎ జర్నీ ఆఫ్ లవ్'పై ప్రత్యేక ఆసక్తి



ప్రజాపక్షం న్యూస్ బ్యూరో /హైదరాబాద్ : హైదరాబాద్ హైటెక్స్‌లో జరుగుతున్న 'భారత్ సమ్మిట్–2026'లో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్ : ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమ్మిట్‌కు వచ్చిన దేశ, విదేశాల ప్రతినిధులు సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకం పట్ల ఆసక్తిని కనబరిచారు. 'భారత్ సమ్మిట్–2026'లో భాగంగా భారత్‌తో వివిధ దేశాల చారిత్రక సంబంధాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, ఆలిండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఎఐపిసి) చైర్మన్ మధుయాష్కీ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బుక్ స్టాల్స్‌లో సందర్శకులు అక్కడి స్టాల్స్‌లోని సోనియా గాంధీ పుస్తకం 'బిలాంగింగ్ : ఎ జర్నీ ఆఫ్ లవ్'ను పరిశీలించడం, కొనుగోలు చేయడం కనిపించింది. డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క కూడా బుక్ స్టాల్స్‌ను సందర్శించి అక్కడ ఉన్న సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకాన్ని ఆసక్తిగా పరిశీలించారు. ముగ్గురు కూడా తమ కోసం అదనంగా ఒక పుస్తకాన్ని కొనుగోలు చేశారు. సోనియా గాంధీ పుస్తకం 'బిలాంగింగ్ : ఎ జర్నీ ఆఫ్ లవ్'పై జాతీయ స్థాయిలో రాజకీయంగా, సోషల్ మీడియాలో చర్చ జరుగుతుండడంతో సమ్మిట్‌కు వచ్చిన ప్రతినిధులు కూడా ఈ పుస్తకం కోసం ఆరా తీయడం కలినిపించింది. ఇదిలా ఉండగా, భారత్‌కు వివిధ దేశాలతో ఉన్న చారిత్రక సంబంధాలు, గతంలో భారత ప్రధానులు ఇతర దేశాలతో నెలకొల్పిన స్నేహపూర్వక సంబంధాలు, దౌత్యపరమైన అనుబంధాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో భారత ప్రధానులు వివిధ దేశాలతో కొనసాగించిన సత్సంబంధాలు, అంతర్జాతీయ స్థాయిలో భారత్ సాధించిన దౌత్యపరమైన పురోగతిని తెలియజేసే ఫోటోలను మంత్రులు, ప్రతినిధులు ఆసక్తిగా పరిశీలించారు. ఫోటోలలోని చారిత్రక విశేషాలపై పరస్పరం చర్చించుకున్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, TGMSIDC డివిజన్, హనుమకొండ.
ఇ.నెం. 2-11-324/1, ప్రభుత్వ సిడి & టిబి హాస్పిటల్ ప్రక్కన, హనుమకొండ - 506009
ఇమెయిల్ ఐడి: eetgmsidchnk@gmail.com
టెండర్ నోటీస్ నెం. 2/EE/TGMSIDC/HNK/2026-27, తేది: 13.11.2026
కింది పనుల కొరకు ఇ-ప్రొక్యూ

సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన

కలెక్టర్ భవేష్ మిశ్రా



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ; పంటల సాగులో నీటి వినియోగాన్ని తగ్గించి, అధిక దిగుబడులు సాధించేలా సూక్ష్మ సేద్య పద్ధతులను రైతులు అవలంబించేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వ్యవసాయం, విద్య,వివిజీ రామ్ జీ,భూసేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. రైతు లు పంట మార్పిడి విధానాన్ని అనుసరించేలా చర్యలు తీసుకోవాలని,తక్కువ నీటితో సాగయ్యే పంటలకు ప్రాధాన్యత కల్పించాలని సూచించారు.సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి, ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందేలా చూడాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయడంతో పాటు రైతుల వివరాల నమోదు పూర్తి చేయాలని, కొనుగోళ్లను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సన్నధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా చూడాలన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని,బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు,జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో వాటిని గుర్తించి నిబంధనల ప్రకారం పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు.నిర్మాణాలకు అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వివిజీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యతనిస్తూ, జాబ్ కార్డు లు కలిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో ఉద్యానవన పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించాలని, సూక్ష్మ సేద్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి,ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వందశాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో అవసరమైన మౌలి కవసతులు కల్పించాలని సూచించారు. సమగ్ర శిక్షా అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధులను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. వివిజీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులను చేపట్టి, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు వెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, డిఇఒ భోజన్న, బిపిఒ శ్రీనివాస్, సిపిఒ గంగారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి రమణ,ఇఇ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్,నీటిపారుదల శాఖ అధికారులు రాజేంద్రప్రసాద్,ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.

ఉపాధి పనులకు వెళ్లి మహిళ మృతి



ప్రజాపక్షం/మందమర్రిః ఉపాధి హామీ పనులకు వెళ్లిన ఓ మహిళ అకస్మాత్తుగా కుప్పకూలి మృతి చెందిన విషాద ఘటన మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం గ్రామంలో నిర్వహిస్తున్న వివిజి రామ్ ఉపాధి పనుల్లో పాల్గొనేందుకు వెళ్లిన సిద్ధన లక్ష్మక్క (భర్త సిద్ధన్న రాయలింగు) పని ముగించుకున్న అనం తరం భోజనం చేసి అక్కడే విశ్రాంతి తీసుకుంటున్నారు. అకస్మాత్తుగా కళ్లు తిరిగి కిందపడిపోయారు. గమనించిన తోటి కూలీలు వెంటనే సహాయం అందించేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. రోజువారీ కూలి పనులతో కుటుంబానికి ఆధారంగా నిలు స్తున్న లక్ష్మక్క మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీర య్యారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

16న 'పిల్లల ప్రజావాణి'



ప్రజాపక్షం/నస్పూర్ఃి ఈ నెల 16వ తేదీన సాధారణ ప్రజావాణితో పాటు ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బాలలకు సంబంధించిన వ్యక్తిగత, సామాజిక సమస్యలు, ఇతర ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బాల బాలికలు, తల్లిదండ్రులు, సంరక్షకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లల సమస్యలను ప్రజావాణిలో తెలియజేయాలని కోరారు.

భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యం

కలెక్టర్ భవేశ్ మిశ్రా



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ; జిల్లాలో చేపడుతున్న భూ ముల రీ సర్వే ప్రక్రియ ను ఎలాంటి తప్పులు, వివా దాలకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రీ సర్వే పురోగతిపై సం బంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలను సమీక్షి ంచారు. రీ సర్వే పురోగతిపై రోజు వారీ నివేదికలు సమర్పించాలని సూచించారు.ప్రస్తుతం అందుబా టులో ఉన్న సర్వే పరికరాలకు అదనంగా మరికొన్ని రోవర్లను త్వరలో సమకూర్చనున్నట్లు తెలిపారు.సర్వే పూర్తయిన అనంతరం రైతులకు భూముల వివరాలను తెలియజే యాలని,ఎలాంటి అపోహలు, వివాదా లకు అవకాశం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేశారు.అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,ఆర్‌డిఒ దేవీదాస్,ఎడి ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్,సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజా పక్షం/ఖానాపూర్ ; ఖానాపూర్ నియోజకవర్గ కడెం మండలం చిన్న బెల్లాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే,నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి,ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఎఎంసి చైర్మన్ భూషణ్,ఆర్‌టిఎ సభ్యులు మల్లేష్ యాదవ్,పీఏసీఎస్ చైర్మన్ రమేష్ రావు,సర్పంచుల ఫోరం అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్,డైరెక్టర్ గొల్ల వెంకటేష్,స్థానిక సర్పంచ్‌లు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,అధికారులు, ఎమ్మార్వో ,ఎంపిడిఒ, పాల్గొన్నారు.

ఒపెన్ స్కూల్ ప్రవేశాలకు గడువు పొడిగింపు

30 వరకు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్‌కు అవకాశం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ; తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 2026–27 విద్యా సంవత్సరానికి పదో తరగతి (ఎస్ఎస్సీ), ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న తెలిపారు.తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ డైరెక్టర్ ఈ నెల 12న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నవంబర్ 13 నుంచి 30వ తేదీ వరకు నిర్ణీత రుసుముతో పాటు అపరాధ రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు.చదువును మధ్యలో నిలిపివేసిన వారు,వివిధ కారణాలతో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేయలేకపోయిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి గల విద్యార్థులు తెలంగాణ ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్ www.telanganaopenschool.org ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కోరారు.

ఎఐటియుసి కృషితో 420 ప్రమోషన్లు

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ఃి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కృషి ఫలితంగా శ్రీరాంపూర్ డివిజన్ లోని వివిధ క్యాటగిరీలకు సంబంధించి మొత్తం 420 ప్రమోషన్లు సాధించినట్లు యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా తెలిపారు. శుక్రవారం వారు శ్రీరాంపూర్ లో విలేకరులతో మాట్లాడుతూ వివిధ గనులు, విభాగాల్లో సాధించిన ప్రమోషన్ల వివరాలను వెల్లడించారు. ఆర్కె 5లో 102, ఆర్కె 7లో 77, ఆర్కె ఎన్టిలో 32, ఎస్ఆర్పి 3లో 57, ఐకె 1ఎలో 73, ఎస్ఆర్పి ఒసిపిలో 43, ఐకె ఒసిపిలో 6, సిఎస్పిలో 6, వర్క్ షాప్ లో 10, స్టోర్స్ లో 1, సివిల్ లో 2, ఆడిట్‌లో 1, పర్సనల్ లో 1, ఆర్‌జిఎన్ సివిల్ లో 1 చొప్పున మొత్తం 420 ప్రమోషన్లు సాధించినట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా యాజమాన్యంతో చర్చించి ఎస్ఆర్పి ఒసిపిలో ఆరుగురు హెల్పర్లకు ప్రమోషన్లు కల్పించేలా కృషి చేశామని, అన్ని గనుల క్యాంటీన్లలో పనిచేస్తున్న కుక్‌లు, వెండర్లు, క్యాంటీన్ బాయ్ లకు కూడా ప్రమోషన్లు కల్పించేందుకు యాజమాన్యాన్ని ఒప్పించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య పాల్గొన్నారు.

నెమళ్లను వేటాడి చంపిన ఐదుగురి అరెస్ట్

ప్రజాపక్షం/బాల్కొండ ; జాతీయ పక్షులైన రెండు నెమళ్ల వేటాడి చంపిన ఐదుగురిని బాల్కొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ యా సిర్ ఆర్వాద్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం బాల్కొండ శివారులోని ఇండియన్ పెట్రోల్ బంక్ వెనుక పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఐదుగురు అనుమానాస్పదంగా కనిపించటంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా రెండు చనిపోయిన నెమళ్లు, టార్చ్‌లైట్, బ్యాటరీ, వేట వల లభించాయని తెలిపారు. అరెస్టయిన వారిలో నర్సింహ, అంకంరావు, రామయ్య, కళ్యాణ్, అంకంరావు ఉన్నారు. నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి ఆర్మూర్ కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై తెలిపారు. వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



'రబీ'లో నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



ప్రజాపక్షం/నిజామాబాద్ఃి రాబోయే రబీ 2026–27 సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని, రైతులను వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. కూరగాయలు వంటి ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్, సూక్ష్మ సేద్యానికి ప్రాధాన్యతనివ్వాలని కలెక్టర్లకు ఆదేశించారు. శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, వి ద్యాశాఖ, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, వీబీజీరాంజీ పనుల పురోగతిపై నిర్వహించిన వీడి యో కాన్ఫరెన్స్‌లో సీఎస్ పలు అంశాలను సమీక్షించి మాట్లాడారు. రబీ 202627 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేనందున వరిసాగును నివారించాలన్నారు. పంటల వైవిధ్యీకరణ, పంటల ఉత్పాదకత పెంపు, రైతు రిజిస్ట్రీ నమోదు, కస్టమ్ హై రింగ్ కేంద్రాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీబీజీరాంజీ కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యతనివ్వాలని సిఎస్ సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఖరీఫ్‌లో వర్షాలు అనుకూలించటంతో జిల్లాలో రైతులు అధిక విస్తీర్ణంలో వరి సాగు చేశారని, దిగుబడులు కూడా ఆశించిన స్థాయిలో వస్తున్నాయని మంచి ధర లభిస్తుందని సిఎస్ దృష్టికి తెచ్చారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగిలో వరి సాగు చేయటం ఎంతమాత్రం తగదని, ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు రైతువేదికలతో విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

'నిజామాబాద్'లో భూగర్భ జలాలు ఆవిరి!

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ ; నిజామాబాద్ జిల్లాలో భూగర్భ జలాలు వేసవి రాకముందే ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. కేవలం రెండు నెలల్లోనే 2.88 మీటర్ల మేర నీటి మట్టం పడిపోయింది. గణాంకాల ప్రకారం అసలు పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా నీటి మట్టం పతనం. సెప్టెంబర్ చివర్లో రాష్ట్ర సగటు నీటి మట్టం 7.52 మీటర్లు ఉండగా, అక్టోబర్ చివరికి 7.94 మీటర్లకు, నవంబర్ నాటికి 8.30 మీటర్ల లోతుకు పడిపోనుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. నిజామాబాద్ జీవనాడి ఎస్ఆర్ఎస్పిలో నీళ్లు సగానికిసగం. పూర్తి సామర్థ్యం 80.50 టిఎంసిలు కాగా, ప్రస్తుతం కేవలం 36.075 టిఎంసిలు మాత్రమే ఉంది. గతేడాది ఇదే రోజు పూర్తి 80.50 టిఎంసిలు ఉండేది. అంటే 55 శాతం నీరు తగ్గింది. సింగూరు రిజర్వాయర్‌లో పరిస్థితి మరీ దారుణం.. 20.917 టిఎంసి సామర్థ్యానికి కేవలం 3.341 టిఎంసిలు మాత్రమే మిగిలాయి. నిజామాబాద్ జిల్లా గ్రౌండ్ వాటర్ స్టేటస్. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు 2018 ప్రీ మాన్సూన్ లెక్కల ప్రకారం జిల్లాలో నీటి మట్టం 1.4 మీటర్ల నుంచి 34.5 మీటర్ల లోతు వరకు ఉంది. చాలా బోర్లలో 510 మీటర్లలోనే నీరు ఉండేది. జిల్లా ప్రస్తుతం 52 శాతం వాడకంతో సేఫ్ కేటగిరిలోనే ఉన్నా, బోర్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. రాష్ట్రంలో 30 లక్షల వ్యవసాయ బోర్లలో 6 లక్షల బోర్లు ఇప్పటికే ఎండిపోయాయి.

కారణాలు – ప్రభావం ; ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం, 18 మండలాల్లో కరువు ప్రకటన, సాగు కోసం ఎస్ఆర్ఎస్పి నుంచి నవంబర్ 1 నుండి నీటి విడుదల నిలిపివేతతో రైతులు ఆందోళనలో ఉన్నారు. దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో పంట నష్టం భయం ఉంది.



పరిష్కారం ఏంటి? అధికారుల సూచన ; పట్టణాల్లో తలసరి 135 లీటర్లలో సగం వృదా అవుతోందని అదికారులు చెబుతున్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల ఓవర్ ఫ్లో, లీకేజీలు అరికట్టడం, ప్రతి ఇంట్లో నీటి పొదుపు పాటించడం, బోర్లను వాడనప్పుడు కట్టేయడం చేస్తేనే భవిష్యత్తు సురక్షితమని కలెక్టర్ హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల.. సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ ; ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి. సుధాకర్ అన్నారు. శుక్రవారం జిజిహెచ్ ఆసుపత్రి ముందు తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిజిహెచ్ ఆసుపత్రి, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిస్కరించాలని డిమాండ్ చేశారు.ఈనెల 12 నుంచి 28 వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అప్పటికి సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మె తప్పదని హెచ్చరించారు. యూనియన్ నాయకులు భాగ్యలక్ష్మి , హైమది, స్వరూప, సాయి కార్మికులు పాల్గొన్నారు.



'నిర్మల్'జిల్లాలో అభివృద్ధి పనులకు శ్రీకారం

రూ.2.27 కోట్ల నిధులతో నిర్మాణ పనులు



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ ; నిర్మల్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా బిజెఎల్‌పి నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఎలేటి మహేశ్వర్ రెడ్డి పలు గ్రామాల్లో నూతన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. సిర్గాపూర్ గ్రామంలో సిఆర్ఆర్ నిధుల ద్వారా రూ.1.40 కోట్ల వ్యయంతో నూతన బిటి రోడ్డు, వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా రూ.30 లక్షల వ్యయంతో ధాన్య నిల్వ గోదాం నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ నిర్మాణాలతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు రైతులకు పంట ఉత్పత్తుల నిల్వకు ఉపయోగపడనున్నాయి. దిలావర్‌పూర్ మండలంలోని ఐన్‌పెల్లి గ్రామంలో సుమారు రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న గోదాం, అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ భవనాలు అందుబాటులోకి వస్తే రైతులకు, గ్రామ ప్రజలకు, చిన్నారులకు అవసరమైన సదుపాయాలు కలగనున్నాయి.అలాగే దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పిఎం శ్రీ పథకం నిధులతో రూ.27 లక్షల వ్యయంతో నిర్మించిన విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాల,అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రయోగాల ద్వారా విజ్ఞాన శాస్త్రంపై అవగాహన పెంపొం దించేందుకు ప్రయోగశాల ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు దొడ్డికింది ముత్యం రెడ్డి,తక్కల రమణరెడ్డి,జమాల్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం చంద్రకాంత్,గ్రామ సర్పంచ్‌లు చైతన్య శంకర్ రెడ్డి, అక్షయ అనిల్,ఉపసర్పంచులు సాగర్,ముత్యం, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి,ఇతర బిజెపి నాయకులు,ప్రజాప్రతినిధులు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్‌బౌన్స్‌ల పరిష్కారానికి లోక్ అదాలత్

ప్రజాపక్షం/సంగారెడ్డి ; సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో శుక్రవారం కార్యదర్శి,, సీనియర్ సివిల్ జడ్జి బి.సౌజన్య రాబోయే 2026 నవంబర్ 21వ తేదిన సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ కేసుల పరిష్కారం కోసం నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలతో నేపథ్యంలో బ్యాంకు అధికారులతో చిట్ ఫం డ్ సంస్థల మేనేజర్లతో పాటు బ్యాంకులు,చిట్ ఫండ్ సంస్థల తరపున హాజరయ్యే స్టాండింగ్ కౌన్సిల్స్‌తో సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యదర్శి మాట్లాడుతూ చెక్ బౌన్స్ కేసులను కోర్టులలో సుదీర్ఘంగా కొనసాగించకుండా ఇరు పక్షాల పరస్పర అంగీకారంతో రాజీ మార్గంలో పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక చక్కని వేదిక అని తెలిపారు. బ్యాంకులు ,చిట్ పండ్ సంస్థలకు సంబంధించిన పెండింగ్ సెక్షన్ 138 యన్ ఐ యాక్ట్ కేసులను గుర్తించి ఆయా కేసుల్లో పిర్యాదుదారులు, ప్రతివాదుల మధ్య రాజీ కుదిరేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేక లోక్ అదాలత్ విజయవంతం కావడానికి బ్యాంకు అధికారులు ,చిట్ ఫండ్ మేనేజర్లు ,వారి న్యాయవాదులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కేసులకు సంబందించిన వివరాలను ముందుగానే పరిశీలించి రాజీకి అవకాశం ఉన్న కేసులను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అలాగే లోక్ అదాలత్ ద్వార కేసుల పరిష్కరించుకోవడం వల్ల ఇరుపక్షాలకు సమయం, ఖర్చు ఆదా అవుతుందని న్యాయ స్థానాలపై పెండింగ్ కేసులు భారం తగ్గుతుందని వివరించారు. నవంబర్ 21–2026 న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి అధిక సంఖ్యలో చెక్ బౌన్స్ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సౌజన్య కోరారు.



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కార్మిక సంఘం నాయకుల వినతి



ప్రజాపక్షం/మెదక్ ; భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరు తూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎఐటియూసి భవన నిర్మాణ కార్మిక సం ఘం నాయకులు మెదక్ జిల్లా సహాయ కార్మిక అధికరి తిరుపతికి వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్, ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి కేశవులు, జిల్లా సహాయ కార్యదర్శి ఏర్రదాసు, పుల్లయ్య, బెండల సిద్దరాములు, నవీన్ పాల్గొన్నారు.

'కోపగూడవెల్లి' పాఠశాలపై అనుమానాలు?

తనిఖీ వేళ విద్యార్థులు లేకపోవడంపై విమర్శలు, విధుల్లో నిద్రిస్తున్న ఫొటోలు బయటకు రావడంతో కలకలం

ప్రజాపక్షం/వాంకిడిఃి వాంకిడి మండలం కోపగూడ వెల్గి ప్రాథమిక పాఠశాల నిర్వహణ తీరు, ప్రధాన ఉపాధ్యాయుడి విధుల నిర్వహణపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల మీడియా ప్రతినిధులు పాఠశాలను సందర్శించి పరిశీలించిన సమయంలో తరగతి గదుల్లో ఒక్క విద్యార్థి కూడా కనిపించకపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పాఠశాల పనివేళల్లో విద్యార్థులతో సందడిగా ఉండాల్సిన ప్రాంగణం ఖాళీగా ఉండటంతో మీడియా ప్రతినిధులు ఆరా తీశారు. అయితే మీడియా వచ్చిన విషయం తెలుసుకున్న వెంటనే ప్రధాన ఉపాధ్యాయుడు బాధవ్ మహేష్ విద్యార్థులను హడావుడిగా పాఠశాలకు పిలిపించి హాజరు చూపించే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలలో రోజువారీ విద్యార్థుల హాజరు సక్రమంగా ఉందా, లేదా కేవలం రికార్డులకే పరిమితమైందా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. మరోవైపు ప్రధాన ఉపాధ్యాయుడు పాఠశాలలో కాలు మీద కాలు వేసుకుని నిద్రిస్తున్నట్లు ఉన్న ఫొటోలు వెలుగులోకి రావడం మరింత కలకలం రేపుతోంది. బోధనా సమయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఉపాధ్యాయుడి తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పాఠశాల పరిస్థితులపై ప్రశ్నించిన పాత్రికేయుడికి డబ్బులు ఇచ్చేందుకు ప్రయత్నించారనే ప్రచారం కూడా చర్చకు దారితీసింది. ఈ వ్యవహారాలన్నింటిపై మండల విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే స్పందించి ప్రత్యేక బృందంతో సమగ్ర విచారణ జరిపించాలని, హాజరు రిజిస్టర్లు, బోధనా ప్రమాణాలను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





స్పందించిన విద్యుత్ అధికారులు

ప్రజాపక్షం/గన్నేరువరం : గన్నేరువరం మండల కేంద్రం నుంచి మైలారం మీదుగా బేగంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో పలు వాహనదారులతోపాటు ప్రజలకు తిప్పలు తప్పడం లేదని ప్రజాపక్షం దినపత్రికలో అనేకమార్లు ప్రచురించిన కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. వరుస కథనాలతో దూసుకుపోతున్న ప్రజాపక్షం దినపత్రికకు వివిధ స్థానిక ప్రజలతోపాటు వివిధ సంఘాల బాధ్యులు, రాజకీయ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

ప్రజాపక్షం/నుల్తానాబాద్/ఎలిగేడు : ఎలిగేడు మండలానికి చెందిన 398 నూతన పెన్షన్ లబ్ధిదారులకు, జూలపల్లి మండలానికి చెందిన 406 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ మంజూరు పత్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అందజేశారు. ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఎలిగేడు, జూలపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత గీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 5,124 మందికి నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పింఛన్ల పంపిణీ వివరాలను వెల్లడిస్తూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా దాదాపు 11,000 పైచిలుకు నూతన పింఛన్లు రాగా, అందులో ఏకంగా 48 శాతం (5,124 పింఛన్లు) ఒక్క పెద్దపల్లి నియోజకవర్గానికే దక్కడం విశేషమన్నారు. నవంబర్ 19న (మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి) సాయంత్రంలోపు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు, జూలపల్లి మండలాల ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఫిజికల్ సైన్స్ డ్రాయింగ్




● జిల్లా విద్యాధికారి విజయసాగర్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను వెలికితీసేందుకు ఫిజికల్ సైన్స్ డ్రాయింగ్ పోటీలు ఎంతో దోహదం చేస్తాయని జిల్లా విద్యాధికారి జె.విజయసాగర్ అన్నారు. శుక్రవారం ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సిరిసిల్లలో పదవ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్లో డ్రాయింక్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా , మండల స్థాయి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి జె.విజయసాగర్ హాజరై విద్యార్థులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ ఇలాంటి విసూత్న కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి, అభిరుచి పెంపొందుతాయని క్లిష్టమైన వైజ్ఞానిక అంశాలను చిత్రాల రూపంలో సృజనాత్మకంగా నేర్చుకోవడానికి ఇటువంటి పోటలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, ఎంఇఒ దూస రఘుపతి, కాంప్లెక్స్ హెచ్ఎం బైరి రవీందర్, ఎఫ్ఐఎస్ టి.రాజన్న, జిల్లా అధ్యక్షులు గంప లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి పి.అనిల్ కుమార్, ఎన్సిఎస్సీ జిల్లా కోఆర్డినేటర్ ధర్పల్లి శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు పోరం లక్ష్మీ నారాయణ, సైన్స్ ఉపాధ్యాయులు దోర్నాల భూపాల్ రెడ్డి, శ్రీపతి భూమేశ్, ఎస్.వేణుగోపాల్, జి.నదానందం, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

గురువుల పాత్రలో చిన్నారులు

ప్రజాపక్షం/వీర్నపల్లి : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వీర్నపల్లి లోని పీఎంశ్రీ మండల ప్రాథమిక పాఠశాల(ఎంపీపీఎస్)లో శుక్రవారం 'స్వయం పరిపాలన దినోత్సవాన్ని' అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా మారి పాఠశాల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారు. తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం, హాజరు తీసుకోవడం, పాఠశాల క్రమశిక్షణను పర్యవేక్షించడం వంటి పనులను ఎంతో బాధ్యతయుతంగా చేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసంతో పాటు బాధ్యతాభావం పెంపొందుతాయని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు ప్రవీణ, మౌనిక, మనోజ్, గంగ శ్రీ, స్వప్న, స్రవంతి పాల్గొని విద్యార్థులకు తగిన సూచనలు, ప్రోత్సాహం అందించారు. కార్యక్రమం ముగింపులో పలువురు విద్యార్థులు మాట్లాడుతూ... ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పనిచేయడం ద్వారా గురువుల కష్టాన్ని, వారికున్న బాధ్యతను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. చివరగా అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలను ముగించారు.



పకడ్బందీగా జీవిత బీమా పథకం

● గ్రామాలు, వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు : కలెక్టర్ చిత్రా మిశ్రా

ప్రజాపక్షం/కరీంనగర్ : కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచే సంపాదనపరుడిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా అండగా నిలవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని కరీంనగర్ జిల్లాలో అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా భరోసా అందేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (గుడ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్) రూపొందించాలని సూచించారు. గ్రామాల వారీగా, పట్టణాల్లో వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం లక్ష్యాలు, అమలు విధానం, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన వివరాలు, నిబంధనలను ముందుగానే తెలియజేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, జీపీలు, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకం ప్రారంభానికి ఒకటి రెండు



రోజుల ముందే గ్రామాలు, వార్డుల్లో దండోరా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ నెల 19 నుంచి పథకం ప్రారంభం కానున్న నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు తమ పరిధిలోని మండలాలు, గ్రామాలు, మున్సిపల్ వార్డుల వారీగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించి అమలును పర్యవేక్షించాలని సూచించారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడంతోపాటు ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని, లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతతో పనిచేయాలని, అర్హులైన ఒక్క కుటుంబం కూడా పథకం పరిధి నుంచి తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జెడ్పీ సీఈవో శ్రీనివాస్, డీపీవో జగదీశ్వర్, డీఆర్డీవో గీత, ఎల్డీఎం ఉమాశంకర్, ఇన్చార్జి సీపీవో కిషన్రావు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'దీక్షా దివస్' సభకు సన్నాహాలు



● సభాస్థలి, పార్కింగ్ ఏర్పాట్లపై నేతలతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిశీలన

● 29న భారీ బహిరంగ సభ.. హాజరుకానున్న కెటిఆర్

ప్రజాపక్షం/కరీంనగర్: బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకత్వం సన్నాహాలు ముమ్మరం చేసింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అలుగునూర్లో సభ నిర్వహించనున్న ప్రాంతాన్ని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్ష్మణ రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మానకొండూర్ మాజీ జడ్పీటీసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, కొత్తపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్,పలువురు బిఆర్ ఎస్ నాయకులతో కలిసి సభాస్థలి పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు అనువైన ప్రాంతం, వేదిక ఏర్పాటు, సభకు హాజరయ్యే నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ ఎంపిక, సభా ప్రాంగణానికి వచ్చే మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై నాయకులు సమాలోచనలు జరిపారు.

కెటిఆర్ రాకతో రాజకీయ ప్రాధాన్యత

ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను ముందుకు తీసుకెళ్లే దిశగా గంగుల కమలాకర్ నేతృత్వంలో నాయకులు సభాస్థలిని పరిశీలించారు.




ప్రతీ కుటుంబానికి జీవిత బీమా

● 19న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

ప్రజాపక్షం/జగిత్యాల : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్లోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఐడిఓసి నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ప్రజాపక్షం/ముత్తారం : ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సర్పంచ్ కొట్టె అన్నపూర్ణ ఉపేందర్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో మూగ అశ్విని కిషన్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో గ్రామ సర్పంచ్ కొట్టె అన్నపూర్ణ ఉపేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు ప్రత్యేక చొరవ, సహకారంతో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు దామ మదన్, మద్దెల దివాకర్, ఒడ్నాల రమేష్, ముత్తారం మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు ఆకోజు అశోకచారి, మత్స్య సహకార సంఘం చైర్మన్ మూగ సంపత్, డైరెక్టర్ పెయ్యాల భాస్కర్, మాజీ ఎంపీటీసీ మూగ మల్లేశ్వరి రాజగట్టు, మూగ శంకర్, మాజీ వార్డు సభ్యులు మూగ రజిత రవీందర్, గ్రామస్తులు హాజరయ్యారు.



విసి, రిజిస్ట్రార్లపై విచారణ జరిపించాలి

● ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ : శాతవాహన యూనివర్సిటీలో మట్టి తరలింపు చేస్తున్న, అక్రమంగా చెట్లు నరికి వేస్తున్న, వన్యప్రాణులకు హాని కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శాతవాహన యూనివర్సిటీ విసి, రిజిస్ట్రార్లపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీ నిధుల ఆడిట్పై విచారణ జరపాలని, యూనివర్సిటీ పాలక మండలి సమావేశాల నిర్వహణ, తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం పరిశీలించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. శాతవాహన యూనివర్సిటీలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమంగా నిబంధనలకు మించి మట్టి తరలించిన, చెట్లు నరికి వేసిన, వన్యప్రాణులకు హాని కలిగించిన వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్లపై చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీ నిధుల ఆడిట్పై విచారణ జరిపి, యూనివర్సిటీ పాలకమండలి సమావేశాల నిర్వహణ, తీసుకున్న నిర్ణయాలను పరిశీలించాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నూనావత్ శ్రీనివాస్ నాయక్తో కలిసి ఫిర్యాదు చేసినట్లు మణికంఠ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ ఆవరణలో అక్రమంగా రెండు ఎకరాల మేర మట్టి తవ్వకాలు జరిగాయనీ, యూనివర్సిటీ పనుల కొరకు మట్టిని తరలించామని విషయం బయటికి వచ్చినాక చెబుతున్న అధికారులు ఎంత మేరకు తవ్వడానికి అనుమతులు ఇచ్చారు.. ఎంత తవ్వారు.. దానిపై అనుమతి పత్రాలు బహిర్గతం చేయాలని అన్నారు. అలాగే పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న చెట్లను నరికివేసి వాటిని యూనివర్సిటీ నుండి బయటి వ్యక్తులకు విక్రయించారని. యూనివర్సిటీ పాలకమండలి నిర్ణయం మేరకు మట్టి తవ్వకాలు, చెట్ల నరికివేత జరిగిందా లేదా అనే విషయంపై సమగ్ర విచారణ జరిపి, నరికి వేసిన చెట్లను ఎవరికి విక్రయించారు... మా అనుమతి లేకుండా యూనివర్సిటీలో చెట్లు నరికివేత జరిగిందంటూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ప్రకటించడం, వారు నిర్లక్ష్యంగా ఎంత ఉన్నారో అర్థమవుతుందన్నారు. అక్రమంగా మట్టి తవ్వకాలు, చెట్ల నరికివేత, వన్యప్రాణుల పరిరక్షణపై పట్టింపులేని యూనివర్సిటీ రిజిస్ట్రార్, వైస్ ఛాన్సలర్ లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.

లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు

● నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు జైలు శిక్ష

● డా.జైపాల్ రెడ్డి హెచ్చరిక

ప్రజాపక్షం/జగిత్యాల : గర్భస్థ శిశు లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి, మాతా శిశు సంరక్షణ అధికారి డా.ఎం.జైపాల్ రెడ్డి హెచ్చరించారు. జగిత్యాల పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు, అనుమతులు, అల్ట్రాసౌండ్ యంత్రాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పి.సి.ఎన్.డి.టి యాక్ట్ 1994) ప్రకారం గర్భస్థ శిశువు ఆడ లేదా మగ అనే విషయాన్ని నిర్ధారించి వెల్లడించడం చట్టరీత్యా నేరమని ఆయన స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్లలో వినియోగిస్తున్న అల్ట్రాసౌండ్ యంత్రాలు, వైద్యుల అర్హత ధ్రువీకరణ పత్రాలు, సంబంధిత శాఖల అనుమతులు, దరఖాస్తుల్లో పేర్కొన్న వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. ప్రతి నెల 5వ తేదీలోపు ఫారం ఎఫ్ వివరాలను సంబంధిత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ఆన్లైన్లో నమోదు చేసిన వివరాలకు, ఆఫ్లైన్ రికార్డుల్లోని వివరాలకు ఎలాంటి వ్యత్యాసం ఉండకూడదని సూచించారు. అలాగే ప్రతి స్కానింగ్ సెంటర్లో రోగులకు స్పష్టంగా కనిపించే విధంగా "ఇక్కడ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేయబడదు. లింగ నిర్ధారణకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయి" అనే హెచ్చరిక బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. తనిఖీల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లయితే సంబంధిత స్కానింగ్ సెంటర్లకు నోటీసులు జారీ చేసి, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో ఇన్చార్జి డెమో ఏనుగంటి రాజేశం, జూనియర్ అసిస్టెంట్ వి.సాగర్, తదితరులు పాల్గొన్నారు.



హరీశ్ అవినీతిపై విచారణ జరిపించాలి

● తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్

ప్రజాపక్షం/సిద్దిపేట : బిఆర్ఎస్ పాలనలో మాజీ మంత్రి హరీశ్రావు చేసిన అవినీతిపై సిఎం రేవంత్రెడ్డి సమగ్ర విచారణ జరిపించాలని టిఆర్ఎస్ చీఫ్ కల్వకుంట కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా రంగధాంపల్లిలో టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు కోటిలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, దర్గా, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో టిఆర్ఎస్ చీఫ్ కల్వకుంట కవిత మాట్లాడారు. హరీశ్రావు ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్నప్పుడు గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ అనుమతి లేకుండా 25 కోట్ల ఈపిఎఫ్ ఫండ్స్ వేరే ఖాతాకు మళ్లించారని, దీనిపై నిమ్స్ ఉద్యోగులే నాకు ఆధారాలు పంపించారన్నారు. మొత్తంగా వందకోట్లు స్కామ్ చేశారని,. ఈస్కామ్పై విచారణ జరిపే దమ్ము సిఎం రేవంత్రెడ్డికి ఉందా అని సవాల్ విసిరారు. లేదంటే అమ్మాయ్యాలు తీసుకొని వదిలేస్తారా? ప్రశ్నించారు. కొండపోచమ్మసాగర్లో టన్నెల్ను కాల్వగా మార్చి 17వందల కోట్లు ఎస్టిమేషన్స్ పెంచారన్నారు. మల్లన్నసాగర్ పరిసర ప్రాంతాల్లో భూకంపాలు వస్తాయని చెప్పిన సిస్మిక్ రిపోర్టును బుట్టదాఖలు చేసి, ఆఘమేఘాల మీద నాణ్యతకు తిలోదాకాలు ఇచ్చి నిర్మించారన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులు నుండి డబ్బులు రికవరీ చేయాలని చెప్పినప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హైదరాబాద్లోనే కాకుండా సిద్దిపేటలో ఆయన ఆవినీతి సామ్రాజ్యాన్ని నిర్మించారన్నారు. హరీశ్రావు అవినీతిపై సిఎం రేవంత్రెడ్డికి ఎన్నిసార్లు ఆధారాలతో ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదన్నారు. గుంటనక్క, గుంపు మేస్త్రీ ఇద్దరు కుమ్మక్కైనారని కవిత ఆరోపించారు. ఈనెల 19న సిద్దిపేటకు



వస్తున్న సిఎం రేవంత్రెడ్డి దమ్ముంటే సిద్దిపేటలో హరీశ్రావుపై చర్యలు తీసుకుంటానని ప్రకటించాలన్నారు. మళ్లీ అమ్మాయ్యాలు తీసుకొని వదిలి వేస్తే మాత్రం ప్రజలు మిమ్ములన్ని నమ్మరన్నారు. సిద్దిపేటకు ఇటు అటు చూస్తే కెసిఆర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీశ్రావు లాంటి హేమహేమీలు ఉన్నారని, కానీ నిజాం కట్టిన ఘన్ పూర్, సింగూర్ తప్ప మనకు ప్రాజెక్ట్లు లేవు అని అన్నారు. 2016–2017 కొండపోచమ్మ సాగర్ పొంగి ఒక గ్రామంలోకి నీళ్లు వచ్చాయి, ఆ కాలువ క్వాలిటీపై కూడా చర్యలు తీసుకోలేదనీ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో 12 వందల మంది అమరుల య్యారని, వాళ్లకు అగ్గిపెట్టె దొరికింది కానీ గ్యాస్ నూనె పోసుకున్న హరీశ్రావుకు మాత్రం అగ్గిపెట్టె దొరకలేదని అన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సైతం పోటీ చేస్తామన్నారు. అంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈసమావేశంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లోకరవిచంద్ర, నియోజకవర్గం ఇంచార్జి మల్లారెడ్డి, నాయకులు కొండల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


'ఆల్ఫోర్స్'లో విక్టరీ ల్యాప్

● ఆల్ఫోర్స్ చైర్మన్ డా.నరేందర్ రెడ్డి

ప్రజాపక్షం/కొత్తపల్లి : క్రీడలతో విద్యార్థులలో మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతోందని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లి ఆల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం విసూత్నంగా విక్టరీ ల్యాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో క్రీడా పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముక వికాసానికి క్రీడలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. క్రీడా దిగ్గజాల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిరంతరం సాధన చేయాలని అన్నారు. విజయం అనేది ఒక్కరోజులో సాధించేది కాదని నిరంతర సాధన, క్రమశిక్షణ ఆత్మ విశ్వాసంతో నిర్మించుకునే ప్రయాణం అనే సందేశాన్ని చాటుతూ నిర్వహించిన విక్టరీ ల్యాప్ వేడుకలు విద్యార్థుల్లో నూతనోత్సాహాన్ని, స్ఫూర్తిని నింపాయి. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన మాక్ డ్రిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సుజాతనగర్‌లో 228 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు



ప్రజాపక్షం/సుజాతనగర్/పాల్వంచ: సుజాతనగర్ మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళ లకు నూతనంగా 228 చేయూత పింఛన్లు మంజూర య్యాయి. శుక్రవారం సుజాతనగర్ రైతు వేదికలో కొత్త గూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు లబ్ధి దారులకు నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లా డుతూ సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, వితంతు వులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని పేర్కొ న్నారు. పింఛన్లు లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వారి నిత్యావసరాలకు ఆర్థిక సహాయంగా నిలుస్తాయని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాం గులు, నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రజల పక్షాన పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తోందని తెలిపారు.

సుజాతనగర్ అభివృద్ధికి ప్రాధాన్యత

సుజాతనగర్ మండలంలోని 13 గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రహదారులు, డ్రైనే జీలు, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్యం, విద్య, ఇతర మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదు పాయాలు మెరుగుపడితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండిం టికీ సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వ యంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లాల్ సింగ్, తహసీల్దార్ కృష్ణప్ర సాద్, సిపిఐ మండల కార్యదర్శి కుమారి హనుమంత రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు భూక్య దసురు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జక్కుల రాములు, మండల సహాయ కార్యదర్శి తాళ్లూరి ధర్మారావు, లావుడియా గోపి, సర్పంచ్ ఉపేందర్, నాయకులు, వీర్ల మల్లేష్, బొడ్డు కేశవరావు, దండు నాగేశ్వరరావు, దండు సురేష్ కుమారి, కృష్ణ, ఆకుల వెంకన్న, ప్రజాప్రతినిధులు, అధి కారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ ప్రజల రుణం తీర్చుకుంటా

గత అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చిన పాల్వంచ ప్రజల రుణం తీర్చుకొంటానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ పరిధి పాత పాల్వంచ 46వ, డివిజన్‌లో సిసి రోడ్ నిర్మాణ పనులకు శుక్ర వారం శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా స్థానిక కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పాల్వంచకు ఎన్నికలు లేకపోవటంతో గత మూడు దశాబ్దాల కాలంగా పేరుకు పోయిన సమస్యల పరిష్కారాలను ప్రాధాన్యతా క్రమ ం లో పూర్తి చేసి అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీనివాసకాలనీ గుట్టపై వేంచేసియున్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ అ భివృద్ధికి మునిసిపాలిటి నిధులు 3 కోట్లు, ఎంఎల్‌ఏ ని ధుల నుండి 50 లక్షలు, ఎంపి ల్యాడ్స్ నుండి ఎంపి రా మసహాయం రఘురామరెడ్డి 50 లక్షలు కేటాయించిన ట్లు తెలిపారు. మంత్రులు సైతం తమ సహాయ సహకారా లను అందించటానికి ముందుకు వచ్చారన్నారు. అం దరి ప్రోత్సాహంతో గుట్టను అత్యంత సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. అటవీశాఖ, ఎండోమెంట్ శాఖల ఆ ధ్వర్యంలో టూరిస్ట్ సెంటర్‌గా అభివృద్ధి చేయటానికి టూరిస్ట్ సెంటర్ సర్క్యూట్‌గా ప్రభుత్వం గుర్తించింద న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తహశీల్దార్ దారా ప్ర సాద్, డిప్యూటి మేయర్ సిరిపురపు లలితకుమారి, కార్పో రేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, నాయకులు దినేష్, నామా పందు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


తక్కువ నీటితో సాగయ్యే పంటలపై రైతులు దృష్టిసారించాలి

చిమ్మపుడిలో రైతు క్షేత్ర పాఠశాల



ప్రజాపక్షం/ రఘునాథపాలెం: ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగి సీజన్‌లో వర్షపాత లోటు, నీటి ఎద్దడి కారణంగా రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలపై దృష్టిసారించాలని రఘునాథపాలెం మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. మండల పరి ధి లోని చిమ్మపుడి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆత్మ ఆధ్వర్యంలో ఎస్‌సి ఉ ప ప్రణాళిక క్రింద రైతు క్షేత్ర పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ వాతావరణ పరిస్థితు లకు అనుగుణంగా పంటల ప్రణాళికలను రూపొందించుకోవాలని రైతు లకు సూచించారు. మిరపతో పాటు యాసంగిలో పెసర, మినుము, నూనె గింజలు, ఇతర అపరాల పంటలు తక్కువ నీటి ఖర్చుతో పాటు లాభదాయ కంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటేరు నర్సిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి బి. కార్తీక్, వార్డు సభ్యులు గుండ్ల ముత్తయ్య, గుత్తా వెంకటేశ్వర్లు చంద్రకళ, రైతులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉండాలి



ప్రజాపక్షం/రఘునాథపాలెం: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీషీటర్ల కదలికలపై సెక్టార్ ఆఫీసర్లు నిరంతరం నిఘా ఉంచాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ పనితీరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసులకు సంబంధించిన దస్త్రాలను సిపి పరిశీలించారు. రిసెప్ష న్‌లో ఫిర్యాదు స్వీకరణ రికార్డులను సిపి తనిఖీ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ చ ర్యలపై ప్రత్యేక దృష్టిసారించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకా రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో సి బ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలన్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరం గా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సిపి మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో సిఐ టి. కరుణాకర్, ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : దేవీ మానస



ప్రజాపక్షం/ఖమ్మంఅర్బన్: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉం టూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. దేవీ మానస తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుక ని ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో ని ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక అవగా హన సదస్సు నిర్వహించారు. బాలల హక్కులు, బాలికల ఆరోగ్యం, మా దక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ము ఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. దేవీ మానస మాట్లాడుతూ విద్యార్థులు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్క రూ కృషి చేయాలన్నారు. చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని చెడు వ్యసనాలకు లోను కావద్దన్నారు. బాలికలు రుతుక్రమ సమయంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం నాల్సా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దాన్ (డ్రగ్ ఎవేర్‌నెస్ అండ్ వెల్‌నెస్ నావిగేషన్) పక్షోత్సవ ప్రచార కార్యక్ర మంలో భాగంగా మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామా జిక అనర్థాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : నగరంలో ద్విచక్రవాహనాలపై తిరుగుతూ చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న వారికి చెక్‌పెట్టేందుకు పోలీస్‌కమిషనర్ సుని ల్‌దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ట్రాఫిక్ సిఐ తల్లాడ శివప్రసాద్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం నగరంలోని ప్రధాన కూడళ్లల్లో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను నిలువరించి స్టేషన్‌కు తరలించి జరిమానాలు విధించడంతో పాటు సదరు వాహనదారునితో నెంబర్ ప్లేట్లు అమర్చి కౌన్సి లింగ్ ఇచ్చి వదిలివేశారు. ఈ సందర్భంగా సిఐ శివప్రసాద్ మాట్లాడుతూ నెంబర్‌ప్లేట్లు వాహనాలపై చైన్‌స్నాచర్లు తిరుగుతూ మహిళల మెడలోని బంగారు ఆభరణాలను చోరీకి పాల్పడే అవకాశం ఉండటంతో వాహనతని ఖీలు ముమ్మరం చేశామన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్ల క్ష్యంగా రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయటమేనన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు నడిపేందుకు ఇవ్వవద్దని సూచించారు. మైనర్లు పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు వారివెంట వాహనానికి సంబంధించిన అన్ని ధృవపత్రాలు కలిగిఉండాలన్నారు. హెల్మెట్‌ధరించి వాహనాలు నడ పాలన్నారు. వాహనాలపై ఉన్న పెండింగ్ చలనాలు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్ నిబం ధనలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



ప్రజాపక్షం/ ఖమ్మం: నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు, శా సన మండలి సభ్యులు నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. 32 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యోగులు చేస్తున్న సమ్మెను ప్రభు త్వం పట్టించుకోకపోవడం దురదృష్టక రమన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద గల ధర్నాచౌక్‌లో ఎన్‌హెచ్‌ఎం సమ్మె శి బిరాన్ని ఆయన సందర్శించి సత్యం, ఎఐటియుసి నాయకులు మద్దతు తెలి పారు. ఈ సందర్భంగా సత్యం మాట్లా డుతూ సమ్మె చేస్తున్న ఉద్యోగులను చర్చలకు పిలవకపోవడం దురదృష్టకర మన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల కో ర్కెలు గొంతెమ్మ కోర్కెలు కావని, న్యా యబద్ధమైన డిమాండ్లనే ప్రభుత్వం ము ందు ఉంచారని ఆయన తెలిపారు. ఎన్ హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయా లని లేదంటే వంద శాతం గ్రాఫ్ శాలరీ ఇవ్వాలని, రూ. 10 లక్షల హెల్త్ ఇన్సూ రెన్స్, 180రోజుల ప్రసూతి సెలవులు, క్యాడర్ గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని ఈ డిమాండ్లు అన్ని న్యాయమైన డిమాండ్లేనని సత్యం తెలి పారు. అసెంబ్లీలో కూడా ఎన్‌హెచ్‌ఎం సమస్యలపై చర్చిస్తామన్నారు. సమ్మెకు సిపిఐ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని గతంలోనే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని మరోసారి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐ టియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రావి శివరామకృష్ణ, తోట రామాంజనే యులు, జేవీసి నాయకులు వెంకటే శ్వర్లు, విజయచంద్ర, మానస, అశోక్, విజయలక్ష్మి, మరియమ్మ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు వివి పాలెం విద్యార్థి

● తెలంగాణ తరుపున ఆడనున్న చెన్నకేశవ ● ఆర్థిక చేయూత కోసం ఎదురు చూపు

ప్రజాపక్షం/ రఘునాథపాలెం: ఓ నిరుపేద కుటుంబంలో పుట్టిపెరిగిన విద్యార్థి మన తెలం గాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఆడేందుకు సిద్ధమయ్యాడు. తండ్రి లారీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా చిన్ననాటి నుంచి క్రీడ లపై మక్కువ ఉన్న ఆ విద్యార్థి తాజాగా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఆడే అవకాశం దక్కించుకో వడం విశేషం. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన చేబ్రోలు శివకృష్ణ పెద్ద కుమారుడు చెన్నకే శవ ప్రస్తుతం ఖమ్మంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగం కాగా ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పలు క్రీడా పోటీల్లో పాల్గొని రాణిం చిన ఆ విద్యార్థి ఇటీవల ఎస్జిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అండర్ 19 ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యాడు. దీనితో మన రాష్ట్రం తరుపున జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీల్లో ఆడే ఛాన్స్ దక్కించుకున్నాడు. డిసెంబర్ 10న అండమాన్ నికోబార్‌లో జరగ నున్న అఖిల భారత ఎస్జిఎఫ్ అండర్ 19 ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్‌లో చెన్నకేశవ తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనుండటం గర్వకా రణం. ఒక చిన్న కుగ్రామంలో సాధారణ మధ్యత రగతి కుటుంబంలో పుట్టి అఖిల భారత ఫుట్‌బాల్ పోటీల్లో ఆడేందుకు వెళ్తుండటం పట్ల విద్యార్థి సొంత గ్రామ ప్రజలతో పాటు జిల్లా స్థాయి ఫుట్ బాల్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇందుకు మొత్తం రూ. 31వేలు చెల్లిం చాల్సి రావడంతో ఆ విద్యార్థి తండ్రి ఆర్థిక స్థోమత ఇందుకు సహకరించని పరిస్థితి నెలకొంది. దీనితో తండ్రి శివకృష్ణ క్రీడా ప్రోత్సాహకుల చేయూత కోసం అర్థిస్తున్నాడు. తమకు తోచిన సాయాన్ని 8179582890 నెంబర్‌కు ఫోన్ పే రూపంలో అందించాలని అభ్యర్థిస్తున్నాడు.

పదవి విరమణ ఉద్యోగులకు అండగా పెన్షన్ అదాలత్

● సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక వర్క్‌షాపులు ● అకౌంటెంట్ జనరల్ నావల్ కిషోర్
● రిటైర్డ్ ఉద్యోగుల పట్ల గౌరవం, సానుకూల ధృక్పథం అవసరం: అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



ప్రజాపక్షం/ఖమ్మంఅర్బన్: ఉద్యోగుల పెన్ష న్, జిపిఎఫ్, ఇతర సర్వీస్ సంబంధిత సమస్యల ను అక్కడికక్కడే పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక వర్క్‌షాపులు, అదాలత్‌లు నిర్వహిస్తున్నట్లు అకౌంటెంట్ జనరల్ వివిఎం నావల్ కిషోర్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం క లెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ కార్యాయంలో ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా పెన్షన్ జిపి ఎఫ్, అదాలత్, వర్క్‌షాపులో అకౌంటెంట్ జన రల్ నావల్ కిషోర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నావల్ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ ఆమోద ప్రక్రియలో ట్రెజరీ శాఖ, డిడివో కార్యాలయ పాత్ర అత్యంత కీలకమన్నారు. రిటైర్‌మెంట్ తర్వాత దరఖా స్తులు సరైన ఫామ్‌లో సకాలంలో అందితేనే జాప్యం లేకుండా ఆమోదం లభిస్తుందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల విషయంలో వివిధ కార్యాల యాల్లో నెలకొన్న భిన్నభిప్రాయాలను తొల గించి ఒకే రకమైన స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చేందుకు ఈ వర్క్‌షాపులు ఏర్పాటు చేశామ న్నారు. ట్రెజరీల తనిఖీ ఆడిట్ ద్వారా చిన్నపాటి పొరపాట్లను సరిదిద్దుకోవచ్చునని తెలిపారు. పెన్షనర్లకు మెరుగైన వ్యవస్థను అందించేందుకు కృషి చేయాలన్నారు.

గౌరవం, సానుకూల ధృక్పథం అవసరం : అదనపు కలెక్టర్

సుమారు 40 ఏళ్ల పాటు ప్రభుత్వానికి సేవలు అందించి పదవి విరమణ చేసిన ఉద్యోగులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా గౌర వంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. సంక్లిష్టంగా ఉండే పెన్షన్, బిల్లుల ఆమోద ప్రక్రియను సులభ తరం చేసేందుకు ఇలాంటి వర్క్‌షాపులు ఎంతో దోహ దపడతాయన్నారు. పాలసీ అంశాలు, నిబంధనలపై డిడిలపై పూర్తి అవగాహన పెంచుకుని రిటైర్ ఉద్యోగుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించా లన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అకౌం టెంట్ జనరల్స్ ఎం. నరేష్‌కుమార్, కె. శశిధర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్లు వై. శ్రీనివాసరెడ్డి, జే మీనాక్షి, ఉప కోశాధికారులు మోదుగు వేలాద్రి, ప్రసన్న కుమార్, నాగేంద్రకుమారి, శారద, కృష్ణారావు, సారధి, సునీల్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, సైదులు, రఫీయా సుల్తానా, ఉమ్మడి జిల్లాల వివిధ శాఖల అధికారులు, ఖజానా సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యం నుంచే ఓటుహక్కు ప్రాధాన్యతపై అవగాహన



సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ఠ

ప్రజాపక్షం/భద్రాచలం :ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైందిని దాని ప్రాధాన్యతను ప్రతీ విద్యార్థి బాల్యం నుంచే తెలుసుకోవాలని సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ఠ సూచించారు. 18 ఏళ్ల నిండిన వెంటనే ప్రతీ ఒక్కరూ ఓటరు జాబి తాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎన్నికల అక్షరాస్యత క్లబ్ ఆధ్వ ర్యంలో 119 భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు వ్యాసరచన క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో పౌరుని భాగస్వామ్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు ఓటు విలువ తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు సమా జంలోని ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రథానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ సుధీర్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గోపాలకృష్ణ డిప్యూటీ తహశీల్దార్ వినయశీల శ్రీరామ్ ఎంఇఓ పద్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

16న పిల్లల ప్రజావాణి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : పిల్లలు, ముఖ్యంగా బలహీన వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వారి హక్కులకు సంబంధించిన అంశాలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకు వచ్చేందు కు ఈనెల 16న సోమవారం ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు. ప్రత్యేక పిల్లల ప్రజావాణి సందర్భంగా పిల్లల భద్రత, రక్షణ, విద్య, ఆరోగ్యం, పోషణ, అభివృద్ధి, బాలల హక్కులకు సంబంధిం చిన సమస్యలు స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పిల్లల ప్రజావాణి కార్యక్రమం కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పిల్లలకు సురక్షితమైన, స్నేహ పూర్వ కమైన వాతావరణం కల్పిస్తూ వారి గౌరవం, గోప్యతకు పూర్తి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. పిల్లలకు సంబంధించిన సమస్యలు ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కలెక్టరేట్‌లో ఈనెల ఈనెల 16న నిర్వహించే పిల్లల ప్రజావాణి ప్రత్యేక డెస్క్‌లో తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.

శుభప్రదం ఎగ్జిబిషన్ సేల్ ప్రారంభం

నిర్వాహకులు జాన్‌బాబు, భవాని

ప్రజాపక్షం/ ఖమ్మం : శుభప్రదం ఎగ్జిబిషన్ సేల్ శుక్రవారం ఖమ్మం లోని వేదిక ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమైంది. ఖమ్మంలోనే అతిపెద్ద ఎగ్జిబి షన్ సెల్‌ను సినీ నటి, జబర్దస్త్ ఫ్రేమ్ వర్ష ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సినీ నటి వర్ష మాట్లా డుతూ మన్నికైన వస్త్రాలతో మంచి గుర్తింపు పొందిన శుభప్రదం సంస్థ ఖమ్మం ప్రజలకు ప్రత్యేక ఆఫర్లతో సేవలు అందించడం సంతోషకరమ న్నారు. రూ. 99 నుంచి బ్రాండెడ్ దుస్తులు అందుబాటులో ఉంచడం జరి గిందని ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. నిర్వాహకులు అల్లక జాన్‌బాబు, అల్లక భవానిలు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు నాణ్యమైన దుస్తులను సరసమైన ధరలకు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను ప్రారంభించామన్నారు.

అర్హతలు ఉన్నా మంజూరు కాని పెన్షన్

● మానసిక వికలాంగురాలి ఆవేదన ● అయినా పట్టించుకోని ఎంపిడిఒ



ప్రజాపక్షం/పెనుబల్లి:చేయూత పథకం ద్వారా అర్హులైన ఒంటరి మహిళలు, వికలాంగులు, వృ ద్ధులు పెన్షన్ మంజూరు కొరకు ప్రభుత్వం దరఖా స్తులు కోరింది. అందులో భాగంగా మార్చి 31, 2026న మండల కేంద్రంలోని పెనుబల్లికు చెం దిన మానసిక వికలాంగురాలైన బెజవాడ ఉమా రాణి దరఖాస్తును ఎంపిడిఒ కార్యాలయంలో చేసు కుంది. కార్యదర్శి కొందరు సిబ్బంది అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా కొత్తగా పెన్షన్ మంజూ రైన జాబితాలో తన పేరు రాకపోవడంతో ఆ కుటుంబం నివ్వెర పోయింది. పెనుబల్లి కి చెందిన బెజవాడ వెంకటేశ్వరరావు, అరుణ దంపతులకు ఒకే ఒక్క సంతానం. ఆమె సైతం మానసిక వికలా ంగురాలు. అట్టి కుటుంబం శుభకార్యాలకు వంట లు చేస్తూ, వికలాంగులైన తన కుమార్తెను పెం చుతూ వస్తున్నారు. సదరం సర్టిఫికెట్ ద్వారా 90 శాతం వికలాంగురాలు అని ధృవీకరించిన సదరు పం చాయతీ అధికారులు అట్టి ఇంటికి వెళ్లి అర్హ తల పట్ల విచారణ జరిపి నిర్ధారించుకున్న అట్టి దరఖాస్తు ని ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేసి వదిలివేయడంతో ఆ వికలాంగురా లు పెన్షన్ కోల్పోయింది. ఈ విషయంపై శుక్ర వారం ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేసే ందుకు ప్రయత్నించగా ఒక్కరు సైతం అందు బాటులో లేకపోవడంతో తండ్రి కూతుర్లు ఎంపి డిఒ కార్యాలయం ముందు నేల పైన కూర్చుని బై ఠాయింపు ద్వారా నిరసన తెలిపారు. ఈ సమాచా రాన్ని కార్యాలయ సిబ్బంది ఎంపిడిఒకి చరవాణి ద్వారా తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఎ ంపిడిఒ, పెనుబల్లి పంచాయతీ కార్యదర్శి ఎం పిడిఒ కార్యాలయానికి వచ్చి బాధితులు బైఠాయిం చి నిరసన తెలుపుతున్న చూసి ఉన్నట్లు వ్యవహ రించి నిర్లక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
జోగులాంబ గద్వాల జిల్లా.

ఫారం -VII

రూడి ప్రకటన (పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము - 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25 (1) ననుసరించి)

జిల్లా కలెక్టర్, జోగులాంబ గద్వాల ప్రొసీడింగ్
నెం. G/479/2026 **తేదీ: 14.10.2026**

ప్రత్యేక ఉపకలెక్టర్ (భూ.సే) జే.ఎల్.ఐ.పి,
లేఖ నెం. E/47/2023 **తేదీ:07.10.2026**

జిల్లా రాజపత్రం నెం. 69/2026

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలము బల్లెర గ్రామము విస్తీర్ణము **Ac.19.15 Cts.,** ప్రజాప్రయోజనం నిమిత్తము అనగా నలసోమనాది గట్టు ఎత్తిపోతల పథకము యొక్క ఎడమ ప్రధాన కాలువ నిర్మాణ నిమిత్తము, అవసరమై ఉన్నదని భావించినైనది.
కావున జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలము బల్లెర గ్రామము విస్తీర్ణము **Ac.19.15 Cts.,** గల భూమి ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

ఎ.ఫ. క్ర. సం.	సర్వే నెం.	భూమి విస్తీర్ణం (హెక్టార్లలో)	భూమి రకం (మెట్ట / తరి మొ.)	భూసేకరణకు ప్రతిపాదించిన ఎ.సెం.లు	పేరు / చిరునామా (భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు)	వ్యాఖ్యలు / సంబంధిత ఫైలు నెంబర్
1	2	3	4	5	6	7
1	375	1.75	మెట్ట	పట్టా	1)గట్టు తిమ్మయ్యగళ్ల బజారి S/o నర్సయ్య 2)గట్టు తిమ్మయ్యగళ్ల నర్సింహులు S/o నర్సయ్య 3)గట్టు తిమ్మయ్యగళ్ల నాగప్ప S/o నర్సయ్య 4)బోయ శాంతమ్మ W/o జి.సి.నర్సింహులు 5)బోయ కాశీమయ్య S/o నర్సప్ప 6)గట్టు తిమ్మయ్యగళ్ల ఉరుకుందు S/o తిమ్మప్ప 7)బోయ పెద్ద నర్సింహులు S/o నర్సప్ప 8)జి.పార్వతి W/o జి.నర్సింహులు 9)G.నర్సింహులు S/o G.నవరప్ప **అనుభవదారులు:-** 1)ఘట్టు తిమ్మయ్యగారి బజారి S/o నర్సప్ప 2)పార్వతి W/o నర్సింహులు 3)బోయ నర్సింహులు S/o నర్సప్ప 4)ఘట్టు తిమ్మయ్యగారి నర్సింహులు S/o నర్సప్ప 5)నర్సింహులు S/o నవారి 6)వడ్డ పార్వతమ్మ W/o కాలెప్ప 7)వడ్డ వెంకటేష్ S/o లక్ష్మ య్య 8)శాంతమ్మ W/o చిన్న నర్సింహులు 9)ఘట్టు తిమ్మయ్యగారి నాగప్ప S/o నర్సప్ప 10)R&B రోడ్ (ఇజా నుండి రాయచూర్)	-
1	376	6.14	ప్రభుత్వ భూమి	మెట్ట	1)మొండిముక్కు బట్టలాయిః S/o తిమ్మయ్య 2)B.రామకృష్ణ S/o V.K.బట్టలయ్య 3)హరిజన్ సులోచనమ్మ W/o కోర్నెలు 4)మున్నయ్య S/o పల్లయ్య 5)ప్రకాష్ S/o ముక్కరయ్య 6)ముస్తంపల్లి నాగమ్మ W/o శామ్యూల్ 7)తాయమ్మ W/o దుబ్బా నాగయ్య 8)గుడిసె రాజప్ప S/o నాగప్ప 9) భీమయ్య S/o పల్లయ్య 10)జయమ్మ W/o వడ్డకనిమయ్యగళ్ల నర్సింహులు 11)హరిజన్ మరియమ్మ W/o రత్నయ్య 12)కర్రప్ప S/o చిన్న సుంకయ్య 13)గుడిసె భీమయ్య S/o నర్సప్ప 14)జి.చిన్న భీమయ్య S/o యల్లప్ప 15)రంగప్ప S/o హుసేని 16)పెద్ద బట్టలయ్య S/o గుడిసె తిమ్మయ్య 17)కె.భీమన్న S/o కొమ్మల యేలియ 18)రాజు S/o పెద్ద భాస్కర్ 19)మార్టిన్ లూథర్ S/o హరిజన్ సునంద 20)అగస్టిన్ S/o హరిజన్ సునంద 21)బుడ్డ తిమ్మాయిగాళ్ల బజారి S/o శామ్యూల్ 22)బోయ గోవిందమ్మ W/o నాగప్ప 23)హరిజన్ శాంతమ్మ W/o నోవన్ 24)V.K.వీరేష్ S/o బత్తలయ్య 25)గుడిసె బసప్ప S/o తిమ్మయ్య 26)హరిజన్ బజారి S/o అరగిద్ద హనుమంతు 27)హరిజన్ ప్రేమదాస్ S/o అరగిద్ద హనుమంతుడు 28)పెద్ద ఈరన్న S/o రెడ్డిగల్ల భీమయ్య 29)నడిపి ఈరన్న S/o రెడ్డిగల్ల భీమయ్య 30)హనుమంతు S/o బసయ్య 31)వి.బట్టలమ్మ W/o V.ఈదన్న 32)బసప్ప S/o బస్సయ్య 33)కిస్టప్ప S/o భీమయ్య 34)ఈరన్న S/o భీమయ్య 35)బోయ ఆంజనేయులు S/o హనుమంతు 36)శంకరయ్య S/o హనుమంతు 37)బోయ నాగప్ప S/o కాశీం 38)బోయ నాగప్ప S/o కాశీం 39)పెద్ద బట్టల్లయ్య S/o గుడిసె తిమ్మయ్య 40)హరిజన్ శామ్యూల్ S/o బుడ్డ తిమ్మయ్య 41)అబ్రహం S/o పెద్ద భాస్కర్ 42)రాజు S/o పెద్ద భాస్కర్ 43)మాచర్ల ముక్కరమ్మ W/o హరిజన్ జాన్ 44)సమాధానము S/o హరిజన్ రాజు 45)ఎ.జయమ్మ W/o ఎ.కరెప్ప 46)B.శంకరయ్య S/o B.హనుమంతు 47)జస్పా బల్లేరి S/o జేమ్స్ 48)భీమయ్య S/o బస్సయ్య 49)వడ్డే పెద్ద ఈరన్న S/o వడ్డే భీమయ్య 50)వడ్డ గోవిందమ్మ W/o ఉరుకుందు 51)బుజ్జమ్మ W/o జాన్ 52)యేసోపు S/o ముక్కరయ్య 53)గొరై పెగుల వసంతమ్మ W/o గొరై పేగుల నారప్ప 54)చిన్న ఈరన్న S/o రెడ్డిగల్ల భీమయ్య 55)గోవిందమ్మ W/o నర్సన్న 56)నల్లన్న S/o బసయ్య 57)ముక్కరయ్య S/o లేట్ ఉషేణి 58)వెనక్తరత్నం S/o వెంకయ్య 59)ఆంజనేయులు S/o నాగేంద్రం 60)దావీదు S/o కొమ్ముల చిన్న తిమ్మయ్య 61)గుడిసె బసప్ప S/o తిమ్మయ్య 62)నాగమ్మ బోయ S/o చిన్న బట్టలయ్య 63)వెంకటేష్ S/o శంకరప్ప 64)గల్లా త్యాగరాజు S/o బట్టల్లయ్య 65)గల్లా నల్లా రెడ్డి S/o బట్టల్లయ్య 66)బి.ఈరన్న S/o నర్సింహులు 67)మాచర్ల ముక్కరమ్మ S/o హరిజన్ జాన్ 68)హరిజన్ శామ్యూల్ S/o బుడ్డా తిమ్మయ్య 69)పండి రీతమ్మ W/o లేట్ పాండి రాజు 70)G.R.ఆంజనేయులు S/o ఎల్లప 71)నగేష్ S/o హనుమంతు 72)గజ్జలరెడ్డి తాయప్ప S/o పెద్ద భీమయ్య 73)GR చిన్న తాయప్ప S/o ఎల్లప్ప 74)వడ్డే నాగప్ప S/o వడ్డే భీమయ్య 75)బాసు హనుమంతు S/o నవారి 76)గుడిసె భీమయ్య S/o నర్సప్ప 77)గజ్జలరెడ్డి భీమయ్య S/o హనుమంతు **అనుభవదారులు:-** 1)పెద్ద శామ్యూల్ S/o బత్తలయ్య 2) మరియమ్మ W/o రత్నమయ్య 3)రాజు S/o భాస్కర్ 4)దావీదు S/o కొమ్ము చిన్నా తిమ్మయ్య 5)మాచర్ల రాజు S/o గుడిసె నాగప్ప 6)నల్లారెడ్డి S/o బత్తలయ్య 7)త్యాగరాజు S/o బత్తలయ్య 8)అంజనమ్మ W/o కుంట బత్తలయ్య 9)జయమ్మ W/o దుర్గప్ప 10)బత్తలమ్మ W/o వీరేష్ 11)మహేశ్వరి W/o రామకృష్ణ 12)వడ్డ కాశిమయ్యగారి నర్సింహులు S/o హనుమంతు 13)కుంట బత్తలయ్య S/o లక్ష్మ య్య 14)వీరేష్ S/o బత్తలయ్య 15)బత్తలయ్య k S/o మొండి ముక్కు తిమ్మయ్య 16)గుడ్డ తిమ్మప్ప S/o గుడ్డ తిమ్మయ్య 17)గుడ్డ బత్తలయ్య S/o గుడ్డ తిమ్మయ్య	(01)బూచ్, (01)బోరు, (03)సైప్లైస్, (275)సెంబంటి చెట్లు, (02)బోర్లు, (195)మూడి చెట్లు, (01)సైప్లైస్
2	376	6.14	ప్రభుత్వ భూమి	మెట్ట	1)మొండిముక్కు బట్టలాయిః S/o తిమ్మయ్య 2)B.రామకృష్ణ S/o V.K.బట్టలయ్య 3)హరిజన్ సులోచనమ్మ W/o కోర్నెలు 4)మున్నయ్య S/o పల్లయ్య 5)ప్రకాష్ S/o ముక్కరయ్య 6)ముస్తంపల్లి నాగమ్మ W/o శామ్యూల్ 7)తాయమ్మ W/o దుబ్బా నాగయ్య 8)గుడిసె రాజప్ప S/o నాగప్ప 9) భీమయ్య S/o పల్లయ్య 10)జయమ్మ W/o వడ్డకనిమయ్యగళ్ల నర్సింహులు 11)హరిజన్ మరియమ్మ W/o రత్నయ్య 12)కర్రప్ప S/o చిన్న సుంకయ్య 13)గుడిసె భీమయ్య S/o నర్సప్ప 14)జి.చిన్న భీమయ్య S/o యల్లప్ప 15)రంగప్ప S/o హుసేని 16)పెద్ద బట్టల్లయ్య S/o గుడిసె తిమ్మయ్య 17)కె.భీమన్న S/o కొమ్మల యేలియ 18)రాజు S/o పెద్ద భాస్కర్ 19)మార్టిన్ లూథర్ S/o హరిజన్ సునంద 20)అగస్టిన్ S/o హరిజన్ సునంద 21)బుడ్డ తిమ్మాయిగాళ్ల బజారి S/o శామ్యూల్ 22)బోయ గోవిందమ్మ W/o నాగప్ప 23)హరిజన్ శాంతమ్మ W/o నోవన్ 24)V.K.వీరేష్ S/o బత్తలయ్య 25)గుడిసె బసప్ప S/o తిమ్మయ్య 26)హరిజన్ బజారి S/o అరగిద్ద హనుమంతు 27)హరిజన్ ప్రేమదాస్ S/o అరగిద్ద హనుమంతుడు 28)పెద్ద ఈరన్న S/o రెడ్డిగల్ల భీమయ్య 29)నడిపి ఈరన్న S/o రెడ్డిగల్ల భీమయ్య 30)హనుమంతు S/o బసయ్య 31)వి.బట్టలమ్మ W/o V.ఈదన్న 32)బసప్ప S/o బస్సయ్య 33)కిస్టప్ప S/o భీమయ్య 34)ఈరన్న S/o భీమయ్య 35)బోయ ఆంజనేయులు S/o హనుమంతు 36)శంకరయ్య S/o హనుమంతు 37)బోయ నాగప్ప S/o కాశీం 38)బోయ నాగప్ప S/o కాశీం 39)పెద్ద బట్టల్లయ్య S/o గుడిసె తిమ్మయ్య 40)హరిజన్ శామ్యూల్ S/o బుడ్డ తిమ్మయ్య 41)అబ్రహం S/o పెద్ద భాస్కర్ 42)రాజు S/o పెద్ద భాస్కర్ 43)మాచర్ల ముక్కరమ్మ W/o హరిజన్ జాన్ 44)సమాధానము S/o హరిజన్ రాజు 45)ఎ.జయమ్మ W/o ఎ.కరెప్ప 46)B.శంకరయ్య S/o B.హనుమంతు 47)జస్పా బల్లేరి S/o జేమ్స్ 48)భీమయ్య S/o బస్సయ్య 49)వడ్డే పెద్ద ఈరన్న S/o వడ్డే భీమయ్య 50)వడ్డ గోవిందమ్మ W/o ఉరుకుందు 51)బుజ్జమ్మ W/o జాన్ 52)యేసోపు S/o ముక్కరయ్య 53)గొరై పెగుల వసంతమ్మ W/o గొరై పేగుల నారప్ప 54)చిన్న ఈరన్న S/o రెడ్డిగల్ల భీమయ్య 55)గోవిందమ్మ W/o నర్సన్న 56)నల్లన్న S/o బసయ్య 57)ముక్కరయ్య S/o లేట్ ఉషేణి 58)వెనక్తరత్నం S/o వెంకయ్య 59)ఆంజనేయులు S/o నాగేంద్రం 60)దావీదు S/o కొమ్ముల చిన్న తిమ్మయ్య 61)గుడిసె బసప్ప S/o తిమ్మయ్య 62)నాగమ్మ బోయ S/o చిన్న బట్టలయ్య 63)వెంకటేష్ S/o శంకరప్ప 64)గల్లా త్యాగరాజు S/o బట్టల్లయ్య 65)గల్లా నల్లా రెడ్డి S/o బట్టల్లయ్య 66)బి.ఈరన్న S/o నర్సింహులు 67)మాచర్ల ముక్కరమ్మ S/o హరిజన్ జాన్ 68)హరిజన్ శామ్యూల్ S/o బుడ్డా తిమ్మయ్య 69)పండి రీతమ్మ W/o లేట్ పాండి రాజు 70)G.R.ఆంజనేయులు S/o ఎల్లప 71)నగేష్ S/o హనుమంతు 72)గజ్జలరెడ్డి తాయప్ప S/o పెద్ద భీమయ్య 73)GR చిన్న తాయప్ప S/o ఎల్లప్ప 74)వడ్డే నాగప్ప S/o వడ్డే భీమయ్య 75)బాసు హనుమంతు S/o నవారి 76)గుడిసె భీమయ్య S/o నర్సప్ప 77)గజ్జలరెడ్డి భీమయ్య S/o హనుమంతు **అనుభవదారులు:-** 1)పెద్ద శామ్యూల్ S/o బత్తలయ్య 2) మరియమ్మ W/o రత్నమయ్య 3)రాజు S/o భాస్కర్ 4)దావీదు S/o కొమ్ము చిన్నా తిమ్మయ్య 5)మాచర్ల రాజు S/o గుడిసె నాగప్ప 6)నల్లారెడ్డి S/o బత్తలయ్య 7)త్యాగరాజు S/o బత్తలయ్య 8)అంజనమ్మ W/o కుంట బత్తలయ్య 9)జయమ్మ W/o దుర్గప్ప 10)బత్తలమ్మ W/o వీరేష్ 11)మహేశ్వరి W/o రామకృష్ణ 12)వడ్డ కాశిమయ్యగారి నర్సింహులు S/o హనుమంతు 13)కుంట బత్తలయ్య S/o లక్ష్మ య్య 14)వీరేష్ S/o బత్తలయ్య 15)బత్తలయ్య k S/o మొండి ముక్కు తిమ్మయ్య 16)గుడ్డ తిమ్మప్ప S/o గుడ్డ తిమ్మయ్య 17)గుడ్డ బత్తలయ్య S/o గుడ్డ తిమ్మయ్య	
3	379	1.15	మెట్ట	పట్టా	1)నర్సింహులు S/o పెద్ద హనుమంతు 2)వి.కాశీమయ్యగళ్ల నాగప్ప S/o హనుమంతు 3)దౌలమ్మ W/o మారెప్ప 4)వడ్డకనమయ్యగారి మౌలాలి S/o వడ్డకనమయ్యగారి కరె తిమ్మయ్య 5)రాముడు S/o హనుమంతు 6)బజారి S/o కాసిమయ్య 7)రాముడు S/o హనుమంతు 8)బత్తలయ్యవడ్డ కాసిమయ్యగళ్ల S/o హనుమంతు 9)నర్సింహులు S/o తొరై తిమ్మయ్య 10)బోయ నర్సింహులు S/o బత్తలయ్య 11)వడ్డ కనిమయ్యగళ్ల వీరేష్ S/o బత్తలయ్య 12)మొండిముక్కు బట్టలయ్య S/o తిమ్మయ్య 13)బి.రామకృష్ణ S/o వి.కె. బత్తలయ్య 14)వి.దుర్గప్ప S/o వి.లక్ష్మ న్న 15) బత్తలయ్య S/o లక్ష్మ న్న 16)సంద్యగళ్ల శివమ్మ W/o సంద్యగళ్ల రమేష్ **అనుభవదారులు:-** 1)నాగప్ప S/o చిన్న కాశిమయ్య	-
4	382	1.40	మెట్ట	పట్టా	1)దేవరింటి గోవిందమ్మ W/o దేవరింటి భీమయ్య 2)చిన్న హనుమంతు S/o సవారి 3)గోవిందు S/o సవారి 4)మొండిముక్కు బట్టలయ్య S/o తిమ్మయ్య 5)గోవిందు S/o సవారి 6)నర్సప్ప S/o సవారి 7)బోయ వెంకటమ్మ W/o రామయ్య 8) రామయ్య S/o హనుమంతు 9)డి.దానమ్మ W/o భీమయ్య 10)డి.గోవిందమ్మ W/o నాగప్ప 11)పెద్ద హనుమంతు S/o సవారి **అనుభవదారులు:-** 1)దేవరింటి గోవిందు S/o సవారి 2)దేవరింటి రాములు S/o హనుమంతు 3)బత్తలయ్య S/o మొండి ముక్కు తిమ్మయ్య	-
5	470	0.95	మెట్ట	పట్టా	1)పొలంబాయి సవారి S/o భీమయ్య 2)పెద్ద నర్సింహులు S/o పెద్ద తిమ్మయ్య 3)పెద్ద తిమ్మప్ప S/o చిన్న తిమ్మయ్య 4)S.గంగమ్మ W/o పోలంబై సవారి 5)పొలంబాయి వీరన్న S/o నర్సప్ప 6)బోయ భీమన్న S/o బోయ నర్సన్న 7)పొలంబాయి నాగరాజు S/o నర్సప్ప 8)బాసు హనుమంతు S/o తిమ్మయ్య **అనుభవదారులు:-** 1)పెద్ద నర్సింహులు S/o చిన్న తిమ్మన్న 2)చిన్న నర్సింహులు S/o తిమ్మన్న 3)పెద్ద తిమ్మప్ప S/o తిమ్మప్ప 4)బాసు శాంతప్ప S/o చిన్న గుండయ్య	సైప్లైన్, బ్యాంక్
6	471	1.35	మెట్ట	పట్టా	1)రెడ్డిగాళ్ల నర్సింహులు S/o భీమయ్య 2)రెడ్డిగాళ్ల గోవిందమ్మ W/o నర్సప్ప 3)మల్లయ్య S/o నాగప్ప 4)రెడ్డిగాళ్ల గోవిందమ్మ W/o రెడ్డిగాళ్ల అయ్యప్ప 5)రెడ్డిగాళ్ల నర్సింహులు S/o తిమ్మప్ప 6)నాగరాజు S/o మల్లయ్య 7)రెడ్డిగాళ్ల తిమ్మప్ప S/o తిమ్మప్ప 8)ముక్కయ్యగాళ్ల భీమయ్య S/o పెద్ద తిమ్మప్ప **అనుభవదారులు:-** 1)రెడ్డిగాళ్ల నర్సింహులు S/o భీమయ్య 2)రెడ్డిగాళ్ల నర్సింహులు S/o తిమ్మప్ప	సైప్లైన్
7	472	1.25	మెట్ట	పట్టా	1)కుర్వ ఆంజనేయులు S/o బసప్ప 2)కుర్వ రూపేష్ S/o బసప్ప 3)కుర్వ మల్లేష్ S/o బసప్ప 4)కుర్వ నర్సింహులు S/o బసప్ప 5)కుర్వ బత్తలమ్మ W/o లేట్ కుర్వ బసప్ప **అనుభవదారులు:-** 1)కుర్వ నర్సింహులు S/o బసప్ప 2)కుర్వ మల్లేష్ S/o బసప్ప	-
8	473	0.16	మెట్ట	పట్టా	1)కుమ్మరి గోవిందమ్మ W/o కుమ్మరి తిమ్మప్ప 2)కుమ్మరి చిన్న కేశవ S/o కుమ్మరి భీమేష్ 3)తిమ్మప్ప S/o చిన్న తిమ్మప్ప 4)కుమ్మరి వెంకటేష్ S/o తిమ్మప్ప 5)కుమ్మరి భీమేష్ S/o పెద్ద నర్సింహులు 6)భీమేష్ S/o చిన్న తిమ్మన్న 7)కుమ్మరి పవన్ S/o కుమ్మరి భీమేష్ 8)పెద్ద నర్సింహులు S/o చిన్న తిమ్మన్న 9)కుమ్మరి రమేష్ S/o పెద్ద నర్సింహులు 10)కుమ్మరి పార్వతి W/o చిన్న నర్సింహులు **అనుభవదారులు:-** 1)కుమ్మరి గోవిందమ్మ W/o కుమ్మరి తిమ్మప్ప 2)కుమ్మరి చిన్నకేశవ S/o కుమ్మరి భీమేష్ 3)తిమ్మప్ప S/o చిన్న తిమ్మన్న 4)కుమ్మరి వెంకటేష్ S/o తిమ్మప్ప 5)కుమ్మరి భీమేష్ S/o పెద్ద నర్సింహులు 6) భీమేష్ S/o చిన్న తిమ్మన్న 7)కుమ్మరి పవన్ S/o కుమ్మరి భీమేష్ 8)పెద్ద నర్సింహులు S/o చిన్న తిమ్మన్న 9)కుమ్మరి రమేష్ S/o పెద్ద నర్సింహులు 10)కుమ్మరి పార్వతి W/o చిన్న నర్సింహులు **అనుభవదారులు:-** 1)కె.తిమ్మప్ప S/ తిమ్మయ్య 2)పెద్ద నర్సింహులు S/o తిమ్మయ్య 3)పార్వతమ్మ W/o నర్సింహులు 4) భీమేష్ S/o తిమ్మయ్య	-
9	474	0.23	మెట్ట	పట్టా	1)కుమ్మరి గోవిందమ్మ W/o కుమ్మరి తిమ్మప్ప 2)కుమ్మరి చిన్నకేశవ S/o కుమ్మరి భీమేష్ 3)తిమ్మప్ప S/o చిన్న తిమ్మన్న 4)కుమ్మరి వెంకటేష్ S/o తిమ్మప్ప 5)కుమ్మరి భీమేష్ S/o పెద్ద నర్సింహులు 6) భీమేష్ S/o చిన్న తిమ్మన్న 7)కుమ్మరి పవన్ S/o కుమ్మరి భీమేష్ 8)పెద్ద నర్సింహులు S/o చిన్న తిమ్మన్న 9)కుమ్మరి రమేష్ S/o పెద్ద నర్సింహులు 10)కుమ్మరి పార్వతి W/o చిన్న నర్సింహులు **అనుభవదారులు:-** 1)కె.తిమ్మప్ప S/ తిమ్మయ్య 2)పెద్ద నర్సింహులు S/o తిమ్మయ్య 3)పార్వతమ్మ W/o నర్సింహులు 4) భీమేష్ S/o తిమ్మయ్య	-
10	475	1.17	మెట్ట	పట్టా	1)కుమ్మరి గోవిందమ్మ W/o కుమ్మరి తిమ్మప్ప 2)కుమ్మరి చిన్నకేశవ S/o కుమ్మరి భీమేష్ 3)తిమ్మన్న S/o చిన్న తిమ్మన్న 4)కుమ్మరి వెంకటేష్ S/o తిమ్మప్ప 5)కుమ్మరి భీమేష్ S/o పెద్ద నర్సింహులు 6) భీమేష్ S/o చిన్న తిమ్మన్న 7)కుమ్మరి పవన్ S/o కుమ్మరి భీమేష్ 8)పెద్ద నర్సింహులు S/o చిన్న తిమ్మన్న 9)కుమ్మరి రమేష్ S/o పెద్ద నర్సింహులు 10)కుమ్మరి పార్వతి W/o చిన్న నర్సింహులు **అనుభవదారులు:-** 1)కె.తిమ్మప్ప S/ తిమ్మయ్య 2)పెద్ద నర్సింహులు S/o తిమ్మయ్య 3)పార్వతమ్మ W/o నర్సింహులు 4) భీమేష్ S/o తిమ్మయ్య	-
11	480	0.77	మెట్ట	పట్టా	1)కుమ్మరి గోవిందమ్మ W/o కుమ్మరి తిమ్మప్ప 2)కుమ్మరి చెన్నకేశవ S/o కుమ్మరి భీమేష్ 3)తిమ్మప్ప S/o చిన్న తిమ్మన్న 4)కుమ్మరి వెంకటేష్ S/o తిమ్మప్ప 5)కుమ్మరి భీమేష్ S/o పెద్ద నర్సింహులు 6) భీమేష్ S/o చిన్న తిమ్మన్న 7)కుమ్మరి పవన్ S/o కుమ్మరి భీమేష్ 8)పెద్ద నర్సింహులు S/o చిన్న తిమ్మన్న 9)కుమ్మరి రమేష్ S/o పెద్ద నర్సింహులు 10)కుమ్మరి పార్వతి W/o చిన్న నర్సింహులు **అనుభవదారులు:-** 1)కె.తిమ్మప్ప S/ తిమ్మయ్య 2)పెద్ద నర్సింహులు S/o తిమ్మయ్య 3)పార్వతమ్మ W/o నర్సింహులు 4) భీమేష్ S/o తిమ్మయ్య	-
12	481	0.20	మెట్ట	పట్టా	1)కుమ్మరి గోవిందమ్మ W/o కుమ్మరి తిమ్మప్ప 2)కుమ్మరి చెన్నకేశవ S/o కుమ్మరి భీమేష్ 3)తిమ్మప్ప S/o చిన్న తిమ్మన్న 4)కుమ్మరి వెంకటేష్ S/o తిమ్మప్ప 5)కుమ్మరి భీమేష్ S/o పెద్ద నర్సింహులు 6) భీమేష్ S/o చిన్న తిమ్మన్న 7)కుమ్మరి పవన్ S/o కుమ్మరి భీమేష్ 8)పెద్ద నర్సింహులు S/o చిన్న తిమ్మన్న 9)కుమ్మరి రమేష్ S/o పెద్ద నర్సింహులు 10)కుమ్మరి పార్వతి W/o చిన్న నర్సింహులు **అనుభవదారులు: -** 1)కె.తిమ్మప్ప S/ తిమ్మయ్య 2)పెద్ద నర్సింహులు S/o తిమ్మయ్య 3)పార్వతమ్మ W/o నర్సింహులు 4) భీమేష్ S/o తిమ్మయ్య	-
13	485	2.15	మెట్ట	పట్టా	1)కుమ్మరి గోవిందమ్మ W/o కుమ్మరి తిమ్మప్ప 2)కుమ్మరి చెన్నకేశవ S/o కుమ్మరి భీమేష్ 3)తిమ్మప్ప S/o చిన్న తిమ్మన్న 4)కుమ్మరి వెంకటేష్ S/o తిమ్మప్ప 5)కుమ్మరి భీమేష్ S/o పెద్ద నర్సింహులు 6) భీమేష్ S/o చిన్న తిమ్మన్న 7)కుమ్మరి పవన్ S/o కుమ్మరి భీమేష్ 8)పెద్ద నర్సింహులు S/o చిన్న తిమ్మన్న 9)కుమ్మరి రమేష్ S/o పెద్ద నర్సింహులు 10)కుమ్మరి పార్వతి W/o చిన్న నర్సింహులు 11)కుమ్మరి ఉరుకుంద S/o పెద్ద నర్సింహులు 12)కుమ్మరి మహేశ్వరి S/o కుమ్మరి భీమేష్ **అనుభవదారులు: -** 1)కె.తిమ్మప్ప S/ తిమ్మయ్య 2)పెద్ద నర్సింహులు S/o తిమ్మయ్య 3)పార్వతమ్మ W/o నర్సింహులు 4) భీమేష్ S/o తిమ్మయ్య	-
14	486	0.48	మెట్ట	పట్టా	1)కుమ్మరి గోవిందమ్మ W/o కుమ్మరి తిమ్మప్ప 2)కుమ్మరి చెన్నకేశవ S/o కుమ్మరి భీమేష్ 3)తిమ్మప్ప S/o చిన్న తిమ్మన్న 4)కుమ్మరి వెంకటేష్ S/o తిమ్మప్ప 5)కుమ్మరి భీమేష్ S/o పెద్ద నర్సింహులు 6) భీమేష్ S/o చిన్న తిమ్మన్న 7)కుమ్మరి పవన్ S/o కుమ్మరి భీమేష్ 8)పెద్ద నర్సింహులు S/o చిన్న తిమ్మన్న 9)కుమ్మరి రమేష్ S/o పెద్ద నర్సింహులు 10)కుమ్మరి పార్వతి W/o చిన్న నర్సింహులు **అనుభవదారులు: -** 1)కె.తిమ్మప్ప S/ తిమ్మయ్య 2)పెద్ద నర్సింహులు S/o తిమ్మయ్య 3)పార్వతమ్మ W/o నర్సింహులు 4) భీమేష్ S/o తిమ్మయ్య	-

విస్తీర్ణం : 19.15

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

ఇట్టి భూసేకరణ వలన ఎవ్వరు నిర్వాసితులు కాలేదు మరియు జీవనోపాధి కోల్పోలేదు. కావున పునరావాసం మరియు పునరూపాధి కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్టేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, గద్వాల గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

నం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), జవహరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, గద్వాల	నం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జోగులాంబ గద్వాల జిల్లా	నం/- కలెక్టర్ జోగులాంబ గద్వాల జిల్లా

DIPR RO NO.1136/LA/PP/Advt/Pub/2026-27

17మంది క్రీడాకారులకు 'అర్జున' ప్రదానం

- ఎంపికైన ప్రముఖుల్లో చెస్ క్రీడాకారిణి దివ్యదేశ్‌ముఖ్ , తేజస్విన్ శంకర్, గాయత్రీ గోపీచంద్ తదితరులు
- రాష్ట్రపతి భవన్‌లో 36 నిమిషాలకు పైగా జరిగిన అవార్డుల ప్రదాన కార్యక్రమం





న్యూఢిల్లీ : 'ఖేల్ రత్న'ను ఈ ఏడాది ఎంపిక చేయనప్పటికీ, డెకాథ్లెట్ తేజస్వినీ శంకర్‌తో పాటు గ్రాండ్ మాస్టర్లు దివ్య దేశ్‌ముఖ్, విదిత్ గుజరాతీ తదితర స్టార్ 'అర్జున విజేతలు' హాజరు నడుమ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ఇక్కడ జరిగిన ఒక కార్యక్రమంలో జాతీయ క్రీడల పురస్కారాలను ప్రదానం చేశారు. 36 నిమిషాలకు పైగా జరిగిన ఈ కార్యక్రమానికి యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా, క్రీడల కార్యదర్శి హరిరంజన్ రావు తదితరులు ఉన్నారు. గతేడాది చివరిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అరుణ్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ఎంపిక కమిటీ చేసిన సిఫార్సులను అపూర్వమైన రీతిలో పున: పరిశీలించిన అనంతరం, మొత్తం 17మంది అర్జున అవార్డు గ్రహీతలను ఎంపిక చేశారు. దేశంలోని ఖేల్‌రత్న లేని చివరి సందర్భం 2014లో చోటుచేసుకుంది. ప్రపంచ కప్ విజేత చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్, తేజస్విన్ శంకర్, మహిళల డబుల్స్ బ్యాడ్‌మింటన్ క్రీడాకారిణులు గాయత్రీ గోపీచంద్, త్రీసా జాలీలతో సహా 17మంది క్రీడాకారులు అర్జున అ

ఆన్‌లైన్ మోసాలపై ఆగ్నేయాసియా నేతల ఆందోళన



మనీలా: ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల ముప్పుపై ఆగ్నేయాసియా దేశాల నాయకులు మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేయనున్నారు. ఈ అంశంపై అమెరికా, చైనా సహా ఇతర ఆసియా, పాశ్చాత్య దేశాల ప్రతినిధులతో కలిసి చర్చించనున్నారు. శక్రవారం అసోసియేట్ ప్రెస్‌కు అందిన సమావేశ ముసాయిదా ప్రకారం, ఈ ఈనెల 17వ తేదీ, మంగళ వారం జరిగే ఆగ్నేయాసియా దేశాల సంఘం (ఏషియాన్) శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన చర్చనీయాంశంగా చేరింది. ఈ సమావేశానికి వివిధ దేశాల నాయకులు హాజరుకానున్నారు. ఆసియా, పాశ్చాత్య దేశాల ప్రతినిధులతో కలిసి విస్తృత స్థాయిలో జరిగే ఈ సమావేశంలో ఆన్లైన్ మోసాల నియంత్రణకు అంతర్జాతీయ సహకారంపై చర్చించనున్నారు. 'ఏషియాన్' ప్రస్తుతం 11 దేశాలతో కూడిన ప్రాంతీయ కూటమి. ఈ కూటమికి ఫిలిప్పీన్స్ ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తోంది. పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలు ఉన్న కొన్ని ప్రాంతాల్లో నేర ముఠాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ తమ అక్రమ కార్యకలాపాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నాయి. 'ఈస్ట్ ఏషియా సమ్మిట్' పేరుతో జరిగే ఈ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనే నాయకులు ఆన్‌లైన్ మోసాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా స్కామ్ కేంద్రాల ద్వారా జరిగే మోసాలు, వాటితో సంబంధం ఉన్న మానవ అక్రమ రవాణా వంటి నేరాలను అరికట్టాల్సిన అవసరాన్ని ఈ సమావేశంలో వారు పేర్కొంటారు.

ఆన్‌లైన్ మోసాల ద్వారా ఆసియా నుంచి అమెరికా వరకు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు కోట్లాది డాలర్లను కోల్పోతున్నారు. నేరగాళ్లు డిజిటల్ టెక్నాలజీ, ఆన్లైన్ చెల్లింపు వేదికలు, ఆధునిక ఆర్థిక వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారు. ఫిలిప్పీన్స్, కంబోడియా వంటి దేశాల్లో నడుస్తున్న స్కామ్ కేంద్రాలకు ఉద్యోగాల పేరుతో యువతను ఆకర్షించి తీసుకెళ్తున్నారు. అక్కడికి వెళ్లిన తర్వాత వారిని బలవంతంగా ఆన్‌లైన్ మోసాలు చేయిస్తున్నారు. తప్పించుకోవడానికి ప్రయత్నించినా, ఆదేశాలను ధిక్కరించినా బెదిరింపులు, చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఐక్యరాజ్య సమితికి చెందిన డ్రగ్స్ అండ్ క్రైమ్ కార్యాలయం (యుఎన్ఒడిసి) జులై మాసంలో విడుదల చేసిన నివేదిక ప్రకారం, ఆగ్నేయాసియాలోని నేర ముఠాలు సాంకేతిక పరిజ్ఞానం, అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల సాయంతో ఇతర ప్రాంతాలకు కూడా తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. 2025లో ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా మోసాల వల్ల సుమారు 88.3 బిలియన్ డాలర్ల నుంచి 114.1 బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా. అంటే భారత కరెన్సీలో సుమారు రూ.7.4 లక్షల కోట్ల నుంచి రూ.9.6 లక్షల కోట్ల వరకు నష్టం జరిగింది. నేరగాళ్లు అక్రమంగా సంపాదించిన డబ్బును అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవస్థల ద్వారా చట్టబద్ధమైన డబ్బులా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. బాధితులను మోసం చేయడానికి కృత్రిమ మేధస్సు (ఎఐ)ను కూడా ఉపయోగిస్తున్నారు. నేర ముఠాలు మాల్వేర్, జనరేటివ్ ఎఐ, డీప్‌ఫేక్ వంటి సాంకేతికతలను ఉపయోగించి లైంగిక బెదిరింపులు, వేధింపులకు పాల్పడుతున్నాయి. ఎఐ సాంకేతికతను ఉపయోగించి ఒక వ్యక్తి ముఖం, గొంతు లేదా వీడియోను మరో వ్యక్తిలా నమ్మించే విధంగా కృత్రిమంగా సృష్టించడాన్ని 'డీప్‌ఫేక్'గా పేర్కొంటారు. వీటిని ఉపయోగించి వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేయడం, తప్పుడు వీడియోలతో బెదిరించడం వంటి నేరాలు జరుగుతున్నాయి. మానవ అక్రమ రవాణాకు గురైన బాధితులను లైంగిక దోపిడీతో పాటు ఇంటి పనులు, బలవంతపు యాచకత్వం, ఇతర వెట్టిచాకిరీ పనుల్లోకి కూడా నెట్టివేస్తున్నారని ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొంది. ఇలావుంటే, ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలంటే కేవలం నేరగాళ్లను అరెస్టు చేయడం సరిపోదని వివిధ దేశాల నాయకులు అభిప్రాయపడనున్నారు. పేదరికం, సామాజిక భద్రత లేకపోవడం, పాత చట్టాలు, ప్రభుత్వ-ప్రైవేటు సంస్థల మధ్య సమన్వయ లోపం, అవినీతి, ఉపాధి అవకాశాల కొరత వంటి సమస్యలను కూడా పరిష్కరించాలని సూచించనున్నారు. అంతర్జాతీయ స్థాయిలో సమాచారాన్ని పంచుకోవడం, పోలీసు వ్యవస్థల మధ్య సమన్వయం పెంచడం, స్కామ్ కేంద్రాలను గుర్తించి మూసివేయడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అదే సమయంలో ఆన్‌లైన్ మోసాల నియంత్రణ పేరుతో ప్రభుత్వాలు తీసుకునే చర్యలు అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉండాలని, మానవ హక్కులను కాపాడాలని కూడా నాయకులు స్పష్టం చేయనున్నారు.

ట్రంప్ హయాంలో రికార్డు బహిష్కరణలు

ఏడాదిలో 4.83 లక్షల మంది డిపోర్ట్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై కఠిన చర్యలు ఆచరిస్తుండటం రాజకీయంగా చర్చకు దారితీసింది. గత 23 ఏళ్లలో జరగని స్థాయిలో బహిష్కరణలకు ట్రంప్ సర్కారు తెర తీసింది. కేవలం ఏడాది కాలంలో 4.83 లక్షల మందిని డిపోర్ట్ చేసింది. ఈ మేరకు వివరాలను హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం వెల్లడించింది. సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మొత్తం 4,83,200 మందిని అమెరికా నుంచి పంపివేసినట్లు పేర్కొంది. 2014లో బరాక్ ఒబామా హయాంలో సుమారు 4,05,090 మంది డిపోర్ట్ అయినట్లు గణాంకాలు తెలిపాయి. జో బైడెన్ పాలన చివరి సంవత్సరం (2024)లో నమోదైన 2,71,480 డిపోర్టేషన్లతో పోలిస్తే తాజా డిపోర్టేషన్ 78 శాతం పెరిగింది. 1954లో అధ్యక్షుడు డ్వైట్ డి. ఐజెన్‌హోవర్ సమయంలో సుమారు 11 లక్షల మందిని బహిష్కరించినట్లు చరిత్ర చెబుతోంది. ఆ తర్వాత ఇప్పుడు భారీ సంఖ్యలో డిపోర్టేషన్లు నమోదయ్యాయి. ట్రంప్ నాయకత్వం అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. దేశం నుంచి బహిష్కరించిన వారిలో కొద్ది మందే నేర చరితులు ఉన్నట్లు విమర్శకులు వెల్లడించారు. ఏటా 10 లక్షల మందిని బహిష్కరించాలనే లక్ష్యంతో ట్రంప్ యంత్రాంగం ముందుకెళుతున్న క్రమంలో డిపోర్టేషన్ చర్యలు ముమ్మరమయ్యాయి. ఇందుకు ప్రజా నిరసన వ్యక్తమవుతోంది. వలసదారుల అరెస్టులు, డిపోర్టేషన్ చర్యలు వ్యవసాయ, ఫ్యాక్టరీ కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా రాజకీయ ప్రభావం చూపినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ అంశం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసినట్లు రాజకీయ పరిశీలకులు అన్నారు.

కాంగ్రెస్‌లో డెమోక్రాట్లు.. తొలి ప్రాధాన్యం దేశీయ సమస్యలే!

అమెరికా మాజీ దౌత్యాధికారి నిషా బిస్వాల్



వాషింగ్టన్: అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఘన విజయం సాధించిన డెమోక్రాట్లు కాంగ్రెస్‌లో దేశీయ సమస్యలకే ప్రాధాన్యం ఇచ్చే అవకాశముందని, ముఖ్యంగా నిత్యావసరాల ధరలు, ప్రభుత్వ జవాబుదారీతనంపై దృష్టి సారిస్తారని అమెరికా మాజీ దౌత్యాధికారి నిషా బిస్వాల్ తెలిపారు. అంతర్జాతీయ అంశాల్లో ఇరాన్, ఉక్రెయిన్‌యుద్ధాలు, చైనాతో అమెరికా పోటీ ప్రధానంగా నిలుస్తాయని ఆమె చెప్పారు. ఒబామా ప్రభుత్వ హయాంలో విదేశాంగ శాఖలో పనిచేసిన బిస్వాల్ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అభిప్రాయాలు వెల్లడించారు. మధ్యంతర ఎన్నికల్లో సెనేట్, ప్రతినిధుల సభ రెండింటినీ డెమోక్రాట్లు కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విజయంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై వారు జవాబుదారీతనం కోరే అవకాశం ఉందన్నారు. అమెరికా రాజకీయ వ్యవస్థలో నైతిక ప్రమాణాలు, ప్రజాస్వామ్య విలువలను పునరుద్ధరించడంపై డెమోక్రాట్లు దృష్టి పెడతారని బిస్వాల్ చెప్పారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో డెమోక్రాట్లకు సానుకూల దృక్పథం ఉందని, అయితే ట్రంప్ ప్రభుత్వం ఈ సంబంధాలను సమర్థంగా నిర్వహించలేదని వ్యాఖ్యానించారు. గత రెండు దశాబ్దాలుగా ఇరు దేశాలు నిర్మించుకున్న పరస్పర విశ్వాసం కొంత దెబ్బతిన్నదన్నారు. అమెరికాలో భారతీయ సంతతి వారు స్థానిక, రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లోకి రావడం స్వాగతించదగిన పరిణామమని పేర్కొన్నారు.

పరిమితం కావొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఆ స్థాయిలో ప్రాతినిధ్యం లభించడం లేదని సప్తగిరి శంకర్ తెలిపారు. 1955 నాటి బాండుంగ్ సదస్సు నుండి అలీనోద్యమం, బ్రిక్స్, జీ77 వరకు దక్షిణదక్షిణ సహకారం ఎల్లప్పుడూ సంఘీభావం, సార్వభౌమాధికారం, సమానత్వం, పరస్పర గౌరవం అనే పునాదులపై నడిచిందన్నారు. కేవలం దౌత్యపరమైన ప్రకటనలకే పరిమితం కాకుండా.. సామూహిక రాజకీయ సంకల్పం, సంస్థాగత సామర్థ్యం, ఆర్థిక బలంతో ప్రపంచ పాలనపై గ్లోబల్ సౌత్ గళాన్ని బలమైన ప్రభావంగా మార్చగలమా అనేది నేటి ప్రధాన ప్రశ్నగా ఉందన్నారు. భౌగోళిక రాజకీయ పోటీల కంటే శాంతి, సుస్థిరత, మానవ గౌరవానికి ప్రాధాన్యతనిచ్చే కొత్త ప్రపంచ క్రమం కోసం ఆచరణాత్మక పరిష్కారాలు, సంస్థాగత సంస్కరణలు అవసరమని ఆయన స్పష్టం చేశారు.

రాజధానుల చర్చల నుండి నగరాల భాగస్వామ్యం వైపు అడుగులు: అనీస్ బస్వేదన్

దశాబ్దాలుగా సాగుతున్న దక్షిణదక్షిణ సహకారం కేవలం దేశాల రాజధానుల్లో జరిగే చర్చలకే పరిమితమైందని, సామాన్య పౌరులపై దాని ప్రభావం అంతంతమాత్రంగానే ఉందని అనీస్ బస్వేదన్ విశ్లేషించారు. గత మూడు దశాబ్దాల్లో అభివృద్ధి చెందిన దేశాలకు, మన దేశాలకు మధ్య అంతరం కొంత తగ్గినా, దేశాల అంతర్గత అసమానతలు మాత్రం పెరిగాయన్నారు. అసమానతల మధ్య ఐక్యత సాధ్యం కాదని, కేవలం ప్రయోజనాల కోసం కాకుండా ఉమ్మడి సూత్రాలు, న్యాయం కోసం దేశాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. 2050 నాటికి ప్రపంచ పట్టణ జనాభా పెరుగుదల ఆసియా, ఆఫ్రికాలోనే అత్యధికంగా ఉంటుందని, అందువల్ల హైదరాబాద్, జకార్తా, లాగోస్, సావో పాలో వంటి నగరాల మధ్య రవాణా, గృహనిర్మాణం, పాఠశాలలు, వ్యర్థాల నిర్వహణ రంగాల్లో శాశ్వత సహకార నెట్వర్క్‌ను నిర్మించాలని సూచించారు. ఒప్పందాలు లేకుండానే బొగోటా నగరం నుండి స్ఫూర్తి పొంది జకార్తాలో బస్సే వ్యవస్థను విజయవంతం చేయడాన్ని ఆయన ఉదాహరణగా చూపారు.

సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూ స్థానిక ప్రజలకు ఫలాలు అందించాలి: నూరుల్ ఇజ్జా

భారత్ సమ్మిట్ విస్తరణ, అలీనోద్యమ సహా వ్యవస్థాపక దేశంగా భారత్ వారసత్వం గర్వకారణమని నూరుల్ ఇజ్జా కొనియాడారు. గ్లోబల్ సౌత్ దేశాలు తమ ఆలోచనల్లోని వలసవాద భావజాలాన్ని వీడి, విదేశీ పెట్టుబడులు ఆగిపోతాయనే భయం లేకుండా స్థానిక అభివృద్ధికి అనుగుణంగా ఆత్మవిశ్వాసంతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరపాలని సూచించారు. ఏకపక్ష వాణిజ్య నిబంధనలు, ఆంక్షలు దేశాల సార్వభౌమాధికారాన్ని దెబ్బతీస్తాయన్నారు. మలేషియాబ్రెజిల్ మధ్య సెమీకండక్టర్లు, వ్యవసాయం, మేధోసంస్థల ఒప్పందాల ఫలాలు సుంగై పెటాని, జాంబి వంటి క్షేత్ర స్థాయి గ్రామాలకు అందినప్పుడే సహకారానికి సార్థకత ఉంటుందన్నారు. స్థానిక ప్రజల రోజువారీ అవసరాలను తీర్చడంలో ప్రభుత్వాలు విఫలమైతే ప్రజా మద్దతు కోల్పోవడంతో పాటు, తీవ్రవాద రాజకీయాలకు అవకాశం ఇచ్చినట్లవుతుందని హెచ్చరించారు.

పాశ్చాత్య ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా నిర్మాణాత్మక మార్పులు అవసరం: జోష్ ఒసిహ్

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన అంతర్జాతీయ ఏకాభిప్రాయం నేడు బలహీనపడిందని, గత ఏడు దశాబ్దాల ప్రగతిని వెనక్కి నెట్టేలా అమెరికా సుంకాలు, ఆర్థిక నిబంధనలను ఆయుధాలుగా వాడుతోందని జోష్ ఒసిహ్ ఆందోళన వ్యక్తం చేశారు. మారుతున్న ఈ ప్రపంచ క్రమం గ్లోబల్ సౌత్ దేశాలకు పెను సవాలుగా మారిందన్నారు. పాశ్చాత్య ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు తీసుకురావడానికి 2008 నుండి 'బ్రిక్స్' వేదికగా బలమైన ప్రయత్నాలు జరుగుతున్నాయని, అంతర్జాతీయ పాలన తీరుతెన్నులను మార్చే దిశగా గ్లోబల్ సౌత్ ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు.

అంతరాయం

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించడంలో 130,000 మందికి పైగా సమస్యలు ఎదుర్కొన్నారు. అయితే, ఆ తర్వాత ఫిర్యాదుల సంఖ్య తగ్గింది. మొదట సేవలు పునరుద్ధరించామని మైక్రోసాఫ్ట్ ప్రకటించినప్పటికీ, పరిస్థితి పూర్తిగా అదుపులోకి రాలేదని ఆ సంస్థ తదుపరి ప్రకటనలు సూచించాయి. అమలు చేసిన మార్పులు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదని సంస్థ అంగీకరించింది. తాజా సమాచారం ప్రకారం, సేవల్లో క్రమంగా స్థిరత్వం, సామర్థ్యం మెరుగుపడుతున్నాయని తెలిపింది. అమెరికాకు చెందిన వర్క్‌హౌస్ గ్రూప్ సంస్థ సాంకేతిక అంతరాయం కారణంగా త్రైమాసిక ఆర్థిక ఫలితాలపై నిర్వహించాల్సిన సమావేశాన్ని వాయిదా వేసింది. ఆస్ట్రేలియా హోంఅఫైర్స్ మంత్రి టోనీ బర్క్ మాట్లాడుతూ, ఈ అంతరాయం 2024లో జరిగిన 'క్రౌడ్‌స్ట్రయిక్' ఘటనను పోలి ఉందని మైక్రోసాఫ్ట్ అభిప్రాయపడినట్లు తెలిపారు. ఇది సైబర్ దాడి కాకుండా, సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్‌లో తలెత్తిన సమస్య అయి ఉండవచ్చని పేర్కొన్నారు. 2024 జులైలో 'క్రౌడ్‌స్ట్రయిక్' సంస్థ విడుదల చేసిన లోపభూయిష్ట అప్‌డేట్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా విమానాలు, ఆసుపత్రులు, బ్యాంకులు, రిటైల్ వ్యాపారాలు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే. హాంకాంగ్‌లోని అల్యూమినియం వ్యాపారవేత్త డానీ లౌ అసోసియేట్ ప్రెస్‌తో మాట్లాడుతూ, అమెరికా వినియోగదారుల నుంచి తమ అవుట్‌లుక్ ఖాతాలకు సమాచారం అందడం లేదని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే ఉత్పత్తి షెడ్యూల్‌పై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హాంకాంగ్‌లోని కొన్ని బ్యాంకుల కార్యకలాపాలు కూడా ప్రభావితమయ్యాయి. సింగపూర్ ప్రభుత్వ సాంకేతిక సంస్థ ప్రభుత్వ ఇ-మెయిల్ సేవలు నిలిచిపోయాయని, సమస్య పరిష్కారానికి మైక్రోసాఫ్ట్‌తో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపింది. ఫిలిప్పీన్స్ సుప్రీంకోర్టు కూడా కొన్ని కార్యకలాపాలు, ఇ-మెయిల్ స్పందనలు ప్రభావితమైనట్లు వెల్లడించింది. జపాన్ ప్రభుత్వ ఐటి వ్యవస్థపై కూడా ఈ అంతరాయం ప్రభావం చూపిందని ఆ దేశ ఉప ప్రధాన క్యాబినెట్ కార్యదర్శి మసనావో ఓజాకి తెలిపారు. ప్రత్యామ్నాయ సమాచార మార్పిడి మార్గాలుగా టెలిఫోన్ సేవలను సిద్ధం చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇదిలా ఉండగా, ఓపెన్ఎఐ, యాంథ్రోపిక్ సంస్థలు కూడా మైక్రోసాఫ్ట్ 365 సేవలకు అనుసంధానంలో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలు ఒకదానిపై మరొకటి ఎంతగా ఆధారపడి ఉన్నాయో ఈ అంతరాయం మరోసారి స్పష్టం చేసింది.

ప్రధాని కుర్చీ దిగాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

సమాధానమిచ్చారు. బిజెపి నేతలు పార్లమెంటులోనే చర్చ జరగొచ్చని చెబుతున్నప్పుడు...బయట బహిరంగ చర్చకు ఎందుకు పట్టుబడుతున్నారని ప్రశ్నించగా... సభలో తనను మాట్లాడనివ్వడం లేదని, చివరికి మైక్ కూడా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. 'వ్యవసాయ చట్టాలు, ఓట్ల చోరీ, ఎస్ఐఆర్, చైనా, జనరల్ నరవణె పుస్తకం, ఎప్‌స్టీన్ అంశాలపై నన్ను మాట్లాడనివ్వలేదు. నాకు ముఖాముఖి చర్చ కావాలి. సుదీర్ఘ ప్రసంగాలతో కూడిన చర్చ వద్దు' అని రాహుల్ పేర్కొన్నారు. 'నరేంద్ర మోదీ నాపై ఆరోపణలు చేయాలి. నేను ఆయనపై ఆరోపణలు చేస్తాను. ఆయన రావాలి. మధ్యలో ఒక టేబుల్ ఉంటుంది. ఒక వైపు నరేంద్ర మోదీ, మరోవైపు నేను కూర్చుంటాం' అని వివరించారు. 'నాతో ముఖాముఖి చర్చ జరిగితే ఆ తర్వాత మోదీ ప్రధానిగా ఉండరని హామీ ఇస్తున్నా' అని రాహుల్ వ్యాఖ్యానించారు.

టెలీప్రాంప్టర్‌పై మోదీకి చురకలు

మీడియా సంస్థలు నిర్వహించిన దీపావళి వేడుకల్లో మోదీ పాల్గొన్న వీడియోను ఎక్స్ (ట్విటర్)లో పోస్టు చేసిన రాహుల్... టెలీప్రాంప్టర్ వినియోగంపై విమర్శలు గుప్పించారు. 'మోదీజీ.. మీకు అనుకూలంగా ఉండే మీడియా నిర్వహించిన దీపావళి వేడుకల్లో కూడా టెలీప్రాంప్టరా? ప్రజలు మీవారే... వేదిక మీది... వాతావరణం మీకు అనుకూలమే...అయినా స్క్రిప్ట్ అవసరమైందా? ఒత్తిడి మీపై ప్రభావం చూపినట్లుంది. సరే.. నాతో చర్చకు వచ్చేటప్పుడు టెలీప్రాంప్టర్ తెచ్చుకోండి. మీకు నచ్చిన న్యాయనిర్ణేతను కూడా కూర్చోబెట్టుకోండి. ఒక్కసారి చర్చకు వస్తే చాలు. అసలు దేశద్రోహి ఎవరో దేశం తెలుసుకోవాలనుకుంటోంది' అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం తనపై నిఘా పెట్టిందని రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఫోన్‌ను ట్యాప్ చేశారని వ్యాఖ్యానించారు. ఈ విషయం మోదీకి కూడా తెలుసని పేర్కొంటూ 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. ప్రధాన మంత్రి ముఖాముఖి చర్చకు అంగీకరించిన రోజున విదేశీ శక్తుల నియంత్రణలో ఎవరున్నారు? దేశద్రోహులు ఎవరు? వారు ఎంతకాలంగా దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు? అనే విషయాలు అందరికీ తెలుస్తాయని రాహుల్ వ్యాఖ్యానించారు.

రాహుల్ సవాల్‌ను తోసిపుచ్చిన బిజెపి

మోదీతో బహిరంగ చర్చకు రాహుల్ ఇటీవల అనేక మార్లు సవాళ్లు విసిరారు. ప్రధానిని 'దేశద్రోహి'గా నిరూపించడానికి తనకు కేవలం ఐదు నిమిషాల సమయం చాలని గతంలో వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ సవాల్‌ను బీజేపీ నేతలు తోసిపుచ్చుతున్నారు. పార్లమెంటులో చర్చలకు దూరంగా ఉంటూ... బయట చర్చకు సవాళ్లు విసురుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రధాని చర్చకు వేదికను ఎంచుకోవాలని రాహుల్ కోరుతున్నారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. అలాంటి చర్చకు పార్లమెంటే వేదికగా ఉందని స్పష్టం చేశారు. లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్ మరింత బాధ్యతాయుతంగా, గంభీరంగా వ్యవహరించాలని సూచించారు.

నేడు గిగ్ వర్కర్లతో రాహుల్ గాంధీ ర్యాలీ

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్: గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల హక్కులు, సామాజిక భద్రత, సంక్షేమం కోసం నేడు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టిజిపిడబ్ల్యుయు) ఆధ్వర్యంలో శిల్పకళా వేదిక నుంచి హెచ్ఐసిసి వరకు జరిగే ఈ ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వేలాది మంది గిగ్ కార్మికులతో కలిసి పాల్గొననున్నారు. గిగ్ కార్మికుల సంక్షేమానికి రాహుల్ గాంధీ నిరంతరం మద్దతు ఇస్తున్నారని యూనియన్ అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ తెలిపారు. రాష్ట్రంలో గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, ప్రమాద బీమా, సంక్షేమం కల్పించేందుకు చొరవ చూపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. రవాణా, డెలివరీ, డిజిటల్ ప్లాట్‌ఫామ్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల ఐక్యతకు ఈ ర్యాలీ ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ ఉద్యమంలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ పిలుపునిచ్చింది.

అర్థరహితం

(మొదటి పేజీ తరువాయి)

బోధి పెవిలియన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎఐసిసి విదేశీ వ్యవహారాల విభాగం చైర్‌పర్సన్, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీ ధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, మహ్మద్ అజారుద్దీన్‌తో కలిసి సిఎం మాట్లాడారు.

2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని సాంకేతిక నైపుణ్యం, వాతావరణం, పని సంస్కృతిని చూసి ప్రపంచస్థాయి పెట్టుబడి సంస్థలు ఇక్కడికి వచ్చేలా చేయడమే లక్ష్యమని, అందుకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు. ఇందులో భాగంగా బెంగళూరు, చెన్నై, ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమాలు నిర్వహించామని, త్వరలో ముంబై, అహ్మదాబాద్‌లోనూ నిర్వహిస్తామన్నారు. హైదరాబాద్‌లతో జరిగే భారత్ సమ్మిట్‌కు 70 దేశాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులను ఆహ్వానించామన్నారు.

ఏ నిర్ణయాన్నైనా గుడ్డిగా వ్యతిరేకిస్తున్న బిజెపి, బిఆర్ఎస్

భారత్ వ్యతిరేక సమ్మిట్ వల్ల ప్రయోజనం లేదని, ప్రభుత్వ సొమ్ము వృథా అవుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపిస్తున్నారని, వారికి ఎందుకు అభ్యంతరమో అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాప్రయోజనం కలిగించే ఏ నిర్ణయాన్ని తీసుకున్నా బిజెపి, బిఆర్ఎస్ గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు.

రాష్ట్రాన్ని, హైదరాబాద్‌ను స్వయంగా చూపించి, ప్రభుత్వ విధానాలను వివరించడం, చర్చల ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే సమ్మిట్ ఉద్దేశమని వివరించారు. హైదరాబాద్ నుంచి తిరిగి వెళ్లే ప్రతినిధులు తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, పెట్టుబడులను తీసుకొచ్చేందుకు యువతకు ఉద్యోగాలు కల్పించడంలో సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణ మార్పులు, మౌలిక వసతులు, పెట్టుబడులు, మానవ వనరులపై రెండు రోజుల పాటు జరిగే సదస్సులో చేసే తీర్మానాలను తెలంగాణలో అమలు చేస్తామన్నారు. భారత్ సమ్మిట్‌లో భాగంగా గిగ్ వర్కర్ల పాలసీని ఎఐసిసి అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ శని వారం ఆవిష్కరించనున్నారని సిఎం తెలిపారు. రాహుల్‌గాంధీ వస్తే బిజెపి నాయకులు నల్ల జెండాలు చూపిస్తామంటున్నారని, అలాంటి వాటికి భయపడేదే లేదని సిఎం స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి కావాలంటే ఉప ముఖ్యమంత్రి ద్వారా ఆహ్వానిస్తామని, ఏ చర్చలోనైనా పాల్గొనవచ్చని సిఎం సూచించారు.ప్రధానమంత్రి ఏఐ సమ్మిట్,బ్రిక్స్ సమ్మిట్ నిర్వహిస్తే, విదేశీ నేతలను ఆహ్వానిస్తే సరైనదేనని, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా క్యాబినెట్ హోదా ఉన్న రాహుల్ గాంధీ వస్తే మాత్రం వ్యతిరేకిస్తారా? అని సిఎం ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను తెలంగాణ పరిగణనలోకి తీసుకోవడం లేదని, కిషన్ రెడ్డి గుజరాత్‌కు సేవ చేస్తున్నారని విమర్శించారు. మెట్రో రైలు, రీజినల్ రింగ్ రోడ్డు, మూసీ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడానికి కిషన్ రెడ్డి ప్రయత్నించలేదన్నారు. బిజెపి ప్రభుత్వానికి ప్రతినిధి మాత్రమేనని, భారతీయుల ఆత్మకు ప్రతినిధి కాంగ్రెస్ అని అన్నారు. బిజెపిని వ్యతిరేకించడం భారతదేశాన్ని వ్యతిరేకించడం కాదని, అదొక రాజకీయ పార్టీ మాత్ర మేనన్నారు.

మరికొన్ని రోజుల్లో ముగియనున్న ఫోన్ ట్యాపింగ్ కేసు..

వెలుగులోకి ఆశ్చర్యకరమైన అంశాలు..

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ మరికొన్ని రోజుల్లో ముగుస్తుందని, ఆశ్చర్యకరమైన అంశాలు బయటపడతాయని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.భారత్ సమ్మిట్‌క

కివీస్‌తో వన్డే.. భారత్ ఘోరపరాజయం



భారత్‌తో జరిగిన నాలుగో వన్డేలో.. న్యూజిలాండ్ జట్టు 244 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. దీంతో అయిదు వన్డేల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 2–1తో నిలిచింది. కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ నాలుగో వన్డేలో షాకిచ్చాడు. తొలి ఓవర్‌లోనే అతను ముగ్గురు బ్యాటర్లను డకౌట్ చేసి ఇండియా ఆశల్ని దెబ్బతీశాడు. సూపర్ బౌలింగ్‌తో ఆకట్టుకున్న హెన్రీ.. ఈ మ్యాచ్‌లో ఆరు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 333 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కివీస్ బ్యాటర్ యంగ్ అత్యధికంగా 125 రన్స్ చేసి ఔటయ్యాడు. అయితే ఛేజింగ్‌లో భారత్ చితికిల పడింది. హెన్రీ తన ఫస్ట్ ఓవర్లోనే రోహిత్, కోహ్లీ, అయ్యర్లను డకౌట్ చేశాడు. ఇక ఆ తర్వాత ఇండియా కోలుకోలేకపోయింది. ఇషాన్ కిషన్ అత్యధికంగా 27 రన్స్ చేశాడు. అక్షర్ 21, నమన్ 21 రన్స్ చేసినా.. ఇండియా క్రమంగా వికెట్లను కోల్పోయింది. భారీ లక్ష్య ఛేదనలో వెనుకబడ్డ భారత్.. 26.4 ఓవర్లలో 89 రన్స్‌కే ఆలౌటైంది. భారీ తేడాతో భారత్ ఓడడం చాన్నాళ్ల తర్వాత చోటుచేసుకున్నది. వన్డే మ్యాచ్‌ల్లో చివరి సారి 2000 అక్టోబర్‌లో శ్రీలంక చేతిలో ఇండియా 245 రన్స్ తేడాతో ఓటమి చవిచూసింది. 26 ఏళ్ల తర్వాత మళ్లీ ఇవాళ భారీ తేడాతో ఓడింది. శుక్రవారం మౌంట్ మాంగనూయి వేదికగా జరిగిన నాలుగో వన్డేలో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 244 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. మ్యాట్ హెన్రీ(6/27) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఈమ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 333 పరుగులు చేసింది. విల్ యంగ్(108 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్స్‌లతో 125) విధ్వంసకర శతకంతో చెలరేగగా.. టీమ్ సీఫెర్ట్(48 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 58) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఫిన్ అలెన్(30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41) పర్వాలేదనిపించాడు. భారత బౌలర్లలో ఆకిబ్ నబీ(2/59), గుర్నూర్ బ్రార్(2/69), అక్షర్ పటేల్(2/39) రెండేసి వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, నమన్ ధీర్ చెరో వికెట్ పడగొట్టారు. కుల్‌దీప్ యాదవ్ (0/73) ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. మిడిల్ ఓవర్లలో కట్టడిగా బౌలింగ్ చేస్తాడనుకున్న కుల్దీప్ యాదవ్ పేలవ బౌలింగ్‌తో జట్టుకు తీవ్ర నష్టం చేశాడు. అనంతరం భారత్ 26.4 ఓవర్లలో 89 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఇషాన్ కిషన్(53బంతుల్లో 4 ఫోర్లతో 27), నమన్ ధీర్(24 బంతుల్లో 2 సిక్సతో 21), అక్షర్ పటేల్ (36 బంతుల్లో 3 ఫోర్లతో 21) డబుల్ డిజిట్ స్కోర్ చేయగా.. మిగతా బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కేఉ పరిమితమయ్యారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(0)తో సహా విరాట్ కోహ్లీ(0), రోహిత్ శర్మ డకౌటయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీకి తోడుగా మాథ్యూ ఫిషర్ (3/31) మూడు వికెట్లు తీయగా.. కైల్ జెమీసన్ ఒక వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఓడిన భారత్ ఈ సిరీస్‌లో 2–1తో ఆధిక్యంలోనే నిలిచింది. ఆదివారం జరిగే ఆఖరి వన్డే సిరీస్ డిసైడర్ గా మారింది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సిరీస్ దక్కనుండగా..ఓడితే సమం కానుంది. న్యూజిలాండ్ బ్యాటర్లు అలవోకగా ఆడిన వికెట్‌పై భారత బ్యాటర్లు తడబడటం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. భారత పేసర్ల వైఫల్యం న్యూజిలాండ్‌కు కలిసొచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తొలి 10 ఓవర్లలో భారత బౌలర్లు మెరుగ్గా బౌలింగ్ చేయాల్సిందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. వన్డే క్రికెట్ చరిత్రలోనే భారత్‌కు ఇది రెండో అతిపెద్ద పరాజయం కావడం గమనార్హం.

అతడి వల్లే ఓటమి : శ్రేయస్ అయ్యర్



మ్యాట్ హెన్రీ అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతోనే చిత్తుగా ఓడామని టీమిండియా తాత్కలిక వన్డే కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. ఈ ఓటమిని జీర్ణించుకోవడం చాలా కష్టమని చెప్పిన అయ్యర్.. తొలి ఇన్నింగ్స్‌కు రెండో ఇన్నింగ్స్‌కు పిచ్‌లో చాలా తేడా ఉందని చెప్పాడు. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా శుక్రవారం మౌంట్ మాంగనూయి వేదికగా జరిగిన నాలుగో వన్డేలో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 244 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. మ్యాట్ హెన్రీ(6/27) నిప్పులు చెరగడంతో 334 పరుగుల భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్ 89 పరుగులకు కుప్పకూలింది. 'ఈ ఓటమిని జీర్ణించుకోవడం చాలా కష్టం. పిచ్ విషయంలో తొలి ఇన్నింగ్స్.. రెండో ఇన్నింగ్స్ మధ్య చాలా తేడా ఉంది. అయితే మ్యాట్ హెన్రీ అద్భుతమైన బౌలింగ్‌తో మా పతనాన్ని శాసించాడు. తొలి బంతి నుంచే అతను సరైన ప్రదేశాల్లో బౌలింగ్ చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బ్యాటర్లు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. మా బౌలింగ్ వ్యూహాలను సమర్థవంతంగా తిప్పికొట్టారు. వారు 330 పరుగులు చేయడంతో ఇది బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్ అని మేం భావించాం. సునాయసంగా ఈ లక్ష్యాన్ని ఛేధిస్తామని అనుకున్నాం. కానీ రెండో ఇన్నింగ్స్‌లో బంతి ఇన్ స్వింగ్, ఔట్ స్వింగ్ కావడంతో షాట్ సెలెక్షన్ కష్టమైంది. మా బ్యాటర్లు ఎవరూ నిర్లక్ష్యంగా ఆడలేదు. అద్భుతమైన బంతులకు వెనుదిరిగారు. ఈ ఓటమిని మర్చిపోవడం చాలా ముఖ్యం. అయితే బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో ఎక్కడ తప్పు జరిగిందో విశ్లేషించుకోవాలి. కానీ అదే సమయంలో మేం ఇప్పటికే రెండు మ్యాచ్‌లు గెలిచామనే విషయాన్ని గుర్తు చేసుకోవాలి. ఆ విజయాల నుంచి స్ఫూర్తి పొందుతూ.. తదుపరి మ్యాచ్‌కు సరికొత్త ఆలోచనలతో.. ఫ్రెష్ మైండ్‌తో బరిలోకి దిగేలా చూసుకుంటాం.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. ఆదివారం జరిగే ఆఖరి వన్డే సిరీస్ డిసైడర్‌గా మారింది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సిరీస్ దక్కనుండగా.. ఓడితే సమం కానుంది.

సైన్స్

ద్రవ్యరాశి లేని ఫోటాన్లు


ఫోటాన్లు అంటే కేవలం వెలుగు కణాలు మాత్రమే కావు, అవి మనం చూస్తున్న భౌతిక లోకాన్ని నిర్మించే ప్రాథమిక దూతలు. ఫోటాన్ అనేది ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ కిరణాలలోని అతి చిన్న క్వాంటమ్ పరిమాణం. దీనికి విశ్రాంతి ద్రవ్యరాశి లేదుగానీ, శక్తి, గతి ఉంటాయి. అందువల్ల అది ఉపరితలాన్ని తాకినప్పుడు ప్రభావం చూపగలదు. అదే సమయంలో అంతరిక్షంలో తరంగంలా వ్యాపించగలదు. ఫోటాన్ స్వభావంలో అత్యంత విశేషమైన అంశం తరంగ–కణ ద్వంద్వ స్వభావం. అంటే ఇది ఒకే సమయంలో కణంగానూ, తరంగంగానూ ప్రవర్తించడం. కొన్ని ప్రయోగాల్లో వెలుగు తరంగాల్లా ప్రవర్తించి అంతరాయ నమూనాలు సృష్టిస్తుంది. మరికొన్ని సందర్భాల్లో అది విడివిడిగా కణాల్లా ఢీకొంటుంది. ఇది సాధారణ తార్కిక దృక్పథానికి విరుద్ధంగా అనిపించినప్పటికీ, క్వాంటమ్ భౌతిక శాస్త్రం ప్రకారం ఈరెండు ప్రవర్తనలు పరస్పర విరుద్ధాలు కావు. అవి ఒకే వాస్తవానికి భిన్న అవతరణలు. ప్రసిద్ధ డబుల్‌స్లిట్ ప్రయోగం ఈ ద్వంద్వ స్వభావాన్ని స్పష్టంగా చూపించింది. ఫోటాన్లు శక్తి మాత్రమే కాదు, సమాచారాన్ని కూడా మోస్తాయి. నక్షత్రాల గర్భంలో జరిగే అణు సంయోగ చర్యల నుంచి వెలువడే ఫోటాన్లు లక్షల సంవత్సరాల తర్వాత మన కళ్లకు చేరి నక్షత్ర కాంతిగా కనిపిస్తాయి. మన కంటిలోని రేటినాలో ఫోటాన్లు రసాయనిక మార్పులు కలిగించి నాడీ సంకేతాలుగా మారుతాయి. విశ్వంలోని సమాచార మార్పిడి వ్యవస్థలో వెలుగు కీలక పాత్ర పోషిస్తుంది. దూర గెలాక్సీల గురించి మనకు తెలిసిన సమాచారం అంతా ఫోటాన్ల ద్వారానే చేరింది. ఒక రకంగా, వాస్తవం మన దైనందిన అనుభవాలకు సరిపడే సాదాసీదా రూపంలో ఉండదు. అది పొరలుగా, సూక్ష్మంగా, గణిత నియమాలకు లోబడిన విధంగా ఉంటుంది. శాస్త్రం ఈమర్మాన్ని తొలగించడం కాదు. దాన్ని సహనంతో అర్థం చేసుకోవడం. వెలుగు నిశ్శబ్దంగా ప్రపంచాన్ని ఎలా మార్చుతుందో, అలాగే ఫోటాన్ల అవగాహన మన విజ్ఞానాన్ని మారుస్తోంది.

భూభ్రమణ శక్తితో విద్యుత్తు!



శాస్త్ర విజ్ఞానం కొత్తపుంతలు తొక్కుతున్నది. మనిషి అవసరాలు పెరుగుతున్నకొద్దీ, కొత్త కొత్త అన్వేషణలు కూడా పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ దేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో విద్యుత్తు ఒకటి. బొగ్గు నుంచి...నీటి నుంచి...గాలినుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న మనిషి, నిరంతరం జరిగే భూభ్రమణంపై దృష్టి మళ్లించాడు' అంటూ తెగ ప్రచారమవుతున్న వార్తల్లో నిజానిజాలు తేల్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చాలా సందర్భాల్లో మాదిరిగానే, ఇక్కడ కూడా ఒకశాతం వాస్తవానికి, 99 శాతం అభూత కల్పనలను, ఊహాగానాలను జోడించి ప్రచారం చేస్తున్నారు. ఫిజికల్ రివ్యూ జర్నల్‌లో క్రిస్టోఫర్ చిబా, కెవిన్ పి. హాండ్ పరిశోధనా వ్యాసాన్ని అనుసరించి భూమి తన అక్షంపై తిరుగుతున్నప్పుడు, భూమి యొక్క చుంబక క్షేత్రం (మ్యాగ్నటిక్ ఫీల్డ్) తో పరస్పర చర్యలో ఒక ప్రత్యేక ఆకారంలో నిర్మించిన పరికరం సూక్ష్మ స్థాయిలో 'డిసి' వోల్టేజ్ ఉత్పత్తి అవుతున్నది. ఈ వార్త నిజమే. అయితే, ఇది ఒక ప్రూఫ్‌ఆఫ్‌కన్సెప్ట్ మాత్రమే. సాధారణ విద్యుత్ ఉత్పత్తి యంత్రం కాదు. కొలిచిన వోల్టేజ్ పరిమాణం చాలా చిన్నదిదశల మైక్రోవోల్ట్స్ స్థాయిలోనే ఉంది. ఈ స్థాయి విద్యుత్ సాధారణ ఎలక్ట్రానిక్ పరికరాలను నడిపేందుకు సరిపోదు. ఇది ఉచిత శక్తి లేదా విద్యుత్ ఉత్పాదక కేంద్రం కాదు. ఇది ఒక భౌతిక సూత్రాన్ని పరీక్షించే ప్రయోగం. సాధారణంగా, ఒక కండక్టర్ భూమి చుంబక క్షేత్రంలో కదిలితే ఫారడే నియమం ప్రకారం విద్యుత్ ఉత్పత్తి కావచ్చు. అయితే భూమి మొత్తం ఒకే ఫ్రేమ్‌లో తిరుగుతున్నందున, లోపలి ఎలక్ట్రాన్లు తక్షణమే పునర్వ్యవస్థీకరించి ఆ వోల్టేజ్‌ను రద్దు చేస్తాయి. ఇది ఇరవయ్యో శతాబ్దం నుంచి తెలిసిన సూత్రం. పరికరాన్ని తలక్రిందుగా తిప్పినప్పుడు పోలారిటీ మారడం గమనించారు. ఇది కొలత యాదృచ్ఛిక శబ్దం కాదని సూచించే అంశంగా పేర్కొన్నారు. అయితే శాస్త్రసంఘం మొత్తం దీనిని తక్షణమే అంగీకరించలేదు. మరిన్ని స్వతంత్ర పునరావృత ప్రయోగాలు, సిద్ధాంతాత్మక విశ్లేషణలు అవసరం. కొన్ని విమర్శలు కూడా వెలువడ్డాయి. అందువల్ల ఇది పూర్తిగా స్థిరపడిన సాంకేతిక పరిష్కారం కాదు... ఒక ఆసక్తికరమైన ఫౌండేషనల్ ఫిజిక్స్ పరిశీలన మాత్రమే.

ఏలియన్ సంకేతాలు.. ఊహాగానాలు..



గ్రహాంతరవాసులు లేదా ఏలియన్స్‌పై కథలు కొత్తకావు. సోషల్ మీడియా పుణ్యాన ఊహాగానాలు కూడా సైన్స్ పరిశోధనల పేరుతో వైరల్ అవుతున్నాయి. ఎలాంటి ఆధారం లేని కల్పనకు, సైన్స్ పదాలను, ప్రత్యేకించి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' లేదా ఎలాన్ మస్క్ కు చెందిన 'స్పేస్ ఎక్స్' పేర్లను వాడుతూ, నిజమనే భ్రమలు కలిగిస్తున్నారు. ఏలియన్స్ భూమికి సంకేతాలు పంపినట్టు జరుగుతున్న ప్రచారం కూడా ఇలాంటిదే. ప్రాక్సిమా సెంటౌరీ నుంచి ఏలియన్స్ పంపిన సంకేతాన్ని అమెరికన్ శాస్త్రవేత్తలు గుర్తించినట్టు వచ్చిన వార్తలకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. వైరల్‌గా మారాలన్న ఉద్దేశంతో పెట్టిన ఊహాజనిత కథనంగానే దీనిని చూడాలి. శాస్త్రవిజ్ఞాన ప్రపంచంలో ఏదైనా అసాధారణ ప్రకటన నిజమని అంగీకరించడానికి కఠిన ప్రమాణాలు అవసరం. ముఖ్యంగా అంతరిక్ష జీవుల సంకేతం వంటి ప్రకటనకు 'పీర్‌రివ్యూడ్ జర్నల్' ప్రచురణ, పలు స్వతంత్ర పరిశోధనా బృందాల ధృవీకరణ, పునరావృత పరిశీలనలు తప్పనిసరి. ఈ నేపథ్యంలో 2019లో ఆస్ట్రేలియాలోని పార్కర్స్ రేడియో టెలిస్కోప్ గుర్తించిన ఒక సంకేతం కొంతకాలం ఆసక్తి రేపింది. ఆ సంకేతానికి బిఎల్‌సి1 అనే పేరు పెట్టారు. ఇది నారోబ్యాండ్ రేడియో తరంగంగా కనిపించింది. సహజ ఖగోళ ప్రక్రియలు ఇలాంటి సంకేతాలను సాధారణంగా ఉత్పత్తి చేయవని భావించడం వల్ల మొదట్లో దీనిపై ఊహాగానాలు పెరిగాయి. ఈ పరిశీలనల్లో గ్రహాంతర మేధస్సు ఉనికిని పరిశోధించే సంస్థ 'ఎస్ఇటిఐ' (సేటి) కూడా ఈ సంకేతాన్ని డీకోడ్ చేయడంలో భాగస్వామ్యమైంది. అయితే తరువాత జరిగిన విశ్లేషణలు ఈ సంకేతం నిరంతరంగా పునరావృతం కాలేదని స్పష్టం చేశాయి.

సంక్షేమ బోర్డును కాపాడుకుందాం

ఎఐటియుసి ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల ధర్నాలు



కుత్బుల్లాపూర్...

ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ : భవన నిర్మాణ కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్మిక శాఖ భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నిర్మాణ కార్మికుల ప్రతిరోజూ పనుల కోసం చేరే అడ్డాల వద్ద కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, కార్మికుల సంక్షేమానికి సంబంధించిన వ్యవహారాల్లో దళారీ వ్యవస్థను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు హరినాథ్‌రావు, కార్యదర్శి పరమేష్, ముసలయ్య, సామేల్, యాదగిరి, రాములు, బాలాజీ, మల్లేష్, యాదగిరి పాల్గొన్నారు.

కోదాడ: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డులో అవినీతికి అడ్డువేసి, నిజమైన కార్మికులకు సంక్షేమ ఫలాలు అందించాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ లతీఫ్, భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారుడి శ్రీనివాసరెడ్డి, జెట్టి ప్రసాద్, ప్రాంతీయ అధ్యక్షులు పాలోజు విద్యాచారి, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు ఉపేంద్రచారి, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్ జానిపాషా, పొంగు సైదులు, నాగరాజు, అర్జున్, పి.కొండలు, మోసిన్, గౌరినాయుడు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఎఐటియుసి అనుబంధ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మందశంకర్, వెలుగు శ్రావణ్‌కుమార్, తండ శ్రీనాథ్, ఎస్కే జానీ, కొమ్ము యాకయ్య, కూరాకుల పాల్, జలగం ప్రవీణ్ ఆబోతు అశోక్, నాగరాజు, జనగ నాగేష్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ : రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లాకేంద్రంలోని కార్మిక శాఖ కార్యాలయ సిబ్బందికి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాంగట్ల వెంకటస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దొక్కా లక్ష్మయ్య, నాయకులు జెట్టి, బాలస్వామి, ఈర్ల భూపేష్, గొర్ల సత్యం, ఈర్ల హుస్సేన్, శ్రీనివాస్‌రెడ్డి, కల్పన, మల్లేష్, ఆర్.రవి పాల్గొన్నారు.

నిజామాబాద్ అర్బన్ : బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో లేబర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి, డిమాండ్లతో కూడిన వినతిపత్రం డిసిఎల్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య, నాయకులు దుబాస్ రాములు, ఫెరోజ్, కె.రాజన్న, డి.శంకర్, తోటపల్లి శ్రీనివాస్, నల్ల గంగాదర్, కొట్టె ప్రసాద్, నీలి శంకర్, గంగాధర్, ఎల్లయ్య, సున్నం భరత్, బుడాల శివరాజ్, సోమ వీరేశం, రాధా, గోదావరి, హనుమవ్వ, నాగవ్వ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా లేబర్ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ (ఎఐటియుసి)జిల్లా ప్రధానకార్యదర్శి పిట్టల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు గండె కొమురయ్య, నాయకులు రేగుల కుమార్, బత్తుల శ్రీనివాస్, ఐలవేణి రాజ్‌కుమార్, రెడ్డి మొండయ్య, వి.రాజు, జి.రాజయ్య, ఎం.శ్రీనివాస్, ఏ.శశి కుమార్, అరవింద్, సాగర్, తిరుపతి, రణధీర్, కే.సంపత్ మహేష్, రాజు, రఘు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్ : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌కు వినతిపత్రం అందజేశారు ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్షుడు రామిల్ల రాంబాబు, కార్యదర్శి ఏశమేని గణేష్, ఖాదర్ మొహియుద్దీన్, సుతారి రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెన్న మహేష్, ప్రధాన కార్యదర్శి ఎండీ ముక్రం, ఖాతా వినయ్, మామిడి రాజన్న, ఎండీ ఉస్మాన్, మాడిశెట్టి కిరణ్‌కుమార్, అందె వంశీ, ఎండి సమీర్, బిజనపెల్లి మనోహర్, గాజులవర్తి రమేష్, మరంపల్లి రాజశేఖర్, గని, ఖాతా యాది, దేవేందర్, మజీద్, అంకంరావు పాల్గొన్నారు.

నర్సంపేట : భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వై.గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం గోవర్ధన్, జిల్లా అధ్యక్షులు ఎండి యాకుబ్, నాయకులు ఉప్పల రవి, సంద్రకుమార్, సమ్మమ్మ, పోచమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

గజ్వేల్ : ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపు మేరకు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శివలింగ కృష్ణ ఆధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్మికులు ధర్నా నిర్వహించి ఎఎల్ఒ, ఎసిఎల్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చీర్ల కనకయ్య, నాయకులు కొండకింది పోచయ్య, జాలగామ నర్సింలు, స్వామీ, జంగిటి మల్లేశం, పేట బాబు, మొట్ట శీను, మల్లేశం, భిక్షపతి, వెంకటేష్ పాల్గొన్నారు.

భూపాలపల్లి : భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు సిద్ధం రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి నతీష్, హౌటుపల్లి జ్యోతిబాబు, దాసరి సుధీర్, మహమ్మద్ వలి, కనుకుంట్ల ఓదెలు, ఇప్పకాయల మోహన్, సత్యం, చిలకని రాజయ్య పాల్గొన్నారు.

ఖమ్మం : భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మటూరి రామకృష్ణ, గాదె లక్ష్మి నారాయణ, నాయకులు గొడ్డు గొర్ల శ్రీను, ఎస్‌కె చానా, వీరభద్రం, శోభన్‌బాబు, సైదులు, శ్రీను, నాగేశ్వరరావు, రవి పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల : రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాజుల పోశెట్టి, దప్పు స్వామి, కొత్తపల్లి రవిచారి, బొల్లె బాబు, రాజన్న, దుర్గయ్య, శ్రీనివాస్, మల్లేశం, పోరపు శ్రీనివాస్, దప్పు శ్రీనివాస్, కుమ్మరి చిన్న కొమురయ్య, రాజు, నరేశ్, లచ్చయ్య పాల్గొన్నారు.

సిద్దిపేట సిద్దిపేటలో అసిస్టెంట్ కార్మిక అధికారికి ఎఐటియుసి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, అందే అశోక్, జిల్లా అధ్యక్షుడు బెక్కంటి సంపత్, నాయకులు బియ్యబాలరాజు, వలబోజు నరసింహాచారి, గోమవరపు నర్సయ్య, నర్సిరెడ్డి మల్లేశం, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి టౌన్ : కలెక్టర్ ఆఫీస్ వద్ద భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. లేబర్ ఆఫీసర్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి మోష, సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, నాయకులు శ్రీరామ్, గోపాలకృష్ణ, రమేష్, హుస్సేన్, పరుశరాముడు, లక్ష్మన్న, కుమ్మరి శివుడు, వడ్డే భీమన్న, శ్రీనివాసులు, రాముడు పాల్గొన్నారు.


కోదాడ...


గజ్వేల్...


జగిత్యాల...


సిరిసిల్ల...


మహబూబాబాద్...




నాగర్‌కర్నూల్...


వనపర్తి...


కరీంనగర్...



భూపాల్‌పల్లి...


ఖమ్మం...


నర్సంపేట...


నిజామాబాద్...





అర్హులందరికీ చేయూత పెన్షన్లు అందేలా కృషి

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ప్రజాపక్షం/బొమ్మలరామారం: అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాల ద్వారా పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు అండగా నిలుస్తున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని ఓం శివ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని 442 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని ఈ ప్రజా ప్రభుత్వం రాగానే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిం చేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మం జూరయ్యేలా తన పంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంతో నూతనంగా 442 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు కావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఒ నాగిరెడ్డి, ఎంపీడీవో శ్యామల, ఎమ్మార్వో రాధా, సింగల్ విండో చైర్మన్ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు యంజాల కళ, కవిత వెంకటేష్ గౌడ్, పుష్పా రెడ్డి, సంగీత పాల్గొన్నారు.

వేగంగా చెరువు కట్ట నిర్మాణ పనులు

నాణ్యతతో పూర్తి చేయాలి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: చెరువు కట్ట నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. శుక్రవారం మిర్యాలగూడ పట్ట ణంలోని హౌసింగ్ బోర్డు ప్రాంతంలో ఉన్న చిన్న చెరువుపై చేపట్టిన చెరువు కట్ట నిర్మాణ పనులను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని, సాంకేతిక అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరంగా, ఉపయోగకరంగా ఉండేలా చెరువు కట్ట సుందరీకరణ, నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. చెరువు పూర్తిస్థాయి అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలను వెంటనే తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, నిధులు వృథా కాకుండా పక్కా ప్రణాళికతో పనులు సాగేలా పర్యవేక్షించాలని అన్నారు. వర్షాకాలంలో వరద నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా పటిష్టమైన రీతిలో కట్ట నిర్మాణం ఉండాలని కోరారు. స్థానిక నివాసితుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళపై దాడి, లైంగిక వేధింపుల కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు

ప్రజాపక్షం/మునగాల: మహిళపై దాడి, లైంగిక వేధింపుల కేసులో ఓ వ్యక్తికి రెండేళ్ల జైలుశిక్ష, వేయి రూపాయల జరిమానాను కోదాడ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ విధించినట్లు మునగాల ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు. మునగాల పోలీస్ స్టేషన్‌లో 27/2020లో సిసి నెంబర్ 318/2020 కేసులో శుక్రవారం తీర్పును వెలువరించారు. మం డల పరిదిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన బొల్లం సింహాద్రి అప్పటిలో కేసు నమోదైనప్పటికీ ఐపిసి సెక్షన్లు 354, 354/ఎ, 323 కింద కేసు నమోదైంది. కేసు విచారణ అనంతరం నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, వేయి రూపాయల జరిమాన విధించినట్లు ఎస్ఐ తెలిపారు. వేయి రూపా యలు కట్టని యేడల మరో 15రోజుల పాటు సాధారణ జైలుశిక్ష అనుభ వించాలని న్యాయస్థానం తెలిపింది. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

తీన్మార్ మల్లన్న వాహనాన్ని ఢీకొట్టిన లారీ

ప్రమాదానికి గురైన భార్యాభర్తలు

భార్య చందన మృతి: భర్త సాయినాథ్ పరిస్థితి విషమం

తృటిలోప్రమాదంనుండి తప్పించుకున్న ఎమ్మెల్సీ మల్లన్న

ప్రజాపక్షం/యాదాద్రి భువనగిరి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన పాద యాత్రలో శుక్రవారం ఘోర అపశృతి చోటుచేసుకుంది. యాదాద్రిభువన గిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం గ్రామం వద్ద మల్లన్న పాద యాత్ర కొనసాగుతుండగా తీన్మార్ మల్లన్న వాహనాన్ని వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీఢీకొట్టగా రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమా దంలో కారులో ప్రయాణిస్తున్న వివాహిత చందన చికిత్స పొందుతూ మృతి చెందగా భర్త మేడబోయిన సాయినాథ్ పరిస్థితి విషమం ఉందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో మరో నలుగురికి గాయాలుకాగా తీన్మార్ మల్లన్న కారులో లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మెరకు చౌటుప్పల్ మండలం జై కేసారానికి చెందిన లారీ (టీఎస్ 30 టి 7596) అతివేగంగా వెనుక నుంచి వచ్చి మల్లన్న కాన్వాయ్‌లోని ఫార్చునర్ కారు (టీఎస్ 30 ఎల్ 444)ను బలంగా ఢీకొట్టింది. ఈ ధాటికి ఫార్చునర్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో కారు (టీఎస్ 04 8919) ను ఢీకొట్టడంతో రెండు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ప్రమాదంలో ఎదురుగా వస్తున్న కారులో ప్రయాణిస్తున్న తిరుమలగిరికి చెందిన మేడబో యిన సాయినాథ్, ఆయన భార్య చందన (23), వారి రెండేళ్ల కుమారు డితో పాటు డ్రైవర్ సురేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్, ఇతర వాహనాల ద్వారా నార్కెట్‌పల్లి కామినేని ఆ సుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చందన మృతి చెందగా, సాయి నాథ్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మరోవైపు, నుజ్జను జ్జయిన మల్లన్న ఫార్చునర్ కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు కూడా గాయా లయ్యాయి. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణా లపై ఆరా తీస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

నిష్పక్షపాతంగా భూ సర్వే

ప్రజాపక్షం/త్రిపురారం: గ్రామాల్లో నిర్వహించే భూ సర్వేను నిష్పక్షపా తంగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు.మండలం లోని నర్లకంటివారిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న భూ సర్వేను శుక్ర వారం ఆయన ఆకస్మికంగా విచ్చేసి పరిశీలించారు. సర్వేయర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ సర్వేలో ఎలాంటి అకవతవకలకు చోటు ఇవ్వకూడదని అధికారులకు సూచించారు.ఈకార్యక్రమంలో తహసీ ల్దార్ ప్రమీల, సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు ఉన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

పార్టీలకతీతంగా పేదవారికే ఇందిరమ్మ ఇండ్లు



ప్రజాపక్షం/నల్లగొండ : పేద ప్రజల సంక్షే మమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్న దని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలి పారు. శుక్రవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెన్‌లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్ష న్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మంత్రి మాట్లా డుతూ ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయం నుండే పేద ప్రజల కోసం పనిచే యడం జరుగుతున్నదని, ప్రజా ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం ఉచిత బస్సు, సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత చరిత్రలో నిలిచి పోతుందన్నారు. పట్టణంలోని పేదవారికి దేవర కొండ రోడ్‌లో మామిల్లగూడెం వద్ద ఇందిరమ్మ టవర్స్ నిర్మించి 480 ఇండ్లు కట్టించి ఇస్తున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా పేదవారికే ఇంది రమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతున్నదని, ఇల్లు లేని వారందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి నెల 1,97,262 మందికి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతున్నదని, కొత్తగా 27,255 మందికి పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, నల్ల గొండ నియోజకవర్గంలో 4,259 కొత్త పెన్షన్లు వచ్చాయని తెలిపారు.పెన్షన్ కోసం 5 కేటగిరీ లలో కొత్త దరఖాస్తులు రాగా, క్షేత్రస్థాయిలో వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన 27,255 మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరి గిందని, నెలకు రూ. 2016 చొప్పున పెన్షన్ దారుల అకౌంట్‌లో పెన్షన్ డబ్బులు వేయ డం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి మాట్లా డారు.డిప్యూటీ మేయ ర్ అమీర్ అలీ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆఫీజ్ ఖాన్,శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కార్పొరేటర్లు,సర్పంచులు,ఇతర ప్రజాప్రతిని ధులు,అధికారులు హాజరయ్యారు.

అణగారిన వర్గాల చరిత్రను వెలికితీయాలి



ప్రజాపక్షం/నల్లగొండ : చరిత్ర అంటే రాజులు,రాజ్యాలు, యుద్ధాలు, సామ్రాజ్యాల కథనాలు మాత్రమే కాదని,సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన అణగారిన వర్గాలు,రైతులు,కార్మికులు,మహిళలు,ఆదివాసీల జీవితాలు,పోరాటాలు కూడా చరిత్రలో భాగమేనని పలువురు వక్తలు పేర్కొన్నారు. విస్మరణకు గురైన ప్రజల చరిత్రను వెలికితీసి సమాజం ముందు ఉంచాల్సిన బాధ్యత చరిత్రకారులపై ఉందన్నారు. ప్రజాస్వా మ్యం, సామాజిక న్యాయం, సమానత్వం పునాదులపై నవభారత నిర్మాణా నికి చరిత్ర అధ్యయనం దోహదపడాలని అభిప్రాయపడ్డారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (ఎంజియు) ఆతిథ్యంలో 45వ దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ మహాసభలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు నవంబరు 13,14,15 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ మహాసభ లకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంజియు ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ప్రారంభోపన్యాసం చేశారు.దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన లఖ్‌నవూలోని బాబాసా హెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు ప్రొఫె సర్ విక్టర్‌బాబు అధ్యక్షోపన్యాసం చేశారు. బెంగళూరు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎస్.కె.మస్తాన్‌వలి కీలకోపన్యాసం చేస్తూ చరిత్ర రచనలో పాలక వర్గాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రజల పాత్రను విస్మరించకూడద న్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం,కులవివక్ష వ్యతిరేక ఉద్య మాలు,శ్రామిక వర్గాల ప్రతిఘటనలకు చరిత్రలో తగిన గుర్తింపు కల్పించా లని పేర్కొన్నారు.కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ హెరిటేజ్ అండ్ కల్చర్ శాఖ సంచాలకుడు ప్రొఫెసర్ కె. అర్జునరావు,కాంగ్రెస్ కార్యదర్శి ప్రొఫెసర్ సదాశివన్,ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫసర్ అంజిరెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణప్రియ,దక్షిణ భారత చరిత్ర కాంగ్రెస్ ఆఫీస్ బేరర్లు, జాయింట్ సెక్రటరీలు,ఈసీ సభ్యులు, విజయబాబు, డాక్టర్ పసన రామ కృష్ణ,ఆకుల రవి,డాక్టర్ షరీఫ్,డాక్టర్ శ్రీనివాస్,వివేక్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు,డైరెక్టర్లు,విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు,వివిధ రాష్ట్రాల పరిశోధకులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

పాత టెండర్లను రద్దు చేసి వెంటనే కొత్త టెండర్లు నిర్వహించాలి : ఎండి ఇమ్రాన్ డిమాండ్



ప్రజాపక్షం/భువనగిరి రూరల్: ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శాని టేషన్, సెక్యూరిటీ గార్డు, పేషంట్ కేర్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించి గత 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న పాత టెండ ర్లను రద్దు చేసి వెంటనే కొత్త టెండర్లు నిర్వహించాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని సూపరింటెండెంట్ లక్ష్మ ణ్ రావు గారికి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఇమ్రాన్ మాట్లాడుతూ ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి కొత్త టెండర్లు నిర్వహించాల్సి ఉండగా 4 సంవ త్సరాలు దాటినా పాత టెండర్లతోనే కొనసాగించడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి రోగులకు సేవలందించిన కార్మికులకు కనీస వేత నాలు, బీమా సౌకర్యాలు కల్పించకపోవడం విచారకరమన్నారు. పెరుగు తున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రతి నెల కనీస వేతనం రూ26 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలు సక్రమంగా అమలు చేయా లని, పండుగ, జాతీయ సెలవులతో పాటు అర్జిత సెలవులు కల్పించాలని, ప్రతి సంవత్సరం బోనస్ చెల్లించాలని, రెండు జతల యూనిఫాంలు అం దించి ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులు వాణి, కృష్ణ, నరసింహా, ఇస్తార మ్మ, లావణ్య, సోమ నరసయ్య, సులోచన, సుగుణ, కృష్ణవేణి, భారతమ్మ, విజయలక్ష్మి , లలిత, ఉమారాణి హేమలత, పద్మ, సురేఖ పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై జాతీయ స్థాయిలో సమరశంఖం



అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యదర్శి విజ్జూ కృష్ణన్

ప్రజాపక్షం/నల్లగొండ: దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ స్థాయిలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ప్రధాన కార్య దర్శి విజు కృష్ణన్ తెలిపారు.తెలంగాణలోని నల్లగొండలో నిర్వహించ నున్న అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభల్లో దేశ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం,రైతుల సమస్యలు,భవిష్యత్తులో సంస్థ చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై సమగ్రంగా చర్చించనున్నట్లు వెల్లడిం చారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 12 ఏళ్లుగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ద్రోహం చేసిందన్నారు.అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల సందర్భంగా శుక్రవారం నల్లగొండ నగరంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుద ర్శన్,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ లతో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జరిగే మహాస భలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వెయ్యి మందికి పైగా ఎన్నికైన ప్రతినిధులు,పరిశీలకులు,ఇతరులు కలిపి సుమారు రెండు వేల మంది హాజరవుతారని తెలిపారు.దేశవ్యాప్తంగా 1.58 కోట్ల మంది సభ్యులకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొంటారని చెప్పారు.దేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం, రైతుల కష్టాలు, ప్రభుత్వ విధానాలు, కరువు పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, భవి ష్యత్తులో చేపట్టాల్సిన పోరాటాలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించి భవి ష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. రైతు సంఘం రాబోయే కాలంలో అనుసరించాల్సిన విధానాలు, పోరాటాల దిశపై కీలక నిర్ణ యాలు తీసుకుంటామని పేర్కొన్నారు.



భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడండి

సిఎస్‌సి హెల్త్ టెస్టులు రద్దు చేయాలి : పల్లా దేవేందర్ రెడ్డి

ప్రజాపక్షం/నల్లగొండ: ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందని, సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని ఏఐటియుసి బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా డీసీఎల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతి థిగా హాజరైన దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయలను ఐటిసి సెంటర్ల నిర్మాణం కోసం,రక్త పరీక్షల కోసం సిఎస్‌సిహెల్త్ సెంటర్ వారికి ఖర్చు చేస్తు న్నారని అన్నారు.సహజ మరణం, ప్రమాద మరణాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పజెప్పి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని అన్నారు.జులై 2026 వరకు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ వారి అగ్రిమెంట్ అయిపోయిందని, డెత్ క్లెయిమ్‌లను లేబర్ డిపార్ట్‌మెంట్ వారు తీసుకోకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.నెలల తరబడి క్లెయిములు పెండింగ్‌లో పెడుతూ కార్మికులకు డబ్బులు మంజూరు చేయ కుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఈధర్నా కార్యక్రమంలో ఏఐటి యుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ కేవిస్ రెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటే శ్వర్లు,ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బరిగల వెంకటేష్,సహాయ కార్యదర్శి ఎండీ జానీ,జిల్లా నాయకులు బెల్లం శివయ్య,గుండె రవి,రేవల్లి యాదయ్య,నర సింహ, లక్ష్మీ నరసయ్య,బి.శ్రీను, ఏ.మల్లయ్య, నాగార్జున,జి.నరేందర్,లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గోదా యాదగిరి ఆశయాల సాధనకు కలిసి పోరాడుదాం


సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోదా శ్రీరాములు



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట: అమరజీవి కామ్రేడ్ గోదా యాదగిరి 27వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం రోజున యాదగిరిగుట్టలోని సిపిఐ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బబ్బూరి నాగయ్య అరుణ పతాకాన్ని ఆవి ష్కరించగా, మరో సీనియర్ నాయకులు కామ్రేడ్ పేరబోయిన పెంటయ్య గోదా యాదగిరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథి గోదా శ్రీరాములు పాల్గొని మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదల కోసం ప్రత్యేక పోరాటం చేసి, 350 మందికి 220 గజాల చొప్పున ఇండ్ల స్థలాలను ప్లాట్లుగా పంపిణీ చేశారు. పాత గుట్ట రోడ్డుకు 13 గుంటల చొప్పున భూమిని పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, పేరబోయిన మహేందర్, కొల్లూరి రాజయ్య, సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ బబ్బూరి శ్రీధర్, ఆరే పుష్ప, సంజీవ, గోదా యాదగిరి కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు కార్యాచరణ

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : వ్యవసాయ రంగంలో పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారు లను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ప్రతి ఏఈఓ క్లస్టర్ పరిధిలో ఏ పంటలు సాగు చేయాలి, ఏయే రకా లను ప్రోత్సహించాలి, రైతులకు అందుబాటులో ఉన్న సాగునీటి వనరులు, పెట్టుపడి వ్యయం, మార్కెటింగ్ అవకాశాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే సిద్ధం చేసిన క్లస్టర్ వారీ పంటల వైవిధ్యీకరణ నివేదిక ఆధారంగా మండల, జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలన్నారు. లక్ష ఎకరాల్లో పంటల మార్పిడి చేపట్టేలా ప్రణాళిక రూపొందించినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వ్యవసాయం, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేయాలని, వివిజిరాంజీ పథకం, సూక్ష్మ సేద్య పథకాలను పంటల మార్పిడితో అనుసంధానం చేయాలని చెప్పారు. యాసంగి 2026/27 వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రైతుల వద్దకు వెళ్ళి ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలె క్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్‌రాజు, డిఆర్‌డిఓ పిడి సన్యాసయ్య, సివిఓ దామోదర్ రెడ్డి, డిఎఓ యాదగిరి, డిఐఈఓ సులోచనరాణి, డిబిసిడిఓ విశాల్, డిఎస్ సిడిఓ లతా, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్, ఇంట్రా ఈఈ శ్రీనివాస రావు, జిఎం ఇండస్ట్రీస్ భారతి పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టురట్టు


112 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్టు.. రూ.25లక్షల

విలువైన గంజాయి పట్టివేత

జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక నిఘా : ఎస్‌పి





ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాల నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్‌పి కె. నరసింహా తెలిపారు. ఇందులో భాగంగా సూర్యాపేట 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.25లక్షల విలువ గల 112 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, అక్రమ రవాణాకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడిం చారు. మహారాష్ట్రకు చెందిన ఐదుగురు వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదిం చాలనే ఆశతో గంజాయి అక్రమ రవాణాకు పథకం రూపొందించారు. ఒక్కొ క్కరు రూ.50వేల చొప్పున పెట్టుబడి పెట్టి ఒడిశా రాష్ట్రంలోని జగన్నాథపురి ప్రాంతానికి వెళ్లి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద కిలో రూ.2వేల చొప్పున మొత్తం 112 కిలోల గంజాయిని రూ.2.24లక్షలకు కొనుగోలు చేశారు. అనంతరం గంజాయిని 41 ప్యాకెట్లుగా తయారు చేసి ఇన్నోవా కారులో లోడ్ చేసి మహారాష్ట్రకు తరలించేందుకు బయలుదేరారు. పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకునేందుకు మరో ఎర్టిగా కారును ఎస్కా ర్ట్‌గా ముందు నడుపుతూ, పోలీసుల కదలికలను గమ నిస్తూ వెనుక వస్తున్న ఇన్నోవా వాహనానికి సమాచారం అందించేవారు. ఈ క్రమంలో నవంబర్ 7వ తేదీన సూర్యాపేట పట్టణ శివారులోని జాతీయ రహదారి 65పై పద్మావతి ఫంక్షన్ హాల్ సమీపంలో ఇన్నోవా కారు బ్రేక్‌డౌన్ అయింది. దీంతో నిందితులు వాహనాన్ని రహదారి పక్కన వదిలి పరారయ్యారు. అనుమానాస్పదంగా కారు నిలిపి ఉన్నట్లు సమాచారం అందడంతో సూర్యాపేట 2 టౌన్ ఎస్ఐలు కె. గోపికృష్ణ, బి. రామచంద్రం సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని తనిఖీ చేయగా 41 ప్యాకెట్లలో 112 కిలోల గంజాయి గుర్తించారు. వెంటనే పంచుల సమక్షంలో గంజాయితోపాటు ఇన్నోవా కారును స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేశారు. క

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి: ఎస్ఐ



ప్రజాపక్షం/బచ్చన్నపేట: యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ సూచించారు. గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులను పోలీస్‌లు అదుపులోకి తీసుకుని, వైద్య పరీక్షలలో గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసి న్యాయస్తాన ం ఆదేశాల మేరకు చికిత్స, పునరావాసం కోసం డి అడిక్షన్ కేంద్రానికి త రలించినట్లు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేం ద్రంలోని కొన్నె క్రాస్ రోడ్డు సమీపంలో చింత చెట్ల వద్ద గంజాయి సేవిస్తుండగా వారిని పట్టుకున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలలో గంజాయి సే వించినట్లు నిర్ధారణ కావడంతో న్యాయస్థానంలో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాల మేరకు చికిత్సకోసం డి అడిక్షన్ కేంద్రానికి తరలించారు.

రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



ప్రజాపక్షం/చిట్యాల: భూ సమస్యలు, సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో భాగంగా చిట్యాల చల్లగరిగె గ్రామంలో చెరువు శిఖం భూముల హద్దులను అధికారులు గుర్తించారు. శుక్రవారం గ్రామంలోని ఊరకుంట చెరువు హద్దులను సర్వే సిబ్బంది పరిశీలించి నిర్ధారణ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దారు వసంతరావు మాట్లాడుతూ రీ సర్వేలో ప్రతీ రైతు తప్పనిసరిగా పాల్గొని తమ పట్టా భూముల హద్దులను అధికారులకు చూపించాలని సూచించారు. సర్వే బృందానికి సహకరించి ప్రక్రియను సజావుగా పూర్తి చేసుకోవాలని కోరారు. రీ సర్వేతో భూ సమస్యలు, సరిహద్దు వివాదాల పరిష్కారానికి అవకాశం ఉంటుందని తలిపారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా'పిల్లల ప్రజావాణి'

ప్రజాపక్షం/మహబూబాబాద్ :తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు, మహబూబాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని గ్రీవెన్స్ హాల్ నందు తేదీ 16.11. 2026 (సోమవారం) ఉదయం 10:30 గంటలకు ప్రత్యేకంగా''పిల్లల ప్రజావాణి''కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇన్‌చార్జ్ జిల్లా సంక్షేమ అధికారి శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా బాలల హక్కులు, రక్షణ, భద్రత, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, సంక్షేమానికి సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు,వినతులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. బాలలు తమకు ఎదురవుతున్న సమస్యలు, ఇబ్బందులు, ఫిర్యాదులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడతాయి. సంబంధిత శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాలల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారన్నారు.

వ్యవసాయ రుణాలకు వడ్డీ మాఫీ చేయాలి: నల్లు సుధాకర్



ప్రజాపక్షం/కురవి : రైతుల వ్యవసాయ రుణాలకు వడ్డీ మాఫీతో రీ షెడ్యూల్ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. డోర్నకల్ మున్సిపాలిటీలోని అశోక్ భవన్‌లో జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తీవ్ర కరువు నెలకొన్నందున సన్నా, చిన్న కారు రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాల వడ్డీలను మాఫీ చేసి,కొత్త రుణాలు ఇవ్వాలని, మున్సిపాలిటీలలో వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకొని, కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంతో మంది అర్హులైన వృద్ధులు పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారని ప్రజా ప్రభుత్వం చేయూత పథకం ద్వారావృద్ధాప్య పెన్షన్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ సభ్యత్వాన్ని పునరుద్ధరింపజేసి, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి తురక రమేష్, పట్టణ కార్యదర్శి ఎల్లావుల నరసింహారావు, ప్రభాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 20వ తేదీ వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాపక్షం/భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే వారోత్సవ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు, సాహితీవేత్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పఠనాసక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాల్లో ప్రతి ఒక్క రూ భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని చైర్మన్ రాజ బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి డి.రాజేంద్ర ప్రసాద్ కోరారు.

విద్యార్థులకు 'పోక్సో'పై అవగాహన

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ చాటింగ్‌కు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయవద్దని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీంద్ర సూచించారు. బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్, ఉపాధ్యాయులు, వాలంటీర్స్ శేఖర్, జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులో పనులు పూర్తి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
రూ.2.33 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/హనుమకొండ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 61వ డివిజన్ ప్రశాంత్ నగర్, 63వ డివిజన్ తిలక్ నగర్,8 వ డివిజన్ మార్కస్ స్కూల్ ఆవరణలో సుమారు రూ.2.33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాపాలనలో భాగంగా అభివృద్ధి అంటే కేవలం జిఓలు తీసుకురావడం, పత్రికా ప్రకటనలు ఇవ్వడం, పైప్‌మీట్లు నిర్వహించడం మాత్రమే కాదని, ప్రజల సాక్షిగా క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి, వాటిని పూర్తి చేసి చూపించడమే నిజమైన అభివృద్ధి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నగర భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని సుమారు రూ.550 కోట్లతో 4 నుంచి 8 ఇంచుల పైప్‌లైన్ వ్యవస్థను విస్తరించే ప్రణాళిక ఉందని, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సామర్థ్యాన్ని కూడా పెంచి రాబోయే మూడు, నాలుగు దశాబ్దాల అవసరాలకు అనుగుణం గా మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన నిధులు, అనుమతుల విషయంలో సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు విమర్శలకే పరిమితం కాకుం డా నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజల మధ్యకు వచ్చే నాయకులం తాము కాదని, ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రతిరోజూ రెండు డివిజన్లలో పర్యటిస్తూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగంగా చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఎన్ని నిధులు ఖర్చు చేశామో లెక్కలతో సహా ప్రజల ముందుంచడానికి సిద్ధమని ఎమ్మెల్యే అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆజీజ్ ఖాన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయా డివిజన్‌ల ప్రజా ప్రతినిధులు,పార్టీనాయకులు ,అధికారులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ప్రజాపక్షం/దామెర : పరకాల ఇందిరా మహిళా డెయిరీకి 10 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసినందుకు కృతజ్ఞతగా ము ఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి శుక్రవారం దా మెర మండల కేంద్రంలోని డైరీ ప్లాంట్ వద్ద మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని పాలాభిషేకం చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి, సాధికారతకు ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరకాల ఇందిరా మహిళా డెయిరీకి భూమి కేటాయించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల మహిళలకు ఉపాధి అవకాశాలు పెరిగి, డెయిరీ అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతోనే ఈ భూమి కేటాయింపు సాధ్యమైందని, పరకాల నియోజకవర్గ మహిళల తరపున ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఇందిరా మహిళా డెయిరీ పాలకవర్గ సభ్యులు, అధికారులు దామెర మండల మహిళలు,కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పెట్రో' కొరతలేకుండా ముందస్తు జాగ్రత్తలు

పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశంలో ఎంపి వినతి



ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ : పశ్చిమాసియాలో ఇంకా కూడా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా క్రూడాయిల్,వంటగ్యాస్ రవాణా, వాటి ఉత్పత్తులు,సరఫరాలకుకొరత, ఆటంకాలు తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం పార్లమెంట్ ప్రాంగణంలోని అనెక్స్ హాలులో శుక్రవారం సమావేశమైంది. సంఘం చైర్మన్ సునీల్ దత్తాత్రే తర్కరే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపి రవిచంద్ర సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దేశంలో పెట్రోలియం,డీజీల్, వంటగ్యాస్ సరఫరాలకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి సలహాలిచ్చారు. వంటగ్యాస్ కొరత చోటుచేసుకోకుండా వినియోగదారులకు సత్వరమే సేవలందించాల్సిందిగా ఎంపి రవిచంద్ర కోరారు. స్థాయీ సంఘం సభ్యులతో పాటు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు,చమురుసంస్థలఅధికారులు,ప్రతినిధులుపాల్గొన్నారు.

నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు



ప్రజాపక్షం / జనగామ : నీటి లభ్యతకు అనుగుణంగా రబీ సాగు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం మేలని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం, మద్దతు ధరతో పాటు రూ.500బోనస్ అందించాలన్నారు. యంగ్ ఇండియా పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం పనుల్లో వేగం పెంచాలన్నారు. రాబోయే రబీ 2026–27 సీజన్‌లో నీటి లభ్యత పంటలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తో పాటు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాల, ఇతర పథకాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం ప్రైయివేట్ మార్కెట్‌లో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలని, ధాన్యం విక్రహిస్తున్న నేపధ్యంలో కనీస మద్దతు ధర లభించేలా చూడాలన్నారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోళ్లకు సిద్ధంగా ఉంచాలని, రైతులందరి వివరాలను నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్, పిఎం శ్రీ పథకాల కింద మంజూరైన నిధులను కూడా పూర్తి స్థాయిలో వినియోగించాలన్నారు. యంగ్ ఇండియా స్కూల్ పనులు వేగవంతం చేయాలని, సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ పూర్తి చేయాలన్నారు. భూ సేకరణ కోసం అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని, వీబి–జిరామ్‌జి కింద నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులు, సిబ్బంది ఎఫ్ ఆర్ఎస్ హాజరు వంద శాతం ఉండాలని, రోజువారి నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సమీక్షలో డిఎంహెచ్ఓ వాణిశ్రీ, విద్యాశాఖ ఎడి శ్రీనివాస్, డిఎఒ అంబికాసోని, డివిహెచ్ఓ మురళీధర్‌రావు, డిపిఒవెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడవుల పరిరక్షణతోనే పర్యావరణ సమతుల్యం



ప్రజాపక్షం/ములుగు: అడవులను సంరక్షించడం ద్వారానే పర్యావరణ సమతుల్యతను కాపాడగలమని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. అటవీ సంపదను రక్షించేందుకు సంబంధిత శాఖలన్నీ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అటవీ పరిరక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధ్యక్షతన జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, జిల్లా ఎస్పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటిడిఎ పిఒ లెనిన్ వత్సల్ టోప్పోలతో కలిసి నిర్వహించారు. అటవీ భూముల అక్రమణలు, చెట్ల నరికివేత, కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ పరిసర గ్రామాల్లో చట్టాలపై అవగాహన కల్పించాలని, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ సంరక్షణకు పోలీసు శా ఖ పూర్తి సహకారం అందిస్తుందని ఎస్పి తెలిపారు. ఏటూరునాగారం ఎఎస్పి మనన్ భట్‌తో పాటు మూడు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సిపి తనిఖీ



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐనవోలు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించారు.
సిపికి పోలీసు అధికారులు పూల మొక్కలను అందించి స్వాగతం పలుకగా, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో సిపి కొబ్బరి మొక్కను నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల వివరాలు, నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలు, పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ బాధితుల కు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలని, సూచించారు. సిబ్బంది వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, మా మునూరు ఎసిపివెంకటేష్, పర్వతగిరి సిఐ సంతోష్, ఐనవోలు ఎస్ఐ అశోక్, సంగెం ఎస్ఐ వంశీకృష్ణ, పర్వతగిరి ఎస్ఐ రాజ్‌కుమార్ ఐనవోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా కేసులో పట్టుబడితే పిడియాక్టు

వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ నవీన్‌కుమార్ హెచ్చరిక
2.10క్వింటాళ్ల నల్ల బెల్లం, 54లీటర్ల గుడుంబా స్వాధీనం



ప్రజాపక్షం/తొర్రూరు : గుడుంబా కేసులో ఎవరైనా పట్టుబడితే పిడియాక్ట్ కేసు నమోదు చేస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ కె.నవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీస్‌లు మెరుపుదాడులు నిర్వహించారు. గుడుంబా తయారీకి వినియోగించే పదార్థాలను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకున్నారు. తొర్రూరు సర్కిల్ పరిధిలో నిర్వహించిన ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ కె.నవీన్‌కుమార్, ఎఇఎస్ బ్రహ్మానందరెడ్డి, ట్రైనీ ఎఇఎస్ వి.లక్ష్మణ్ ఆనంద్, తొర్రూరు ఎక్సైజ్ సిఐ బూస అశోక్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు. ఎక్సైజ్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు డివిజన్ పరిధిలోని అమరసింగ్ తండా, దుబ్బతండా, కోట్యతండా, భీముడు తండా, సామ్యతండా, రత్తిరాంతండా, తారాసింగ్‌భావి తండా, శంకర్‌నాయక్ తండా, పాండియ తండాల్లో ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు గుడుంబా స్థావరాలను గుర్తించి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 54లీటర్ల నాటుసారా, 2.10క్వింటాళ్ల నల్ల బెల్లం, రెండువేల లీటర్ల బెల్లం పానకం, ఇరవై కిలోల పట్టిక, యాభై కిలోల చెక్కెర, 500గ్రాముల ఈస్ట్ పొడర్‌లతో పాటు ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పదహారు మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు పదమూడు మందిని తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ సారా తయారీకి వినియోగించే బెల్లం, ఇతర ముడి పదార్థాల క్రయ, విక్రయాలు, రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గుడుంబా కేసుల్లో పట్టుబడితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని, సంక్షేమ పథకాలు రాకుండా చేస్తామని, జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తామని చెప్పారు. గుడుంబా ఆనవాళ్లు లేకుండా చేయలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. గుడుంబా నిర్మూలనకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ హరి, టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ ఎస్ఐ ఆర్.రంగనాథ్, ఎస్ఐలు మహేందర్, కరుణాకర్, ఎక్సైజ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

17న ఉద్యోగుల 'సామూహిక సెలవు'

గూడూరులో అధికారులకు సెలవు దరఖాస్తులు



ప్రజాపక్షం/గూడూరు; సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 17 న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న సామూహిక సె లవు కార్యక్రమానికి గూడూరు మండలంలో ఉద్యోగులు, ఉ పాధ్యాయులు సిద్ధమవుతున్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టిఎస్‌సిపిఎస్ఇయు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా విస్తృతంగా సన్నాహక కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో పనిచేస్తున్న సిపిఎస్ ఉద్యోగులు తమ సెలవు దరఖాస్తుల ను సంబంధిత అధికారులకు అందజేశారు. మండలంలోని త హసీల్దార్ ఎంపిడిఒ, ఎస్‌టిఒ,ఐసిడిఎస్ కార్యాలయాలతో పా టు జెడ్‌పిహెచ్ఎస్ బాయ్స్ గూడూరు అయోధ్యపురం ఎంపియుపిఎస్ ఈదులపూసపల్లి యుపిఎస్ గుండెంగ తదితర పాఠశాలల్లో ఈకార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సిపిఎస్ ఉద్యోగుల సమస్యల వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దరఖాస్తులను స్వీకరించిన తహసీల్దార్ నాగభవని ఎంపిడిఒ శర్మ టిజిఒ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు గూడూరు ఎస్‌టిఒమహమ్మద్ రఫీ ఉద్యోగుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.ఈసందర్భంగా టిఎస్‌సిపిఎస్ఇయు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సోనబోయిన రవిచంద్ర మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు. జిల్లా బాధ్యులు నీలం రమేష్ కొత్తపల్లి శ్రీనువాస్ మాట్లాడుతూ ప్రభత్వం ఏర్పడి దాదాపు ముడేళ్లు కావస్తున్నాసిపిఎస్ రద్దుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. తోగరు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగులకు అదనపు ప్రయోజనం మాత్రమే కాదని సుదీర్ఘకాలం ప్రభుత్వానికి అందించిన సేవలకు ప్రతిఫలంగా లభించాల్సిన సామాజిక భద్రత అని వివరించారు. నవంబర్ 17న మేనిఫెస్టో హామీని గుర్తుచేస్తూ రాష్ట్ర వ్యాప్తింగా సామూహిక సెలవు కార్యక్రమానికి రాష్ట్ర కమిటి పిలుపునిచ్చిందని తెలిపారు. మండలంలోని సిపిఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులంతా ఐక్యంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

స్టేషన్ ఘణ్‌పూర్ ఎమ్మెల్యే కడియం

ప్రజాపక్షం/లింగాలఘణపురం: దేశంలో ఎక్కడలేని విధంగా పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని స్టేషన్‌ఘణపూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి అన్నారు. శుక్రవా రం మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసి న చేయూత పెన్షన్లను లబ్ధిదారులకు ఆయన అ ందజేశారు. అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థి క పరిస్థితి అప్పుల భారం ఉన్నప్పటికీ పేద ప్రజల సంక్షేమ లక్ష్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని స్టేషన్‌ఘన్‌పూర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరి స్పష్టం చేశారు. గత నాలుగు ఏళ్లుగా కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఊరట నిచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు కేటగిరీలలో 4.50 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నార

ప్రజాపక్షం
Telugu National Daily
కరీంనగర్
శనివారం
14-11-2026
www.prajapaksham.in

హీరో కిరణ్ అబ్బవరం తన ప్రతిష్టాత్మక చిత్రం 'రియాలిటీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమా కోసం కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా రచయితగా, దర్శకుడిగా కూడా బాధ్యతలు చేపట్టారు.

రీక

'హైందవ' నుంచి ఎవరైనా' పాట రిలీజ్



కిష్కింధ పురి తరువాత బెల్లం కొండ సాయి శ్రీనివాస్ చేస్తున్న సినిమా 'హైందవ'. రొమాంటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు సూతన దర్శకుడు లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. మూన్షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంయుక్త హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ఎవరైనా'ను విడుదల చేశారు. ప్రేమ, భావోద్వేగాలను కలిపి రూపొందించిన ఈ పాట వినగానే ఆకట్టుకుంటుంది. సామ్ సీఎస్ అద్భుతమైన ట్యూన్ కంపోజ్ చేశారు. మెలోడీ ట్యూన్, చక్కటి లిరిక్స్‌తో పాట మొదటిసారి విన్నప్పుడే కనెక్ట్ అయ్యేలా ఉంది. కపిల్ కపిలన్, శ్వేతా మోహన్ తమ వాయిస్తో పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. కిట్టు విస్సాప్రగడ అందించిన సాహిత్యం పాటకు మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.ఈ చిత్రంలో మహేష్ మంజ్రేకర్, సౌరభ్ సచ్దేవా, జేడీ చక్రవర్తి, శివాజీ రాజా కీలక పాత్ర లు పోషిస్తున్నారు. హరీష్ కన్నన్ డిఒపిగా పని చేస్తున్నారు, కార్తిక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్, శివ కామేష్ డి ప్రొడక్షన్ డిజైనర్. 'హైందవ' నవంబర్ 27న రిలీజ్ కానుంది.

'రుత్తూ' పాటలో అందమైన రొమాంటిక్ కోణం



'సాంగ్ లాంచ్'లో కిరణ్ సబ్బవరం

హీరో కిరణ్ అబ్బవరం తన ప్రతిష్టాత్మక చిత్రం 'రియాలిటీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమా కోసం కిరణ్ అబ్బవరం నటుడిగానే కాకుండా రచయితగా, దర్శకుడిగా కూడా బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రాన్ని జాయ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై సుధాకర్ చాగంటి నిర్మిస్తున్నారు. సురేష్ యెర్రా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.గ్లింప్స్‌కు ఫీల్ గుడ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మంచి స్పందన రాగా, ఫస్ట్ సింగిల్ భజ గోవిందం చార్‌బస్టర్‌గా నిలిచింది. జీవితంలో చిన్న చిన్న విషయాల్లోనే ఆనందాన్ని వెతుక్కోవాలనే అందమైన భావనతో రూపొందిన ఈ పాట శ్రోతలకు వెంటనే కనెక్ట్ అయి వైరల్‌గా మారింది. తాజాగా 'రుత్తు'ను విడుదల చేశారు. ఈ పాట 'రియాలిటీ'లోని రొమాంటిక్ కోణాన్ని అందంగా ఆవిష్కరిస్తుంది. వినసొంపైన మెలోడీగా, మనసుకు హాయినిచ్చేలా ఈ పాట సాగుతుంది. ఈ సినిమాలో శరత్ కుమార్, సాయి కుమార్, రోహిణి, అన్నపూర్ణమ్మ, సుదర్శన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'రియాలిటీ' చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ 'భజగోవిందం' పాట కూడా అందరికీ నచ్చింది. 'రుత్తు' పాట కూడా మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. సినిమా కూడా మీ అందరికీ నచ్చాలని కోరుకుంటున్నాను.'భజగోవిందం' పాటను సనారే అద్భుతంగా రాశారు. ఆ పాట నచ్చితే 'రియాలిటీ' సినిమా కూడా మీకు నచ్చుతుందని అనుకుంటున్నాను. అలాగే పూర్ణాచారి ఈ రెండో పాటకు అద్భుతమైన లిరిక్స్ ఇచ్చారు. భీమ్స్ అన్న ప్రతి పాటను అద్భుతంగా చేశారు. డిసెంబర్ 25న సినిమాను రిలీజ్ చేస్తున్నామని అన్నారు. ఈ ప్రొడ్యూసర్ సుధాకర్ చాగంటి, హీరోయిన్ దేవికా, డిఒపి విశ్వాస్ డానియల్, గేయ రచయితలు పూర్ణాచారి , సనారే పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను తెలంగాణ ఎఫ్‌డి సి కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సినిమాలు, సినిమా పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించుకున్నారు. హైదరాబాద్‌లో సినిమా ఇండస్ట్రీ అభివృద్ధి జరిగింది. ఆంధ్రాలో కూడా పరిశ్రమ అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చాలా విషయాలు ఇరువురమూ పంచుకున్నామని దిల్ రాజు పేర్కొన్నారు.

'బతుకమ్మ' సాంగ్ థియేటర్‌లో పండగను తలపిస్తుంది

'సాంగ్ లాంచ్' ఈవెంట్‌లో డైరెక్టర్ తరుణ్ భాస్కర్



ఈ నగరానికి ఏమైంది' చిత్రంతో ప్రేక్షకులను అలరించిన క్రేజీ గ్యాంగ్ మరోసారి సందడి చేసేందుకు సిద్ధమైంది. ఆ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'ఈ ఎన్ ఈ ' నవంబర్ 19న థియేటర్లలో విడుదల కానుంది. తరుణ్ భాస్కర్ దాస్యం దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి తమ పాత పాత్రలతో మళ్లీ అలరించనున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన మేకర్స్ తాజాగా బతుకమ్మ పాటను లాంచ్ చేశారు. వివేక్ సాగర్ అద్భుతంగా స్వరపరిచిన ఈ పాటకు చంద్రబోస్ రాసిన సాహిత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రేయా ఘోషల్ వోకల్స్ పాటను మరోస్థాయికి తీసుకెళ్లాయి. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ చంద్రబోస్ మాకు ఎంతో గైడ్ చేశారు. ఆయనతో డిస్కస్ చేసినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. శివాత్మికను ఇందులో కీర్తన అనే పాత్రలో పరిచయం చేస్తున్నాం. తన డ్యాన్స్ కూడా అద్భుతంగా వచ్చింది. ఇది ఒక ఫెస్టివల్ సాంగ్. ఈ సినిమాలో ఈ పాట ఎందుకు ఉందనేది నవంబర్ 19న ఆడియన్స్ చూస్తారు. శ్రేయా ఘోషల్ తో పాట చేయించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. లిరిక్ రైటర్ చంద్రబోస్ మాట్లాడుతూ ఇప్పటివరకూ దాదాపు మూడు వేల తొమ్మిది వందలకు పైగా పాటలు రాశాను. అందులో నా పాటలను శ్రేయా ఘోషల్ 250కి పైగా పాడారు. అవన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. కాకపోతే ఇందులో బతుకమ్మ పాట మాత్రం చాలా వినూత్నంగా ఉంది. చాలా కొత్తగా పాడారు. మామూలుగా ఈ కాలం అమ్మాయిల్లో స్వేచ్ఛా ధోరణి, స్వతంత్ర దృక్పథం ఉంటాయి. అలాంటి అమ్మాయే ఇందులో కీర్తన పాత్ర. నిర్మాణాత్మకంగా ఆలోచిస్తూ తనలోని కోరికలు, ఆశలు, ప్రశ్నలను బతుకమ్మతో ముచ్చటించుకోవడం, బతుకమ్మను అడగడమే ఈ పాట ఉద్దేశం, సారాంశం. ఈ పాటను ప్రతి ఒక్క ప్రేక్షకుడు ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. శ్రీనాథ్ మాగంటి, అభినవ్ గోమఠం, శివాత్మిక, వెంకటేష్ కాకుమాను, అనిషా, నిర్మాత సందీప్ నాగిరెడ్డి శ్రీరామ్ చంద్ర పాల్గొన్నారు.

రూ.1000 కోట్లతో కొత్త బెంచ్‌మార్క్ సృష్టిస్తుంది

'రామాయణం' చిత్రంపై నిర్మాత, పంపిణీదారుడు దిల్ రాజు



'రామాయణం' వెయ్యి కోట్లు కలెక్ట్ చేసి కొత్త బెంచ్‌మార్క్ క్రియేట్ చేసింది. సూర్య గారి 'సీన్' కూడా అద్భుతమైన విజయాన్ని అందుకుని ఆయన కెరీర్‌లోనే హయ్యెస్ట్ రెవెన్యూ సాధిస్తోంది. ఈ రెండు సినిమాలను తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేయడం ఆనందంగా ఉంది. ఇంత గొప్ప సక్సెస్‌ను అందించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఈ రెండు విజయాలు మాకు డబుల్ ఎనర్జీని ఇచ్చాయి అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు చెప్పారు. శుక్రవారం జరిగిన ప్రెస్‌మీట్‌లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ..'రామాయణం' ప్రపంచవ్యాప్తంగా వెయ్యి కోట్ల కలెక్షన్స్ సాధించి ఒక ట్రెండ్ సెట్ చేసింది. ఇంత అద్భుతమైన విజయం అందుకోవడం, ఆ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేసినందుకు చాలా ఆనందంగా ఉంది. మా నిర్మాత నమిత్ మల్హోత్రాకి ధన్యవాదాలు. మా ద్వారానే 'రామాయణం'ను రిలీజ్ చేయించడం మాకు చాలా ఆనందంగా ఉంది. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి సహా అందరూ అద్భుతంగా నటించారు. సినిమా కోసం చాలా కష్టపడ్డారు. 'రామాయణం' అనేది కేవలం ఒక సినిమా మాత్రమే కాదు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూసినప్పుడే అందులో ఉన్న ఇతివృత్తం మన తరతరాలకు అర్థమవుతుంది అని దిల్ రాజు చెప్పారు.

'జంగా' గ్లింప్స్ రిలీజ్



వనిత కిలారి సమర్పణలో ఆర్కె ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ మీద రమ్య కిలారి, జయచంద్ర నాయుడు కిలారి నిర్మిస్తున్న చిత్రం 'జంగా'. త్రిగుణ్, నేహా పఠాన్, వరలక్ష్మి శరత్ కుమార్, శ్రావణ్, మధునందన్ , గగన్ విహారి, చందు గౌడ, సమీర్, నాగ మహేష్, భూపాల్, రఘు కారుమంచి, రచ్చ రవి, ప్రధాన పాత్రల్లో రాబోతోన్న ఈ మూవీకి కెవిన్ గద్దం(శ్రీహరి) కథ, స్క్రీన్‌ప్లే అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా 'జంగా' ప్రపంచాన్ని పరిచయం చేస్తూ గ్లింప్స్‌ను విడుదల చేశారు.'కొన్ని లక్షల ఏండ్లు పట్టింది.. పశువు మనిషి అవ్వడానికి.. మళ్లీ పశువు అవుతానంటే నేను ఒప్పుకోను.. మనిషి పశువు అయితే.. మరణం వదం అయితాది' అంటూ త్రిగుణ్ చెప్పిన ఇంటెన్స్ డైలాగ్స్, కనిపించిన తీరు, రా అండ్ రస్టిక్ లుక్ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. వరలక్ష్మి శరత్ కుమార్, త్రిగుణ్ ఇలా అందరూ ఈ సినిమాలో ఇంటెన్స్‌రోల్స్‌ను పోషించినట్టుగా కనిపిస్తోంది. రాంగోపాల్ వర్మ 'జంగా' గ్లింప్స్‌ను రిలీజ్ చేసి టీమ్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు. గ్లింప్స్ బాగుందని, టీమ్‌కు 'ఆల్ ది బెస్ట్' అంటూ పోస్ట్ చేశారు. ఈ సినిమాకి కృష్ణ సౌరభ్ సంగీతాన్ని అందిస్తుండగా.. వెంకట్ సి. దిలీప్ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. ప్రసాద్ వర్మ, ప్రేమ్ రాజ్ మాటలు రాయగా.. కాసర్ల శ్యాం, పూర్ణాచారి, కళ్యాణ్ చక్రవర్తి పాటలు రాస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును

నిర్వీర్యం చేయొద్దు



నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి

ప్రైవేట్ ఇన్సూరెన్స్ విధానం రద్దు చేయాలి: ఎఐటియుసి

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలని, బోర్డులోని నిధులను కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. సంక్షేమ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఎఐటియుసి పిలుపు మేరకు హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు శుక్రవారం లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, కార్మిక శాఖ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకటేశం మాట్లాడుతూ 1996లో ఏర్పాటైన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు పూర్తిస్థాయిలో ప్రయోజనాలు అందడం లేదన్నారు. బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించడాన్ని వ్యతిరేకించారు. ప్రమాద, సహజ మరణాలు, అంగవైకల్యానికి సంబంధించిన క్లెయిమ్‌లను కార్మిక శాఖ ద్వారానే త్వరితగతిన పరిష్కరించాలని, నిధుల అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు మారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డులోని రూ. వేల కోట్ల నిధులను ఇతర పథకాలకు మళ్లించకుండా కార్మికుల ప్రయోజనాలకే వినియోగించాలన్నారు. గతంలో డిసిఎల్, ఎసిఎల్ అధికారుల ఆధ్వర్యంలో అమలైన ప్రమాద బీమా విధానాన్ని పునరుద్ధరించి, ప్రైవేట్ ఇన్సూరెన్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. 60 ఏళ్ల దాటిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కేరళ, తమిళనాడు తరహాలో తెలంగాణలోనూ సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎఐటియుసి నాయకులు చెట్టుక్రింది శ్రీనివాస్, కమతం యాదగిరి మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో ఖాళీగా ఉన్న ఏఎల్ఓ, డిసిఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఆధార్ అప్‌డేట్, పేర్ల సవరణ, రెన్యువల్ తదితర సేవల అధికారాలను ఏఎల్ఓ స్థాయిలో పునరుద్ధరించాలని కోరారు. లేబర్ అడ్డాల వద్ద కార్మికుల కోసం షెడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా మొత్తాన్ని పెంచి, కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సంక్షేమ బోర్డు కార్యకలాపాల్లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోగా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నాలో హైదరాబాద్ జిల్లా కమిటీ సభ్యులు కాశయ్య, శ్రీనివాస్, నర్సింహా, గణేష్, లింగస్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.

సిఎం ప్రజావాణికి 127 అర్జీలు

ప్రజాపక్షం న్యూస్‌బ్యూరో/హైదరాబాద్: ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న సిఎం ప్రజావాణికి ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన 269వ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 127 దరఖాస్తులు స్వీకరించారు. సీఎం ప్రజావాణి రాష్ట్ర ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్‌పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.పలు సమస్యల పరిష్కారంపై అధికారులకు ఫోన్ చేసి ఆదేశాలు జారీ చేశారు.

ఉష్ణోగ్రతలు (మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా తగ్గడం వల్ల సీజనల్ ఫ్లూ, తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ బి.రవీందర్ నాయక్ హెచ్చరించారు. ముఖ్యంగా ఐదేళ్లలోపు చిన్నారులు, 65 ఏళ్లు దాటిన వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, తీవ్ర అలసట వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని స్పష్టం చేశారు. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు ముక్కు, నోటికి రుమాలు అడ్డు పెట్టుకోవాలని, చేతులను తరచూ శుభ్రం చేసుకోవాలని అధికారులు సూచించారు. అనారోగ్య లక్షణాలు ఉన్నవారు బహిరంగ ప్రదేశాలకు వెళ్లకూడదని స్పష్టం చేశారు. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవచ్చని వైద్యారోగ్య శాఖ తెలియజేసింది.

కన్నీళ్లు తుడవండి

(మొదటి పేజీ తరువాయి)

డిపాజిట్ చేసిన సొమ్ముతో పాటు వడ్డీ, లాభాలను కోల్పోయి 13 ఏళ్లుగా రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆస్తులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి..

తెలంగాణలో బాధితులు చెల్లించిన మొత్తం రూ.446 కోట్లుగా ఉందని ఆమె తెలిపారు. ఇందులో ఎక్కువ మంది కష్టమర్లు కాగా, కొద్ది మంది మాత్రమే ఏజెంట్లున్నారు. సంఘం ఒత్తిడి ఫలితంగా తెలంగాణలో బాధితుల నుంచి బాండ్లు, రసీదులు, ఇతర పత్రాలను స్వీకరించేందుకు 10 వెరిఫికేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారని, అవి అతి త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. బాధితులందరూ తమ వద్ద ఉన్న పూర్తి ఆధారాలను ఈ కేంద్రాల్లో సమర్పించాలని సూచించారు. ఇటీవల సిపిఐ కార్యదర్శివర్గ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఈ కేంద్రాల పూర్తి బాధ్యత తీసుకోవాలని కోరినట్లు ఆమె చెప్పారు. తెలంగాణలో జప్తు చేసిన ఆస్తులను విక్రయించగా వచ్చిన రూ.50 కోట్లు తొలుత మహబూబ్ నగర్ కోర్టులో డిపాజిట్ కాగా, తర్వాత ఏలూరు కోర్టుకు పంపినట్లు సమాచారం ఉందని, దీనిపై స్పష్టత లేదన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. అగ్రిగోల్డ్ కేసుల పరిష్కారం కోసం ఏలూరులో ప్రత్యేక కోర్టు ఏర్పాటైందని, ఆ కోర్టు ద్వారా బాధితుల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని గుర్తు చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి..

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వర్ రావు తదితరుల నాయకత్వంలో జరిగిన ఉద్యమ ఫలితంగా, హైకోర్టు ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. తెలంగాణలో జప్తు చేయాల్సిన ఆస్తులు ఇంకా ఉన్నాయని, ఇప్పటికే జప్తు చేసిన ఆస్తులను హైకోర్టు అనుమతితో వేలం వేయడం ద్వారానే బాధితులకు సొమ్ము చేరే అవకాశం ఉందని పద్మ అన్నారు. ఇందుకు హైకోర్టు, ఏలూరు కోర్టు అనుమతి పొంది తక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ సంస్థకు లైసెన్స్ ఇచ్చినందున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ప్రధాన బాధ్యత తీసుకోవాలని కోరారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు సహా సుమారు ఎనిమిది రాష్ట్రాల్లో ఉన్న అగ్రిగోల్డ్ ఆస్తులను జప్తు చేసి, న్యాయస్థానాల అనుమతితో సొమ్ము సమకూర్చడం చిన్న విషయం కాదని, అందువల్ల నిర్దిష్ట గడువు నిర్ణయించి, మూడు నెలల్లో ప్రభుత్వాలు బాధ్యత వహించి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఇన్నేళ్లుగా పోరాడుతున్న బాధితుల్లో చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారని, పిల్లల పెళ్లిళ్లు చేయలేక అనాథల్లా జీవిస్తున్నారని, అనారోగ్యంతో కూడా అనేకమంది మరణించారని పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ ఆర్థిక నేరాలకు పాల్పడినప్పుడే తక్షణ చర్యలు తీసుకోకపోవడం ఈ దుస్థితికి ప్రధాన కారణమని, దీనికి ప్రభుత్వాలే బాధ్యత వహించాలన్నారు.

మరణించిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం చెల్లించాలి : ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వెరిఫికేషన్ కేంద్రాలు ఏర్పాటైన దాదాపు నెల రోజులు కావస్తోందని, తెలంగాణలో కూడా వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరణించిన బాధితులకు, ఏజెంట్లకు ఎక్స్‌గ్రేషియా చెల్లించినట్లే, తెలంగాణ ప్రభుత్వం కూడా రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని రాష్ట్ర కార్యవర్గం తరపున డిమాండ్ చేశారు. తెలంగాణలో సుమారు 2.70 లక్షల మంది బాధితులు, దాదాపు 2,700 మంది ఏజెంట్లు ఉన్నారని, బాధితులకు సుమారు రూ.470 కోట్లు రావాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వాలు నియమించిన కమిటీ లెక్కల ప్రకారం, ఈ మొత్తానికి నాలుగు రెట్లు, అంటే సుమారు రూ.1,100 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని చెప్పారు. తెలంగాణలోని ఆస్తులను జప్తు చేసి, విక్రయించి, ఆంధ్రప్రదేశ్ సబ్ కమిటీ ద్వారా బాధితులకు త్వరగా సొమ్ము అందేలా చూడాలని కోరారు. వెరిఫికేషన్ కేంద్రాలను 10కే పరిమితం చేయకుండా, రాజధాని హైదరాబాద్‌లో, చుట్టుపక్కల జిల్లాల వారికి అందుబాటులో ఉండేలా మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిఐడిని, ప్రభుత్వాన్ని శ్రీనివాస్ కోరారు. వీలైనంత త్వరగా తేదీలను ప్రకటించి ధ్రువీకరణ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. వినియోగదారుల ఒత్తిడి మేరకు కొందరు ఏజెంట్లు తమ సొంత డబ్బులు చెల్లించారని, ఆ సొమ్ము ఏజెంట్లకు తిరిగి వచ్చేలా ప్రభుత్వం, న్యాయస్థానాలు దృష్టి పెట్టాలని కోరారు. అలాగే ప్లాట్లు పొందాల్సిన బాధితులకు ప్లాట్లు కూడా అందేలా చూడాలని, ఇప్పటికే ఆలస్యమైనందున కష్టమర్ల ఖాతాల్లో సొమ్ము త్వరగా జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఉపాధ్యక్షుడు ఆనంద్, ప్రతినిధులు కృష్ణ, స్వూర్తి, తనిష్క్, పాండే, గణేశ్, సాయికిరణ్, లావాణ్య, జి.బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అందేదెప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు మెరుగైన వైద్య సేవ లు అందించాలనే లక్ష్యంతో రూ.1,371కోట్ల అంచనా వ్యయంతో వరంగల్ లో మల్టీ సూపర్ స్పెషాలిటీ అస్పత్రి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 2021 జూన్ 21న గత ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. వరంగల్ సెంట్రల్ జైలుకు చెందిన 56 ఎకరాల స్థలంలో 24 అంతస్తుల్లో 2,018 పడకల అస్పత్రి నిర్మాణం చేపట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నత్తనడకన సాగిన ఆస్పత్రి పనులపై 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి రెండు పర్యాయాలు ఆస్పత్రిని నేరుగా సందర్శించడంతో పాటు పలుమార్లు అస్పత్రి నిర్మాణంపై సమీక్షలు నిర్వహించారు. అయితే 2024 డిసెంబరు చివరికే ప్రారంభించాలని సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఆ తరువాత 2025 సంక్రాంతి, జూన్ 2వ తేదీ, డిసెంబరు చివరికి అంటూ వాయిదాలు వేస్తు వస్తున్నారు.కాగా గతంలో 2026 జూన్ 2స ప్రారంభిస్తామని అధికారులు పేర్కొన్నారు. నిరంతరం వాయిదాల పర్వం కొనసాగుతుండటంతో ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఆస్పత్రి నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. నిధులు ఉన్నా.. పనులు ఎందుకు జరగడం లేదంటూ మండిపడ్డారు. దీంతో పనుల్లో వేగం పెంచిన అధికారులు దసరా నాటికి ఓపీని ప్రారంభించాలని తొలుత భావించారు. సీఎం ఆదేశాలతో అక్టోబరు 15వ తేదీన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డితోపాటు వైద్య అధికారులు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సందర్శించి అక్టోబరు 20 దసరా నాటికి ఓపీ సేవలను ప్రారంభిస్తామని మీడియా సమావేశంలో వెల్లడించారు. గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు మొదటి, రెండో అంతస్తుల్లో ఓపీని నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం హైదరాబాద్ కు వెళ్లే అవకాశం లేకుండా సూపర్ వైద్యం.. అందరికి అందుబాటులోకి వస్తుందని అందరూ సంతోషపడ్డారు. అయితే దసరా గడువు ఎప్పటిలాగే మరోసారి గడిచిపోయింది. ఓపీ సేవలపై హమీ మరోసారి అటకెక్కిందనే విమర్శలు విని పిస్తున్నాయి. అయితే ఓపీ ప్రారంభం ఎందుకు వాయిదా వేశారో కూడా అధి కారులు ప్రకటించకపోవడంతో రకరకాలుగా ప్రచారం జరిగేందుకు అవకాశం ఇచ్చారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రారంభం వాయిదాపై మంత్రుల సీరియస్

ఓపీ నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల అత్యాధునిక వైద్య పరికరాలు, ఎక్విప్మెంట్లు అందుబాటులో ఉన్నప్పటికీ సేవల ప్రారంభం వాయిదా ఎందుకు వాయిదా పడిందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఆల్ ఈజ్ వెల్ అంటూ కొందరు అధికారులు మంత్రులతోపాటు వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను కూడా తప్పుతోవ పట్టించారనే చర్చ జరుగుతోంది. ఓపీ సేవలకు వచ్చే రోగుల కు తాగునీరుతో పాటు మరుగుదొడ